RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :121 శనివారం , ఆగుష్ట 16, 2025, పేజీలు -20 వెల :5/-

# ఎర్రకోట వద్ద స్వాతంత్య్ర వేడుకలు

## వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై భారత జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు. అయితే, కాంగ్రెస్ కీలక నేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలు మాత్రం ఎర్రకోట వేడుకలకు దూరంగా ఉన్నారు. వీరు ఎర్రకోటలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొనకపోవటంపై పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

2లో

## కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో 60కి చేరిన మృతులు

మరో వందమందికి తీవ్ర గాయాలు

కొనసాగుతున్న సహాయక చర్యలు



శ్రీనగర్,ఆగస్ట్15:

జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుంది. గురువారం అమాంతంగా వరద ఉధృతి రావడంతో .

## తిరుమలలో పెరిగిన రద్దీ

తిరుమల,ఆగస్ట్15(ఆర్ఎన్ఎ):

వారంతపు సెలవుల నేపథ్యంలో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వైకుంఠ క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు పూర్తిగా భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీవారి సర్వదర్శనానికి టోకెన్లు లేని భక్తులకు 24 గంటల సమయం పడుతుంది. వైకుంఠ క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు నిండిపోవడంతో భక్తులను ఆక్టోపస్ భవనం నుంచి తితిదే క్యూ లైన్లలోకి అనుమతిస్తోంది. స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు తితిదే సిబ్బంది అన్నప్రసాదాలు, నీరు, పాలు అందిస్తున్నారు.

## ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి.. ప్రసంగించిన ప్రధాని మోడీ



- ●రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం
- ●మిషన్ సుదర్శన్ చక్రను ప్రకటన
- ●ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌ను దెబ్బతీసాం
- ●యువతకు పిఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన
- ●దీపావళి నుంచి జిఎస్టీ సవరణలు అమలు

న్యూఢిల్లీ,ఆగస్ట్15:

రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని..ఇటీవలి ఆపరేషన్ సిందూర్, జిఎస్టీ, యువత కోసం కొత్త పథకం వంటి అనేక విషయాలను ప్రస్తావించారు. ఇది 140 కోట్ల మంది సంకల్ప పండగ అని, 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. దేశ 79వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ... శుక్రవారం ప్రధాని మోడి న్యూఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. దీనికిముందుగా త్రివిధ దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరించారు. రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించారు. జెండా ఆవిష్కరణ 2లో అనంతరం ప్రధానమంత్రి మాట్లాడుతూ



## సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

2లో

-25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ
-తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు
-డ్రగ్స్‌పై దాడితో యువతను మత్తు నుంచి విముక్తి చేస్తున్నాం..
-గోల్కొండ కోటలో త్రివర్ణ పతకాం ఎగురేసిన సిఎం రేవంత్

## తెలంగాణలో ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు

-రాజ్‌భవన్‌లో జెండా ఎగరేసిన గవర్నర్



హైదరాబాద్,ఆగస్ట్15:

తెలంగాణ వ్యాప్తంగా 79వ స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు.

## నీటి వాటాల విషయంలో రాజీలేదు



●కృష్ణ,గోదావరి జలాలను పూర్తిగా వినియోగిస్తాం
●హైడ్రాతోనే హైదరాబాద్‌కు రక్షణ ●కాళేశ్వరంతో అప్పులకుప్ప చేసిన గత ప్రభుత్వం ●ఇప్పటి వరకు హైడ్రా 13 పార్కులు, 20 సరస్సులను ఆక్రమణల నుంచి రక్షించింది●గోల్కొండ కోటపైనుంచి సిఎం రేవంత్ ప్రసంగం

వివరాలు2లో

## రాహుల్‌కు కనీస అవగాహన లేదు



-ఓట్ల చోరీ జరిగితే బిజెపి సీట్లు ఎందుకు తగ్గుతాయి
-ఇండియా కూటమి సీట్లు ఎలా పెరిగాయి
-తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ ఎలా గెలుస్తుంది
-కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు
-మార్వాడీలు ఎవరి ఉత్పత్తులు దోచుకోవడం లేదని పేర్కొన్నారు

వివరాలు2లో

## రెండేళ్ల పాలనలో అప్పులు..పన్నులు

రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు విమర్శలు

సిద్ధిపేట,ఆగస్ట్15(ఆర్ఎన్ఎ):



మాజీ సిఎం కెసిఆర్ ప్రజలపై పన్నుల భారం దించితే.. సిఎం రేవంత్ రెడ్డి పెంచుతున్నారని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. రెండేళ్ల రేవంత్ పాలనలో ప్రజలపై అప్పులు, పన్నుల భారం మోపారని అన్నారు. సిద్దిపేటలోని తన క్యాంప్ కార్యాలయం లో హరీశ్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజల పై పన్నుల భారం పై హరీష్ రావు మండిపడ్డారు. ప్రజలపై పన్నులు వేయడం లేదని శాసనసభలో చెబుతున్నారని, అసలే ఆర్థిక మాంద్యం.. వరసగా రెండో నెల డిప్లేషన్ లో ఉందని తెలియజేశారు. తెలంగాణలో వరసగా ఇది రెండో సారి అని విమర్శించారు. పాలనలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యిందని, రోజుకో పన్ను వేస్తూ ప్రజలకు షాక్ ఇస్తుందని మండిపడ్డారు. రెండు నెలల నుంచి ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్ లో రెండు వేల కోట్ల భారం పడిందని, గతంలో 100 సర్వీస్ టాక్స్ ను 200 లు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెహికిల్ సర్వీస్ టాక్స్ 400 నుంచి వన్ పర్సంటేజ్ కు పెంచారని, రోడ్ టాక్స్, మోటార్ సైకిల్ టాక్స్‌ను నాలుగైదు వేలకు పెంచారని అన్నారు. రెండు నెలల నుంచి పెనాల్టీల రూపంలో రెండు వేల కోట్ల భారం మోపారని ధ్వజమెత్తారు. గతంలో 7100 కోట్లు-టాక్స్ వసూలు అయితే..

- మిగతా2లో



## ఫామ్‌హౌజ్‌కు వెళ్లి తండ్రి ఆశీర్వాదం తీసుకున్న కవిత

-ఉన్నత చదువుల కోసం అమెరికాకు కవిత తనయుడు
-కెసిఆర్ పిలుపుతో ఫామ్‌హౌజ్‌కు వెళ్లిన పలువురు నేతలు

గజ్వేల్,ఆగస్ట్15 :

తన కొడుకు ఉన్నత చదువుల కోసం అమెరికా వెళుతున్న సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ మేరకు కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం నాడు ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. కవిత చిన్న కుమారుడు ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో అతడికి తన తల్లిదండ్రుల ఆశీర్వాదం ఇప్పించేందుకు కవిత అత్తింటివారితో కలిసి ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు.

- మిగతా2లో

## హామీల అమలుతో పాటు సంక్షేమం



-ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల రూపాయలసాయం
-అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ
-సిద్దిపేటలో జెండా ఆవిష్కరన సభలో పొన్నం

సిద్దిపేట,ఆగస్ట్15:

ఇచ్చిన హామీలను అమలుచేయడంతో పాటు, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం మంత్రి పొన్నం స్వీకరించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలకు 79వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇది నిరంతర పక్రియ అని కొత్త కుటుంబ సభ్యులు పేర్ల మార్పులు చేర్పులు కూడా చేయడం జరిగిందన్నారు.

- మిగతా2లో

## పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు



-హైదరాబాద్ అభివృద్దిలో ఎందరిదో పాత్ర
-పెట్టుబడుల కోసం తిరుగుతూ.. సొంతవారిని వదులుకుంటామా
-క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్



- మిగతా2లో

## రాజ్‌భన్ ఎట్‌హోమ్‌కు సిఎం రేవంత్ హాజరు

హైదరాబాద్,ఆగస్ట్15:

స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాజ్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమం జరిగింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇచ్చిన తేనీటి విందుకు సీఎం రేవంత్‌రెడ్డి , డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు- పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన వారి వద్దకు గవర్నర్, సీఎం వెళ్లి పలకరించారు. ఏటా స్వాంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇలా కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



-మొదటిపేజీ తరువాయి

## ఎర్రకోట వద్ద స్వాతంత్య్ర వేడుకలు

న్యూఢిల్లీ,ఆగస్ట్15: దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై భారత జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు. అయితే, కాంగ్రెస్ కీలక నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలు మాత్రం ఎర్రకోట వేడుకలకు దూరంగా ఉన్నారు. వీరు ఎర్రకోటలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొనకపోవటంపై పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. సీటింగ్ సదుపాయాలు సరిగా ఉండవన్న కారణంతోటే ఈ ఇద్దరు ఎర్రకోటకు వెళ్లలేదని తెలుస్తోంది. గత సంవత్సరం అనుభవాల దృష్ట్యా.. ఈ సంవత్సరం ఎర్రకోటకు వెళ్లటం మానుకున్నారని సమాచారం. అయితే, రాహుల్, ఖర్గేలు ఎర్రకోటకు ఎందుకు వెళ్లలేదన్నదానిపై కాంగ్రెస్ పార్టీనుంచి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. ఇక, ఈ ఇద్దరు సోషల్ మీడియా వేదికగా దేశ ప్రజలకు 79వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ తన పోస్టులో.. 'ఈ స్వేచ్ఛ మన స్వాతంత్య్ర సమర యోధుల త్యాగాల ఫలితం. ఇది స్వాతంత్య్రం మాత్రమే కాదు.. నిజాయితీ, సమానత అనే పునాదిపై న్యాయం నిలిచేలా.. అద్భుతమైన భారతను నిర్మించాలనే సంకల్పం కూడా. ప్రతీ హృదయం గౌరవంతో, సోదరభావంతో నిండి ఉండాలి. ఈ అమూల్యమైన వారసత్వ గౌరవాన్ని కాపాడటం మనందరి కర్తవ్యం. జై హింద్, జై భారత్' అని పేర్కొన్నారు. ఖర్గే తన పోస్టులో.. 'మన ప్రజాస్వామ్యం ప్రతిష్టాత్మకంగా భావించే స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వ విలువలకు మనల్ని మనం తిరిగి అంకితం చేసుకోవడానికి స్వాతంత్య్ర దినోత్సవం ఒక పవిత్ర సందర్భం' అని రాసుకొచ్చారు.

## కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ ఘటనలో 60కి చేరిన మృతులు

శ్రీనగర్,ఆగస్ట్15 : జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుంది. గురువారం అమాంతంగా వరద ఉధృతి రావడంతో ప్రజలు కొట్టుకు పోయారు. ఈ ఘటనలో మరో 100 మందికి గాయాలైనట్లు- సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు- చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు- భావిస్తున్నారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటనం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టు-కుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. అయితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కిశ్త్‌వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంతో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు- దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైంది. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు- అధికారులు వెల్లడించారు.

## పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు

హైదరాబాద్,ఆగస్ట్15: ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. మూడు రోజుల పాటు- ఈ ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. శతాబ్దాలుగా సాగిన హైదరాబాద్ అభివృద్ధిలో ఎంతో మంది పాత్ర ఉందన్నారు. పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకపోవడంతో అభివృద్ధి కొనసాగిందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిని పణంగా పెట్టే ఎలాంటి నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకోదు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత నాది. దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తున్నాం. స్వదేశీ పెట్టుబడుల విషయంలో కొందరు అపోహలు సృష్టిస్తున్నారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన మేము.. ఈ దేశ వాసులను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలని అన్నారు. నేను మధ్యతరగతి మనస్తత్వం ఉన్న వ్యక్తిగా ఆలోచిస్తాను. ప్రజల సంపద కొల్లగొట్టి విదేశాలకు తరలించి దాచుకునే ఆలోచన నాకు లేదు. గత ప్రభుత్వం అధిక వడ్డీ రేట్లకు భారీగా రుణాలు తెచ్చింది. మేం పాత రుణాలను తక్కువ వడ్డీ రేట్లకు రీషెడ్యూల్ చేయించాం. మెట్రో రైలు విస్తరణ కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాం. మహారాష్ట్రలో 40 విమానాశ్రయాలుంటే.. మనకు ఒక్కటే ఉంది. గత ప్రభుత్వం కొత్త విమానాశ్రయాల గురించి పట్టించుకోలేదు. మేం కేంద్రాన్ని ఎన్నోసార్లు సంప్రదించి రెండు విమానాశ్రయాలు సాధించాం. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్‌కు విమానాశ్రయాలు సాధిస్తాం. రీజినల్ రింగ్‌రోడ్డు, రీజినల్ రింగ్‌రోడ్డు రైలు రింగ్ కోసం కృషి చేస్తున్నామని రేవంత్ తెలిపారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన తాము.. ఈ దేశ, రాష్ట్ర సంస్థలను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలన్నారు. మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం అని, అపోహలు సృష్టించే వాళ్లతో ప్రయాణిస్తే ఇలాగే ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పెట్టు-బడులకు రక్షణ కల్పించడమే కాదు, లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత తనది అని సీఎం హామీ ఇచ్చారు. ప్రతీ వ్యక్తిని సంతోష పెట్టకపోవచ్చు. నేను మధ్యతరగతి ఆలోచన ఉన్న వాణ్ణి, ఉన్నంతలో సర్దుకుపోయే తత్వం నాది. నేను ఓపెన్ మైండ్తో ఉన్నా. నాకు 10 ఆప్షన్స్.. మీకు ఒకటే ఆప్షన్. వైఎస్ ఔటర్ వేసినప్పుడు కూడా ఆరోపణలు చేశారు, అపోహలు సృష్టించారు. ఎవరు ఏం ఆలోచన చేసినా దాని వెనక ఎవరో ఒకరు బెనిఫిట్ అవుతారు. ఫోర్త్ సిటీ- అంటే.. కొందరు ఫోర్ బ్రదర్స్ అంటున్నారు. మీరే కదా నా ఫోర్ బ్రదర్స్. మెట్రో విస్తరణ చేయకపోవడం వల్ల పదేళ్లు వెనక పడ్డం. డిల్లీ పోతున్నారు అని లెక్కలు వేస్తున్నారు. అనుమతులు ఇచ్చే వారు డిల్లీలోనే కదా ఉన్నది. సీఎంకి డిల్లీలో బంగ్లా ఎందుకు ఇచ్చారు. ఫార్మ్ హౌస్ లాగ వాడటానికి ఇవ్వలేదు' అని అన్నారు. కాళేశ్వరం కోసం 11.50కి వడ్డీకి అప్పులు తెచ్చారు. మనం తెస్తమా..?. కాళేశ్వరంపై తెచ్చిన అప్పులో 29 వేల కోట్ల అప్పు కట్టిన ఇప్పటి వరకు. డెట్ రిస్ట్రాక్షన్ ఇవ్వండి అని అడిగా. ప్రధాని మోదీతో మాట్లాడి 7.5 ఇంట్రెస్ట్ కి తగ్గించా. అది నా కమిట్‌మెంట్. జపాన్లో ఏ కంపెనీతో మాట్లాడినా పోర్ట్ కనెక్టివిటీ- అడుగుతున్నారు. 45 కిమీ మేర రింగ్ రోడ్డు ఉంది, 11 రేడియల్ రోడ్డులు ప్లాన్ చేస్తున్నాం. హైడ్రా ఎందుకు తెచ్చాం. చెరువులు మనమే మూసేస్తిమి. నీళ్ళు ఇంట్లకు రాకుంటే ఎటు- పోతాయి. యుద్ధం వచ్చినప్పుడు సైనికులే కాదు.. అక్కడక్కడ సామాన్యులు కూడా చనిపోతారు' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

## ఫామ్‌హౌజ్‌కు వెళ్లి తండ్రి ఆశీర్వాదం తీసుకున్న కవిత

ఆదివారం తెల్లవారుజామున తన కుమారుడితో కలిసి.. కవిత అమెరికాకు బయలుదేరి వెళ్లనున్నారు. 15 రోజులపాటు- కవిత అమెరికాలో ఉండనున్నారు. కుమారుడిని అమెరికా యూనివర్శిటీ-లో జాయిన్ చేసి.. కొన్ని రోజులు ఆమె అక్కడే ఉండి.. అనంతరం హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ఇప్పటికే కవిత పెద్ద కుమారుడు అమెరికాలో ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న తర్వాత.. కవిత తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ బయలుదేరి వెళ్లనున్నారు.మరోవైపు మాజీ సీఎం కేసీఆర్ పార్టీలోని కీలక నేతలను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు రావాలని ఆదేశించారు. దీంతో కేటీ-ఆర్, హరీష్ రావులతోపాటు- పలువురు కీలక నేతలు ఇప్పటికే ఎర్రవల్లికి పయనమయ్యారు. మరికొద్ది రోజుల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల అంశంపై చర్చించనున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నట్లు- తెలుస్తోంది. అలాగే అసెంబ్లీ సమావేశాలు, కాళేశ్వరం ప్రాజెక్ట రిపోర్ట్ తదితర అంశాలపై చర్చించే అవకాశమున్నట్లు- సమాచారం.బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏప్రిల్‌లో వరంగల్ వేదికగా ఆ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభ అనంతరం ఆ పార్టీ చీఫ్ కేసీఆర్‌కు ఆయన కుమార్తె కవిత లేఖ రాయడం.. ఆ లేఖ ఇటీ-వల బహిర్గతం కావడంతో.. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ పార్టీలకు ఆయుధం దొరికినట్లు- అయింది. అంతేకాకుండా.. బీఆర్ఎస్ పార్టీలో లుకలుకలు ఈ లేఖ ద్వారా బహిర్గతమైనట్లు- అయింది. దీంతో కవితతో కేసీఆర్, కేటీ-ఆర్‌లు అంటీ-ముట్టనట్లు-గా వ్యవహరిస్తున్నారనే ప్రచారం సైతం సాగుతోంది. అలాంటి వేళ.. కవిత శుక్రవారం ఎర్రవల్లిలోని తన తండ్రి ఫామ్‌హౌస్‌కు చేరుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

హైదరాబాద్,ఆగస్ట్15 : సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందన్నారు. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అంతకుముందు అమరవీరులకు నివాళి అర్పించారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశ స్వాతంత్య్రం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్య్ర పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచాం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన ప్రసంగం కోట్ల మంది భారతీయులను ఐక్యం చేసి, లక్ష్యం వైపు నడిచేలా చేసింది. కేవలం ప్రసంగాలు ఇవ్వడంతోనే సరిపెట్టలేదు, ఆ దిశగా కార్యాచరణ తీసుకుని దేశ పురోగతికి బలమైన పునాదులు వేశారు. దృఢమైన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా భారత్‌ను నిలబెట్టడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. ఆ నాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించాం. ఇవి గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు.. అత్యంత సాహసోపేత నిర్ణయాలు కూడా. ఒక వైపు ప్రపంచ నగరాలతో పోటీ-పడే లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. మరో వైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం. ద్విముఖ విధానంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. మా ఆలోచనలో స్పష్టత ఉంది, అమలులో పారదర్శకత ఉంది. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని మేం ఎంచుకున్నాం. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తు తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన, దీనికి చరిత్రే సాక్ష్యం. 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఈ రోజు ధనికులతో సమానంగా పేదవారు సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారు. ఇది కేవలం ఆకలి తీర్చే పథకం కాదు.. ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే పథకం. ఈ పథకం అమలు తీరును నేను స్వయంగా పర్యవేక్షించా. ఆ రోజు వారి కళ్లలో కనిపించిన ఆనందం, ఆత్మగౌరవం నాకు శాశ్వతంగా గుర్తుంటుంది. రేషన్ కార్డు ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా.. భావోద్వేగం. ఆ భరోసా కోసం రాష్ట్ర ప్రజలు పదేళ్లు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఆ ఎదురుచూపులకు పరిష్కారం లభించింది. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. పాడుబడి, మూతబడిన రేషన్ షాపుల తలుపులు మళ్లీ తెరుచుకున్నాయి. పేదవాడి ఆశలు, ఆకలి తీర్చే భరోసా కేంద్రంగా నేడు గ్రామాల్లో రేషన్ షాపు పూర్వ వైభవాన్ని సంతరించుకుంది. ఇది మేం తెచ్చిన మార్పు' అని సీఎం తెలిపారు. తెలంగాణ రైతుకు 2022 మే 6న వరంగల్ వేదికగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మేం మాట ఇచ్చాం. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర రాశాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా.. రైతుల విషయంలో రాజీ పడలేదు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండించే దిశగా ప్రోత్సహించాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు- రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల 11 వేల 184 మంది రైతులకు ఈ సాయం అందించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టు-బడి సాయం అందించాం. పండించిన పంటను కొనుగోలు చేస్తూ మేం ఉన్నామన్న భరోసా ఇస్తున్నాం. 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు- చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత విద్యుత్లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నాం. ఇది రైతుల పట్ల, వ్యవసాయం పట్ల మాకున్న చిత్తశుద్ధి. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాశాం. అన్నదాతల సంక్షేమానికి రూ.1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. దీనికి రూ.22,500 కోట్లు- వెచ్చిస్తున్నాం. రాష్ట్రంలోని నాలుగు ఐటీ-డీఏ ప్రాంతాల్లో 22,016 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. సామాజిక న్యాయం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది. స్థానిక సంస్థలలో, విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించుకున్నాం. 50 రోజుల పాటు- సమగ్ర కులగణనను యజ్ఞంలా చేపట్టాం. దీని ఆధారంగా వారికి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించాం. రాష్ట్ర శాసన వ్యవస్థ ఆమోదించిన ఈ బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్ల అమలుకు సహకరించాలని కేంద్రానికి పంపాం. మనం పంపిన బిల్లులపై సత్వరం నిర్ణయం చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మరోసారి డిమాండ్ చేస్తున్నాం. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించాం. ప్రతి ఏటా ఫిబ్రవరి 4ను 'తెలంగాణ సోషల్ జస్టిస్ డే' గా జరుపుకోవాలని నిర్ణయించాం. మసకబారిన ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వవైభవం తెచ్చాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచాం. 27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశాం. మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి అనే నినాదంతో కోటి మంది ఆడబిడ్డలను కోటీ-శ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం పని చేస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు- ఆదా అయ్యింది. ఇటీ-వలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు- సమకూర్చింది. యువత తెలంగాణ శక్తికి ప్రతీక. గడచిన పదేళ్లలో యువతను మత్తుకు బానిసలను చేసే కుట్ర జరిగింది. ఆ కుట్రను మేం ఛేదించాం. ఇవ్వాళ తెలంగాణలో డ్రగ్స్ అనే మాట వినబడటానికి వీలు లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నాం. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు.

## ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి..ప్రసంగించిన ప్రధానిమోడీ

ఇది సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం అని అన్నారు. కోట్ల మంది త్యాగాలతో మనకు స్వాతంత్య్రం వచ్చిందన్నారు. 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని, రాజ్యాంగ నిర్మాతల సేవలు మరువలేనివి అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీరజవాన్లకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మన సైనికులు ఊహకందనంత దారుణంగా శత్రువులను దెబ్బతీశారని ప్రశంసించారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం అని మోడీ అన్నారు. సుదర్శన చక్రం గురించి వివరిస్తూ..ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. ఇవాళ ప్రపంచం భారత్‌ను విస్మరించలేదు. టెక్నాలజీ కోసమో, సాయం కోసమో భారత్ ప్రపంచాన్ని అర్థించట్లేదు. సెమీ కండక్టర్లు సహా అనేక విషయాల్లో సొంత కాళ్లపై నిలబడుతోంది. 50-60 ఏళ్ల క్రితమే వీటి తయారీ ఆలోచన ఉంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తనున్నాయని మోదీ వివరించారు. అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నాం. దీపావళి కానుకగా జీఎస్టీలో మార్పులు తెస్తామని అన్నారు. ' భారత యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక తెస్తామని మోడీ తెలిపారు. దీనికి ప్రధానమంత్రి వికసిత్ భారత్ యోజన అని పేరు పెట్టినట్లు- వెల్లడించారు. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు చేర్పులు చేస్తున్నామన్నారు. ఇందులో కొత్తతరం సంస్కరణలు దీపావళి లోపు వస్తాయని, వీటిని సామాన్యులకు దీపావళి కానుకగా ఇస్తామని మోడీ అన్నారు.

## నీటి వాటాల విషయంలో రాజీలేదు

హైదరాబాద్,ఆగస్ట్15: కృష్ణా గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే.. శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నీటి కోసమే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ వాటాలోని ప్రతి చుక్కా నీటిని తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరి ఒత్తిడికి లొంగేది లేదు.. బెదిరేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను తీసుకుని తీరుతామని తేల్చి చెప్పారు. 4 కోట్ల ప్రజల పక్షాన తెలంగాణ హక్కులను సాధించుకుంటామన్నారు. తెలంగాణకు నీరు ఇచ్చాకే మిగితా ఎవరి-కై-నా ఇచ్చేదన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన తిప్పికొట్టే బాధ్యత మాదని అన్నారు. హైదరాబాద్ తెలంగాణకు బలమని.. రాష్ట్ర రాజధానిలో సగర్వంగా మిస్ వరల్డ్ కాంపిటిషన్ నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. ప్రపంచ నగరాలతో పోటీ- పడేలా హైదరాబాద్‌ను మరింత తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేయాలని.. ఇందు కోసం తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని రూపొందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని ఈ ఏడాది డిసెంబర్ కల్లా రిలీజ్ చేసి జాతికి అంకితమిస్తామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం గోదావరిలో కలిసిపోయిందని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు హైడ్రాను అస్త్రంగా వాడుకుంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురుసినప్పుడు గతంలో పరిస్థితికి, ఇప్పటి పరిస్థితికి భేరీజు వేడుకోండన్నారు. ఎంత భారీ వర్షం పడినా గంటా, రెండు గంటల వ్యవధిలోనే ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి.. వరద నీటిని మళ్లించడంలో హైడ్రా బాగా పని చేస్తోందని ప్రశంసించారు. అక్రమ నిర్మాణాల విషయంలో చర్యలు తీసుకోవడం, చెరువుల పునరుద్ధరణలో హైడ్రా సమర్థవంతంగా పని చేస్తోందన్నారు. హైడ్రా అవసరాన్ని హైదరాబాద్ గుర్తిస్తోందని, హైడ్రాను బూచిగా చూపి రాజకీయ లబ్ది పొందాలనుకోవడం దుర్మార్గం అని విమర్శించారు. పేదలు మురికి కూపంలో జీవితాలు వెల్లదీయాలని సంకుచితంగా ఆలోచించే వాళ్లే హైడ్రాను వ్యతిరేకిస్తూ దానిని ఒక బూచిగా చూపిస్తూ పేదల్లో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. ఇప్పటి వరకు హైడ్రా 13 పార్కులు, 20 సరస్సులను ఆక్రమణల నుంచి రక్షించింది. అంబర్ పేట బతుకమ్మ కుంటను పునరుద్ధరించింది. 30 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడింది. ఈరోజు సామాన్య ప్రజలు హైడ్రాకు పాలాభిషేకం చేస్తున్నారు. మేం అధికారం చేపట్టే నాటికి వారసత్వంగా 8 లక్షల 21 వేల 651 కోట్ల అప్పులు, బకాయిలుగా మిగిల్చి వెళ్లారు. దీనిలో 6 లక్షల 71 వేల 757 కోట్ల అప్పులు.. ఉద్యోగుల, ఇతర పథకాలకు సంబంధించిన బకాయిలు 40 వేల 154 కోట్లు-. ఎస్సీ, ఎస్టీ సబ్ ఎ÷-లాన్, సింగరేణి, విద్యుత్ ఇతర విభాగాలకు చెల్లించాల్సిన బకాయిలు లక్షా 9 వేల 740 కోట్లు-. గత పాలకులు చేసిన అప్పును సర్వీస్ చేయడానికి ఇప్పటి దాకా అసలు రూపేణా లక్షా 32 వేల 498 కోట్లు-, వడ్డీలకు 88 వేల 178 కోట్లు- అలిసి మొత్తం 2 లక్షల 20 వేల 676 కోట్ల డేట్ సర్వీసింగ్ చేశాం' అని సీఎం చెప్పారు.

## రాహుల్‌కు కనీస అవగాహన లేదు

హైదరాబాద్,ఆగస్ట్15: ఓట్ల చోరీకి, భాజపాకు ఏం సంబంధమని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తాము ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా అని నిలదీశారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలో భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా'ర్యాలీలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. ఓట్ల చోరీ జరిగితే.. ఇండి కూటమికి 230 ఎంపీ సీట్లు- వచ్చేవా? భాజపాకు 240 ఎంపీ సీట్లు- మాత్రమే ఎందుకు వస్తాయన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారిందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారని మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతామంటూ ప్రతిపక్షాలను బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఒక్క ఇంట్లోనే 300 ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ వాళ్లు 60 ఏళ్ళు దేశాన్ని దోచుకున్నారని.. దీనిపై తాము మీరు రిగ్గింగ్ చేశారని ఎప్పుడైనా అన్నామా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యవహారంతో కాంగ్రెస్ పార్టీ కుక్కలు చింపిన విస్తరి అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో మీ పార్టీని నమ్మరని..

## రెండేళ్ల పాలనలో అప్పులు..పన్నులు

ఈ ఏడాది 6900 కోట్లు- మాత్రమే వచ్చిందని చెప్పారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందని, బడ్జెట్ 8000 కోట్లు- అంచనా వేశారని, ఇదేలా సాధ్యం అని హరీశ్ రావు ప్రశ్నించారు. అసెంబ్లీ లో సుద్దపూస మాటలు మాట్లాడారని, వాస్తవంలో అన్ని పన్నుల పెంపు విధించారని చురకలంటించారు. పదేళ్ల బిఆర్ ఎస్ ప్రభుత్వంలో ట్రాన్స్పోర్ట్ లో టాక్స్ లు రద్దు చేశామని, పేదలకు సాయం చేశామని గుర్తు చేశారు. పేదలపై ఈ పన్నుల భారాన్ని ఈ ప్రభుత్వం తొలగించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ చర్యల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తాము పన్నులు తొలగిస్తే.. తమరు పన్నులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా మార్పు అని నిలదీశారు. ఆర్ అండ్ బి, పిఆర్ లో అన్యూటి మోడల్ లో రోడ్లు వేయాలని కుట్రలు చేస్తున్నారని, ప్రజలపై దొడ్డి దారిన భారం వేసి ఆ అప్పులు కడుతున్నాని, దీన్ని ఉపసంహరించుకోవాలని హరీశ్ రావు హెచ్చరించారు. పండగలు వస్తే పాపం.. పండగకు ముందు వారం, పండగ తరువాత వారం ఆర్టీసీ ఛార్జీలు డబుల్ చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పంచడం బందు చేసి, పెంచడం షూరు చేసిందని, మద్యం ధరలు రెండు సార్లు పెంచారని చెప్పారు. ప్రతి గ్రామానికి మద్యం షాపులు తెరుస్తున్నారని, భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు కూడా రేపో మాపో పెంచుతారని జోస్యం చెప్పారు. పేద ప్రజల రక్తమాంసాలు పీలుస్తారా అని ఢిల్లీకి డబ్బుల సంచులు మోయడం తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. తమ ఆర్ఆర్ టాక్స్ వల్ల రాష్ట్రంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ తగ్గిందని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.

## హామీల అమలుతో పాటు సంక్షేమం

నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు చొప్పున 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరుతుందన్నారు. ఆర్టిసిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని, ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని ప్రకటించారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించామని, రైతు రుణమాఫీ పూర్తి చేశామని, రాజీవ్ ఆరోగ్యశ్రీని 5 నుంచి 10 లక్షాలకు పెంచుకున్నామని, అదనపు చికిత్సలు యాడ్ చేశామని, ధనవంతులకి పరిమితమైన సన్న బియ్యం ప్రతి ఒక్కరికి 6 కిలోల చెప్పిన దేశంలో తెలంగాణ మాత్రమే అందిస్తుందని కొనియాడారు. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, సన్నవడ్లకు 500 బోనస్ మద్దతు ధర కల్పిస్తున్నామని, ఈ నెలలో ఇదే జిల్లాలో ఉన్న నర్మేట వద్ద ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించుకుంటు-న్నామని, రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందాలని పొన్నం సూచించారు. చెరువుల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారన్నారు. సోలార్ బస్సులు, ఇందిరా క్యాంటీన్ లకు యజమానులుగా మహిళలు ఉండేలా ఆర్థిక వృద్ధి చెందేలా సున్నా వడ్డీ రుణాలు అందిస్తున్నామని, వన మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటేలా కార్యక్రమాలు చేపడుతున్నామని, గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసే దిశగా పనులు వేగంగా కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. జిల్లాను రోడ్లు, మౌలిక వసతులు అన్ని రంగాల్లో అగ్రగామిగా ముందుంచుతామని, వైద్య శాఖ తరుపున పల్లె దవాఖానలు, బస్తీ దవాఖానలు ద్వారా చికిత్స అందిస్తున్నామని, హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ- ఇంజనీరింగ్ కాలేజీ నిన్ననే తరగతులు ప్రారంభం చేసుకున్నామని, ఎఐ ద్వారా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్య బోధన జరుగుతుందని పొన్నం వివరించారు. త్వరలో హుస్నాబాద్ కేంద్రంగా కబడ్డీ అకాడమీ తీసుకొస్తున్నామని, గురుకులాల్లో మెస్ ఛార్జీలు పెంచుకోవడంతో పాటు- నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, మహిళా, శిశు సంక్షేమ శాఖల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సఖి కేంద్రాలు, చేనేత, జౌళి కేంద్రాలు చేనేతలకు ప్రభుత్వం అండగా ఉంటూ చేనేత వస్త్రాలకు ప్రోత్సాహం అందిస్తున్నామని, పట్టణ పేదకరిక నిర్మూలన ద్వారా సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మండట కేంద్రాలలో ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల ఈత, 5 లక్షల తాటి మొక్కలు పెంచేలా చర్యలు తీసుకుంటు-న్నామని, గ్రామాల్లో ఎవెన్యూ ఎ÷-లాంటేషన్ కు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు- చేయడంతో పాటు- ఎవరైనా మత్తు బానిస అవుతుంటే 1908 కి కాల్ చేయాలని పొన్నం సూచించారు. తెలంగాణ అన్ని రంగాల్లో ముందుండాలనే సంకల్పంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. తెలంగాణ భవిష్యత్ బాగుండాలంటే ప్రతి తెలంగాణ బిడ్డ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి, పోలీస్ కమిషనర్ అనురాధ, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వీణవంక లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

-గ్రామాలలో పండుగ వలే సాగిన జెండా ఆవిష్కరణలు.

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 15 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యాప్తంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆగస్టు 15 శుక్రవారం 26 గ్రామాలలో కన్నుల పండుగ వలే జరుపుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ రజిత, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీధర్, ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాధికారిణి శోభారాణి,పోలీస్ స్టేషన్లో ఎస్సై ఆవుల తిరుపతి, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ రాజిరెడ్డి, జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ వీణవంక లో హెడ్మాస్టర్ అశోక్ రెడ్డి,ప్రాథమిక సహకార సంఘంలో చైర్మన్



విజయ భాస్కర్ రెడ్డి, మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్,కేజీబీవీలో స్పెషల్ ఆఫీసర్ సునీత, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో హెడ్మాస్టర్లు జాతీయ జెండాను ఎగరవేశారు.అంగన్వాడీ కేంద్రాలలో టీచర్లు జాతీయ జెండాను ఎగరవేయగా, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు జెండాను ఎగరవేసి జెండా వందనం చేస్తూ, జనగణమనను ఆలపిస్తూ, స్వీట్లు పంచుతూ దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం జాతీయ గీతం ఆలపించిన విద్యార్థులకు ఎంపీడీవో, ఎమ్మార్వో, డీటీ, ఎస్సై చేతుల మీదుగా బుక్కులు, పెన్నులు అందజేశారు.ఈ కార్యక్రమాలలో వ్యవసాయ అధికారి గణేష్, డిటి నిజాముద్దీన్, సూపరింటెంట్ శ్రీధర్, ఆర్ ఐ లు నరసయ్య, రవి, మండల్ రిసోర్స్ పర్సన్ నాగిరెడ్డి,రెవెన్యూ సిబ్బంది, వివిధ కార్యాలయాల సిబ్బంది, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి జిల్లా స్వతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ఉద్యోగులు పనిచేయాలి: జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య రెడ్డీ

తెలంగాణ పత్రిక /ప్రతినిధి బాబు రావు /ఆగస్టు 15

సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలుకలెక్టరేట్లో జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్రాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు సంగారెడ్డి కలెక్టరేట్లో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి లతో కలిసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టరేట్లో జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లోని ఉద్యోగులను నిర్దేశించి కలెక్టర్ మాట్లాడారు. స్వాతంత్ర సమరయోధుల



స్ఫూర్తితో ఉద్యోగులు తమ విధి నిర్వహణలో అంకితభావాన్ని ప్రదర్శించాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతం కోసం ప్రతి ఉద్యోగి పని చేయాలన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, తదితర కార్యక్రమాల విజయవంతం అధికారులు సిబ్బంది సమన్వయంతో ముందుకు వెళ్లాలి అన్నారు. గత సంవత్సరంతో



పోలిస్తే ఈ సంవత్సరంలో జిల్లాలో మెరుగైన ఫలితాల సాధన కోసం అధికారులు సిబ్బంది పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు జానకిరామ్ వసంత కుమారి లలిత కుమారి జగదీశ్వర్ రామస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు

-కాంగ్రెస్ మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి..

వీణవంక ప్రతినిధి, ఆగస్టు15 ( తెలంగాణ పత్రిక)

వీణవంక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు అంగరంగ వైభవంగాజరుపుకున్నారు. వీణవంక బస్టాండ్ ఆవరణలో పెద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేసి, పెద్దకేక్ ఏర్పాటు చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, కేక్ కట్ చేసి ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం నాయకులు



మాట్లాడుతూ...రాబోయే కాలానికి కాబోయే ఎమ్మెల్యే అని, మాజీ ఎంపీ తాత వొడితల రాజేశ్వరరావువారసత్వన్ని పున్నికి పుచ్చుకున్నడని, హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా ఉంటూ, పేదలకు అండగా నిలుస్తున్నడని, ఇలాంటి జన్మదినవేడుకలు మరెన్నో జరుపుకోవాలని,రాజకీయంగా ఉన్నత పదవులు చెప్పటాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు రఘు పాల్ రెడ్డి, పీసీసీ మెంబెర్ భగవాన్ రెడ్డి,దేవాలయ ధర్మకర్త మధుకర్ రెడ్డి,సాహెబ్ హుస్సేన్,మాజీ సర్పంచ్ లు గంగాడి తిరుపతి రెడ్డి,చిన్నాల ఐలయ్య,పర్లపెల్లి రమేష్,చొక్కా రావు, మైపాల్ రెడ్డి,పైడి కుమార్,జగన్ రెడ్డి,ఓరేం శ్రీనివాస్, మోటం శ్రీనివాస్,గెల్లు కొమురయ్య,లక్ష్మణ్,రజాక్,బుచ్చయ్య కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు ఇవ్వలేకపోతే గద్దె దిగాలి

– సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఫైర్

నంగునూరు, ఆగస్టు 15(తెలంగాణ పత్రిక):

ఎరువులు ఇవ్వడం చేత కాకుంటే ముఖ్యమంత్రి రాజీనామా చేసి గద్దె దిగాలని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పర్యటనలో భాగంగా శుక్రవారం పాలమాకుల ప్రాథమిక వ్యవసాయ సంఘం వద్ద ఎరువుల కోసం క్యూలో ఉన్న రైతులను చూసి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగారు. రైతుల వద్దకు వెళ్లి వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యూరియా సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై హరీశ్ రావు ఫైర్ అయ్యారు. రాష్ట్రం లో ఎక్కడ చుసిన ఎరువుల కోసం రైతుల క్యూ లైన్లు కనపడుతున్నాయని చెప్పారు. ఎన్నికలప్పుడు తిరిగిన కాంగ్రెస్ నాయకులు, మంత్రులు ఇప్పుడు ఎరువుల



కోసం రైతులక్యూ లైన్ల వద్దకుకు రావాలని డిమాండ్ చేశారు. పదేళ్ల కేసీఆర్ హయాంలో కనపడని లైన్లు ఇప్పుడు ఎందుకు కనపడుతున్నాయని ప్రశ్నించారు. చేతగాని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే యూరియా కొరత ఏర్పడిందని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఒకరినొకరు విమర్శించడం మాని రైతులకు ఎరువులు కొరత తీర్చాలని రిమాండ్



చేశారు. 16 మంది ఎంపీలుగా గెలిచి రాష్ట్రానికి గుండు సున్నా తెచ్చారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ కు ఎరువులు పోతుంటే, 14 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ తెచ్చిన మార్పు.... పదేళ్లలో ఎరువుల కోసం లేని క్యూ లైన్లలో నిలబడలేక రైతులు చెప్పులు పెట్టే పరిస్థితి తెచ్చింది అన్నారు.

# భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్,రాపాక శంకర్, ఆగస్టు15(తెలంగాణ పత్రిక)

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలో స్వాతంత్రోద్యమ వీరులను స్మరించుకుంటూ ఎంతో ఘనంగా వేడుకలను నిర్వహించుకున్నారు. పాఠశాల చైర్మన్ బి. రమణరావు జెండా ఎగుర వేయగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు జాతీయ గీతాన్ని ఆలపించి, దేశభక్తి నినాదాలతో హోరెత్తించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు మన దేశం యొక్క గొప్పతనాన్ని, స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరుల గురించి వివరించారు. విద్యార్థు లు తమ బృందం గానంతో దేశభక్తిని చాటి చెప్పారు.ఇటీవల కాశ్మీర్లోని పహల్గామ్ లో మన వారి మీద జరిపిన దాడిని ఆపరేషన్ సింధూరం పేరుతో తిప్పి కొట్టిన విధానాన్ని విద్యార్థులు కళ్లకు కట్టినట్టుగా వేదికపై ప్రదర్శించారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నృత్య గీతాలతో వేడుకలను విజయవంతం చేశారు. పాఠశాల చైర్మన్ బి.రమణరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రేపటి దేశభక్తి పౌరులుగా తీర్చిదిద్దబడాలని, విద్యార్థులకు ఉన్న శక్తియుక్తులతో దేశా న్ని అభివృద్ధి పథంలో ఉంచవచ్చని ప్రతి విద్యార్థి దేశం గురించి ఆలోచించాలని, తద్వారా దేశ గౌరవాన్ని పెంచాలని సందేశాన్ని అందించారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.



## రాయికోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జెండా ఆవిష్కరణ డాక్టర్ నిఖిల



తెలంగాణ పత్రిక ఆగస్టు 15

రాయికోడ్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నిఖిల జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సుప్రవేసర్లు ఏఎన్ఎంలు సిబ్బంది ప్రజాపతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ

తెలంగాణ పత్రిక ఆగస్టు 15

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి బాబురావు నాగిల్గిద్ద మండల కేంద్రంలో ఐకెపి కార్యాలయం వద్ద స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించిన మహిళా సంఘం అధ్యక్షురాలు ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం నర్సింలు సీసీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

భిక్నూర్ టౌన్, ఆగస్ట్ 15 (తెలంగాణ పత్రిక)

భిక్నూర్ మండల కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సిద్దార్థ విద్యాలయం లో కరస్పాండంట్ సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు పిల్లలు, పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు పిల్లలు ఇచ్చిన ఉపన్యాసాలు ఎంతో ఆకట్టుకున్నాయి. పిల్లలు నృత్యాలు చేస్తూ ఎంతో ఆహ్లాద కర వాతావరణంలో చూడముచ్చటగా వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లింగాల శ్రీకాంత్ గౌడ్, మోహన్, రవి, బాబు వసంతి అందరూ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు..



## ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక చిన్నంబావి మండలం తేదీఆగస్టు 15

చిన్నంబావి మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, గ్రామ పంచాయతీ,అంగన్వాడీ, తదితర కార్యాలయాలలో జాతీయ జెండా ఆవిష్కరించారు.మండలంలోని కొప్పునూర్ గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు.అనంతరం మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళు ృ గడిచాయి.ఈ గడచిన కాలంలో వ్యవసాయ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయని వివిధ రకాల పంటలను పండిస్తూ విదేశాలకి ఎగుమతి చేసే వరకూ ఎదిగామని,దేశానికి పల్లెలే పట్టు కొమ్మలు పల్లెలు బాగుంటే దేశం బాగుంటుందన్నారు.దేశానికి అన్నం పెట్టేది రైతన్న, రైతు గురించి ఆలోచించిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రైతులకు ఋణమాఫీ చేసి వారి కళ్ళలో ఆనందాన్ని నింపాడని,ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను తెచ్చి రైతులను బాగుపరుస్తాడని కార్యక్రమానుద్దేశించి మాట్లాడారు.కార్యక్రమంలో సొసైటీ సీఈవో నాగరాజు,డైరెక్టర్ డేగ శేఖర్ యాదవ్,ఇతర డైరెక్టర్లు,సిబ్బంది గ్రామ్ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

## గణపవరంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవవేడుకలు.

కోదాడ : ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక)

79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వేడుకలను గణపవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండి చిన్న కోటయ్య ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్టా రామిరెడ్డి, ఇర్ల సీతారామి రెడ్డి, సుమన్ రెడ్డి, ఇర్ల నారపరెడ్డి, ఇర్ల లక్ష్మారెడ్డి, వి. వెంకటేశ్వర్లు, కె. నరసింహారావు, జీవిత రెడ్డి, కార్యదర్శి. కె సత్యం, జె. నాగ ప్రసాద్, పి. సత్యం, ఇర్ల లక్ష్మీ రెడ్డి, జె. రాము, శశి రెడ్డి, ఎ. నాగేశ్వరరావు, బి. సైదులు, పి. బుచ్చాలు, దుర్గయ్య, పి ప్రవీణ్, దేవా, నర్సిరెడ్డి, ఖదీర్. ఎస్.కె జానీ, సయ్యద్ మౌలాన, వెంకన్న తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా
# 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



కామారెడ్డి టౌన్, ఆగస్ట్ 15 (తెలంగాణ పత్రిక)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో రోటరీ క్లబ్ ఆడిటోరియంలో క్లబ్ అధ్యక్షులు యాచం శంకర్ అధ్యక్షతన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ 78 సంవత్సరాల క్రితం భారతదేశ ప్రజలు పడ్డ కష్టాలు బానిసత్వపు సంకెళ్లు మహిళల పట్ల జరిగిన చేదు గుర్తులు ఇవన్నీ గుర్తు చేసుకుంటూ ఎందరో మహానుభావులు మహాత్మా గాంధీ స్వాతంత్ర సమరయోధుల పోరాటం వల్ల మనకు స్వాతంత్రం వచ్చిందని అట్టి స్వాతంత్రాన్ని మనం కాపాడుకోవాలని తెలియజేశారు. బానిస సంకెళ్లు తెంచి దేశ ప్రజలను స్వతంత్రులుగా జీవించే హక్కును పొందేటట్లు చేసిన ఎందరో మహానుభావులు త్యాగధనుల పోరాట ఫలితమే ఈ వేడుకలు అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు యాసం శంకర్ సెక్రటరీ సబ్బని కృష్ణ హరి మరియు ప్రతినిధులు వెంకట్రాజ0 బాలరాజ్ ధనుంజయ్ బత్తిని నాగభూషణం సుధాకర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## 14 సం"మూతపడిన పాఠశాల పునరుపారంభం



తెలంగాణ పత్రిక

చారకొండ మండలంలో జేపల్లి గ్రామపంచాయతీ నెమలిగుడ్డ తండా ప్రాథమిక పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవం జరుపుకోవడం జరిగింది 14 సంవత్సరాలుగా మూతపడి ఉన్న పాఠశాలలని పున ప్రారంభం చేసుకుని 79 వ స్వతంత్ర దినోత్సవం జరుపుకోవడం తండవాసులు చాలా సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు అశోక్ రాథోడ్, పిల్లలకు బ్యాగులు బుక్స్ పెన్ పెన్సిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు అశోక్ రాథోడ్, టీచర్ జంగు నాయక్ కానిస్టేబుల్ నారియా నాయక్, మాజీ వార్డు సభ్యులు భాష జైపాల్, మునీరాం ,మున్నా, పవన్, దోస్తీ ఫౌండేషన్ సభ్యులు రమేష్, ప్రశాంత్, కృష్ణ ,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈసోజిపేట పాఠశాలలో 79 వ స్వతంత్ర దినోత్సవం



తెలంగాణ పత్రిక ఆగస్టు 15

సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని ఈసోజిపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయులు , గ్రామ యువజన నాయకులు , అంగన్వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నిర్మల్ జిల్లా: ప్రతినిధి ఆగస్టు 15 ( తెలంగాణ పత్రిక )



జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జాతీయ జెండాను ఎగురవేశారు. పాఠశాల విద్యార్థులతో కలిసి జాతీయ గీతాలపన చేశారు. అంతకుముందు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కలెక్టర్ మిఠాయిలు, బహుమతులు అందజేశారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, కలెక్టర్ క్యాంపు కార్యాలయ అధికారులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోయినిపల్లి మండలం లో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు,15)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం లో ఈ రోజు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మార్వో ఆఫీస్, ఎంపీడీఓ ఆఫీస్, పోలీస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్,జిల్లా పరిషత్ పాఠశాల, ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్, అలాగే వివిధ రాజకీయ పార్టీ ల నాయకుల, ఈ రోజు ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసి స్విట్స్ పంపిణి చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటీష్ వారు వ్యాపారం కోసం మనదేశానికి వచ్చి 200 సం!!మన దేశంలోనే తిష్ట వేసి,మన దేశాన్ని,ఆక్రమించుకొని మనల్ని అష్టకష్టాలు పెట్టి,మన శ్రమను దోచుకొని,మన దేశ సంపదను బ్రిటిష్ దేశానికి తరలించుకుంటున్న సందర్భంగా,మన దేశ సంపదను



బ్రిటీష్ దేశానికి తరలించవద్దని,మన దేశం విడిచి వెళ్లాలని ఎంతో మంది మహాను బావులు పోరాటాలు చేసి ,పోరాటంలో వారి ప్రాణాలను,భార్య పిల్లలను,ఆస్తులను కోల్పోవడమే కాకుండా,చిత్రహింసలకు గురైనారని,ఏండ్ల తరబడి జైళ్లలో మగ్గినారని,బ్రిటీష్ వారి లాటీలకు, తూటాలకు ఎదురు నిలిచి ఆగష్టు 15 /1947 న మనకు స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెట్టిన మహానుభావుల



కృషిని,త్యాగాలను, ప్రజలు గుర్తు చేసుకోవాలని వారు కొనియాడారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించిన బీజేపీ

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

బాచుపల్లి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఎల్జి సర్కిల్ వద్ద 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, జిల్లా ఇన్‌ఛార్జ్ అధ్యక్షులు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొల్లి మాధవి మాట్లాడుతూ "భారత స్వాతంత్ర్యం అనేది అనేకమంది అమరవీరుల త్యాగాల ఫలితంగా సాధించిన అపూర్వ విజయము" అని పేర్కొన్నారు.



డాక్టర్ మల్లారెడ్డి, మాట్లాడుతూ "ప్రతి భారతీయుడు తన జీవితంలో దేశభక్తిని ప్రథమ కర్తవ్యంగా భావించాలన్నారు. మోదీ నాయకత్వంలో భారత దేశం త్వరలోనే ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి అధ్యక్షులు ఎన్. ప్రసాద్ రాజు, కాసాని నరసింహ, రిపన్ కాసి, నారాయణమూర్తి, గోపతి సురేష్, ఉదయ్, శివ గణేష్, సాయి కృష్ణారెడ్డి, శరత్ చౌదరి, భూపాల్ రెడ్డి, అశోక్ నాయక్, ప్రహ్లాద్, అజయ్ రెడ్డి, కృష్ణారెడ్డి, కార్తీక్, శివ ప్రసాద్, అమర్నాథ్, భార్గవి రెడ్డి, సునీల్ రెడ్డి, గోపాలకృష్ణం రాజు, ప్రవీణ్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు

-జాతీయ సమైక్యతను పెంపొందించడానికి ఘనంగా తిరంగా ర్యాలీ



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిజాంపేట భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ సమైక్యత భావాన్ని పెంపొందించడానికి బండారి లేఅవుట్ శ్రీ దక్షిణముఖ అభయాంజనేయ స్వామి దేవాల యం నుండి నిజాంపేటలోని హనుమాన్ టెంపుల్ బండారి లేఔట్, రెడ్డి రెవెన్యూ, ఈశ్వర్ విల్లాస్ , ఇందిరమ్మ కాలనీ, కేటీఆర్ కాలనీ నుండి నిజాంపేట మెయిన్ రోడ్డు మీదుగా తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం నిజాంపేట బస్టాండ్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, జిల్లా ఇన్ ఛార్జ్ అధ్యక్షుడు డాక్టర్ మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్ తో పాటుగా వివిధ రాష్ట్ర జిల్లా స్థానిక నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన వివిధ కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



తెలంగాణ పత్రిక /ఆగస్టు 15/ అడవిదేవులపల్లి :

మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.దతహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాగ్య నాయక్ జాతీయ పతాకాన్ని ఎగరవేసి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు.ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మాతంగి రమేష్, మరియు పోలీస్ స్టేషన్లో ఎస్సై శేఖర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి వరలక్ష్మి అడవిదేవులపల్లి ,గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి దుర్గయ్య,కస్తూర్బా బాలికల పాఠశాలలో ఎస్ఓ నాగలక్ష్మి లు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ రాజిరెడ్డి,ఎంపీఓ ఎండి మోసిబిన్ మహమ్మద్,ఏపీవో సూరా నాయక్,సీనియర్ అసిస్టెంట్ సాయి,సర్వేయర్ లక్ష్మణ్, బాలు, జూనియర్ అసిస్టెంట్లు నర్సింగ్ పాపయ్య,స్వామి,లక్ష్మణ్, హరిలాల్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఆగస్టు 15 )

కమలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల నాయకులు కార్యకర్తలు కలిసి జాతీయ జెండాను ఎగరవేసి గీతాలపన చేశారు అనంతరం మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతోమంది త్యాగదనుల కృషి ఫలితమే భారతదేశపు స్వాతంత్రం దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఈ దేశం సుసంపన్న దేశంగా అభివృద్ధి చెందిన భారతదేశంలో మారుతుందని ప్రపంచ స్థాయిలో మూడవ ఆర్థిక దేశంగా మారుతున్న క్రమంలో ఎంతో మంది ఈ



స్థితికి రావడానికి కృషి చేశారని భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వలిగే సాంబరావు, మాజీ అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి,జిల్లా నాయకులు బండి కోటేశ్వర్, తుమ్మ శోభన్ బాబు మండల నాయకులు భూపతి ప్రవీణ్, జెట్టి సారంగపాణి, పెండ్యాల ప్రభాకర్ రెడ్డి పెండ్యాల తిరుపతిరెడ్డి,గొర్రె మధుసూదన్ రెడ్డి, బండారి సుధాకర్, నాసాని రాజు, ప్రభు సుభాష్,చిట్టి సుందరయ్య, వాసాల సత్తయ్య, సముద్రాల మొగిలి,బండ సుధాకర్, శనిగరపు సంపత్,పుష్కూరి రాంబాబు బుర్ర కుమారస్వామి రావుల ఆకాష్, సాయి తదితరులు పాల్గొన్నారు

# గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలి

చిట్యాల, తెలంగాణ పత్రిక:

మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాల (వెలుగు) ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని బిజెపి చిట్యాల మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు, శుక్రవారం రోజు స్వతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా వెలుగు ప్రిన్సిపల్ నిర్లక్ష్యం వల్లనే విద్యారినికి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కొట్టగా ఆ బాలికను మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రికి తరలించగా బిజెపి అధ్యక్షుడు బుర్ర వెంకటేష్



గౌడ్ విద్యారినిని పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోగా ముఖ్యంగా ప్రిన్సిపాల్ యొక్క నిర్లక్ష్యం వల్లనే ఈ యొక్క ప్రమాదం జరిగిందని విద్యార్థులు తెలపడం జరిగిందని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూనాటువంటి ప్రిన్సిపాల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు లేదంటే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో obc మోర్చ జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య,మైదాం శ్రీకాంత్, రాజేందర్ రమేష్ ,వివేక్ ,కదం రాజు ,కేంసారపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అప్పులు పన్నుల భారం పెరిగింది

**– మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు**

**సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక):**



రెండేళ్ల రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలపై అప్పులు, పన్నుల భారం పెరిగిందని మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు విమర్శించారు. సిద్ధిపేటలోని తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు మీడియా సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ పన్నులు దించితే.. రేవంత్ రెడ్డి పెంచుతున్నారని చెప్పారు. ప్రజలపై పన్నులు వేయడం లేదని ఒక వైపు శాసనసభలో చెబుతూ, మరోవైపు పన్నులు పెంచుతున్నారని ఆరోపించారు. రాష్ట్రం ఆర్థిక మాంద్యంలో ఉందని, వరసగా రెండో నెల ఆర్థిక మాంద్యం కొనసాగుతోందన్నారు. తెలంగాణలో వరసగా ఆర్థిక మాంద్యం కొనసాగడం ఇది రెండో సారి అని పేర్కొన్నారు.పాలనలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. ప్రభుత్వం రోజుకో పన్ను వేస్తూ ప్రజలకు షాక్ ఇస్తోందన్నారు. గత నెల, ఈ నెలలో రవాణా శాఖలో ప్రజలపై రూ.రెండు వేల కోట్ల భారాన్ని మోపారని విమర్శించారు. గతంలో ఉన్న రో.100 సర్వీస్ టాక్స్ ను రూ 200 లు చేశారని చెప్పారు. వాహన సర్వీస్ టాక్స్, రోడ్ టాక్స్ పెంచారని చెప్పారు. మోటార్ సైకిల్ టాక్స్ ను నాలుగైదు వేలకు పెంచారని తెలిపారు. గత నెలలో పెనాల్టీల పేరిట రూ. వెయ్యి కోట్లు, ఈ నెల రూ. వెయ్యి కోట్లు మొత్తం రెండు వేల కోట్ల భారం ప్రజలపై వేశారని చెప్పారు. గతంలో రూ. 7100 కోట్లు టాక్స్ వసూలు అయితే గతేడాది రూ.6900 కోట్లు మాత్రమే వచ్చిందని తెలిపారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గడమే దీనికి కారణమన్నారు. బడ్జెట్ లో రూ.8,000 కోట్లు అంచనా వేశారు.. ప్రజల కొనుగోలు శక్తి తగ్గడంతో ఇదేలా సాధ్యం అవుతుందని ప్రశ్నించారు.అసెంబ్లీలో చెబుతున్న మాటలకు విరుద్ధంగా అన్ని పన్నుల పెంచారని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో రవాణా శాఖలో టాక్స్ లు రద్దు చేసినట్లు చెప్పారు. దీనివల్ల పేదలకు సాయం చేశామన్నారు. పేదలపై ప్రభుత్వం వేస్తున్న ఈ పన్నుల భారాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. సీ ఎం రేవంత్ రెడ్డి తుగ్లక్ చర్యల వల్ల ప్రజలు ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పన్నులు తొలగిస్తే.. గ్రేస్ ప్రభుత్వం పన్నులు వేస్తున్నదని.. ఇదేనా మార్పు అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పండగలు వస్తె పాపంగా మారిందన్నారు. పండగకు ముందు, తరువాత వారం రోజులు ఆర్టీసీ ఛార్జీలు రెట్టింపు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంపదను ప్రజలకు పంచుడు బందు చేసి, పెంచుడు ప్రారంభించిందని విమర్శించారు. ఇప్పటికే మద్యం ధరలను రెండు సార్లు పెంచారని తెలిపారు. ప్రతి గ్రామానికి మద్యం దుకాణాలను తెరుస్తామంటున్నారని పేర్కొన్నారు. భూముల రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. పేద ప్రజల రక్తమాంసాలు పీలుస్తారా అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి డిల్లీకి డబ్బుల సంచులు మోయడం తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

---

## 79వ స్వతంత్ర దినోత్సవం నిర్వహించిన సిద్దిపేట జిల్లా ఎన్ హెచ్ ఆర్ సి ఎన్జీవో సభ్యులు

**తెలంగాణ పేపర్. హుస్నాబాద్ 15**



79వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు 15-8-2025 సిద్దిపేట జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో అధ్యక్షులు పెందోట భూశంకరచారి ముఖ్యఅతిథిగా పాల్గొని త్రివర్ణ పతాక జెండాఎగురవేసి జాతీయ గీతం ఆలాపించి అనంతరం మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారతదేశం బ్రిటిష్ వలస పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. దాదాపు 200 సంవత్సరాల బ్రిటిష్ పాలన తర్వాత, అనేకమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా భారతదేశం స్వతంత్ర దేశంగా అవతరించింది. ఈ రోజు మనకు స్వీయ పాలన, సార్వభౌమాధికారం మరియు ప్రజాస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. ఆగస్టు 15న దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటారు జిల్లా అధ్యక్షుడు పెందోట భూశంకరచారి జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దెల రమేష్, జిల్లాఅడిషనల్ జనరల్ సెక్రెటరీ కట్కోజ్వల భూశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు పోలోజు రవీందర్, జిల్లా సోషల్ మీడియా జాల శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ సొల్లేటి ఆంజనేయులు,హుస్నాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఎదులాపురం నవీన్, కో కన్వీనర్ చిలుకూరి రాజేష్, మండల ఉపాధ్యక్షులు వేముల వెంకటరమణ, మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ సంగ ఆంజనేయులు పట్టణ ప్రధాన కార్యదర్శి అనుమాజు ఆంజనేయులు, పట్టణ మహిళ అధ్యక్షురాలు కోడూరి శ్రీదేవి,కోహెడ మండల అధ్యక్షుడు ఆరె కిశోర్, చిగురుమామిడి మండలం అధ్యక్షులు బూర్ల రాజు, అక్కన్నపేట కన్వీనర్ చొప్పరి సంపత్ , తదితరులు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు

---

## టీడీపీ కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**-జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం**

**(తెలంగాణ పత్రిక ఆగస్టు 15 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**





ఖమ్మం నగరం: ఖమ్మం జిల్లా టిడిపి కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి, వేడుకల్లో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు, స్వాతంత్ర్య సమర యోధులకు నివాళులు అర్పించారు, అనంతరం కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు, వారు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాధికారుల నుండి దాస్య విముక్తి గావించడం కోసం ఎందరో వీరాధివీరులు, మహానీయులు, తమ ప్రాణాలొడ్డి జీవితాలను అర్పించారని వారి సేవలను కోనియాడారు, అనంతరం జిల్లా నేతలు వనమా వాసు ,కేతినేని హరీష్ కొండబాల కర్ణాకర్ మందడపు సుధాకర్ , మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశంపార్టీని ముందుకు తీసుకు వెళ్ళాలని, ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు గారు ఆంధ్రాలో భేషుగ్గా పాలిస్తున్నారని, తెలంగాణలో కూడా తెలుగుదేశంపార్టీ బలోపేతం చేసే దిశగా అందరు శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెంపాటి అప్పారావు, రాజరాజేశ్వరి, మందపల్లి రజిని, మందవెంకట నారాయణ, గడిపూడి వెంకటేశ్వర్లు, పెనుగొండ ఉపేందర్, కూచిపూడి జై, మందపల్లి కోటేశ్వరరావు, నాగండ్ల లక్ష్మణ్, అశ్వినీ కుమార్, నల్లమోతు సత్యనారాయణ, మల్లెంపాటి లహరిన్ చింతనిప్పు నాగేశ్వరావు, బోయిన వెంకన్న, పద్మనాభుల నారాయణ్ రావు, కర్నాటి అశ్విని కుమార్, కామినేని శ్రీనివాసరావు, రాయల కోటేశ్వరరావు, తల్లపునేని జయరాం, కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగినది. ఖమ్మం నగర డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

---

# జాతీయ జెండా ఎగురవేసిన: ఎమ్మార్వో....!







**"తెలంగాణ పత్రిక" తుడుం జితేందర్, జిల్లా ఆర్సి, ఆగస్టు 15:**

జన్నారం పట్టణంలోని ఎమ్మార్వో ఎమ్మార్వో క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎమ్మార్వో రాజా మనోహర్ రెడ్డి శుక్రవారం జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. ఎమ్మార్వో, మాట్లాడుతూ.... ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే భారతదేశ స్వాతంత్రం అని కొనియాడారు. మహనీయుల సేవలను గుర్తు చేసుకోవాలని నేటి తరానికి పిలుపునిచ్చారు. ఈ రోజు 79వ స్వాతంత్ర దినోత్సవం జరుపుతున్నమంటే ఆనాడు పోరాట యోధుల త్యాగ ఫలితమే ఈ రోజు మనకు స్వాతంత్రం సిద్ధించింది కానీ నిజమైన భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అయిన మన భారత దేశంలో నేటికీ భారతీయులు బానిసలుగానే ఉన్నారనీ అన్నారు.. నేటి పిల్లలు ఇంటర్నెట్ సెల్ ఫోన్లకు, పబ్జి గేమ్ అంటూ బానిస అయ్యారనీ వాపోయారు. స్త్రీలు టీవీ సీరియల్ లకు బానిస ఆయ్యారు.. కొంతమంది ప్రజలు మద్యపానానికి బానిసయ్యారు. ఇలా చెప్పుకుంటూ పోతే మరెన్నో ఉన్నాయని... ఎప్పుడైతే బానిసత్వం నుండి బయటపడతామో, అమ్మాయిలపై నేటికీ మహిళా అక్రమ రవాణా, మానభంగాలు , ఆత్మహత్యలు, దౌర్జన్యాలు, దోపిడీలు జరుగుతూనే ఉన్నాయి... ఎప్పుడైతే మన భారతదేశం అభివృద్ధి చెందుతుందో , ఆనాడు మహాత్మాగాంధీ ఏం చెప్పదంటే అర్ధరాత్రి మహిళ ఒంటరిగా నిర్భయంగా రోడ్డు మీద నడుస్తూ వెళ్తుందో అప్పుడే మనకు నిజమైన భారతదేశానికి స్వాతంత్రం వచ్చినట్టు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలానికి సంబంధించిన అధికారులు, మండల నాయకులు, పత్రిక, ఎలక్ట్రానిక్, యూట్యూబ్, సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ పిడిఎఫ్ మిత్రులు, తదితరులు, పాల్గొన్నారు.

---

## ఖమ్మం నగర సాంబానీ నగర్ అడ్డ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం



**( తెలంగాణ పత్రిక ఆగస్టు 15 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

యూనియన్ మేస్త్రి మరియు వర్కర్స్ సోదరులకు 79వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు జాతీయ జెండా ఆవిష్కరణ తుపాకుల. శ్రీను యూనియన్ అధ్యక్షులు. పెరుమాళ్ళ. రవితేజ. ప్రధాన కార్యదర్శి బత్తుల. జయరాం ఉపాధ్యక్షులు. జాలది. పుల్లారావు. కోశాధికారి. మీరజాని మరియు యూనియన్ మేస్త్రి మరియు వర్కర్స్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు యూనియన్ అడ్డ దగ్గర ఘనంగా జరిగినవి.

## అజ్మీరా మదన్‌లాల్ నాయక్ గారికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు.



**సిరిసిల్ల తెలంగాణ పత్రిక ఆగష్టు 15.**

79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా జరిగిన వేడుకల్లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోనారావుపేట మండలంలోని పీఎం శ్రీ ఎంపీపీఎస్ కొనరావుపేటలో ప్రధాన ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న అజ్మీరా మదన్‌లాల్ నాయక్ గారికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం అందించారు. విద్యారంగంలో స్థిరమైన సేవలు, పిల్లల పట్ల ప్రేమ, అంకితభావంతో చేస్తున్న కృషిని గుర్తించి వారికి ఈ గౌరవం లభించింది. ఎమ్మెల్యే ఆధి శ్రీనివాస్ గారి చేతుల మీదుగా అవార్డు అందుకున్న మదన్‌లాల్ నాయక్, సభికులందరి నుంచి ఆప్యాయతాపూర్వక అభినందనలు అందుకున్నారు. పల్లె ప్రాంతంలోని తన పాఠశాలలో మదన్‌లాల్ నాయక్ గారు సుదీర్ఘ కాలంగా బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారు. పరిమిత వనరులు, సౌకర్యాలు ఉన్నా కూడా, పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంపై ఎక్కువ దృష్టి పెడుతూ, వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకుని, వారికి ప్రోత్సాహం ఇవ్వడంలో వారి విధానం ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఈ అవార్డు వారి కృషికి లభించిన ఘన సన్మానం మాత్రమే కాకుండా, ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిని కూడా ఇస్తుంది.

## ఉత్తమ ఉద్యోగిగా ప్రతిబా ప్రశంసా పత్రం అందుకున్న వీణవంక హెూంగార్డ్ ఓ ఉమాదేవి

**-శుభాకాంక్షలు తెలిపిన వీణవంక పోలీసుల బృందం..**



**వీణవంక ప్రతినిధి, ఆగస్టు 15( తెలంగాణ పత్రిక)**



వీణవంక పోలీస్ స్టేషన్లో మహిళా హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న ఓ ఉమాదేవిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి ఉత్తమ ఉద్యోగిగా, ఆమె సేవలను గుర్తించి, 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆగస్టు 15 శుక్రవారం జిల్లా స్థాయి ఉత్తమ ఉద్యోగిగా ప్రతిభ ప్రశంస పత్రం అందజేశారు. ఈ ప్రతిభా ప్రశంసా పత్రం వీణవంక పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న హెూంగార్డ్ ఉమాదేవి కి రావడం పట్ల, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి హర్షం వ్యక్తం చేస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. వీణవంక పోలీస్ సిబ్బంది, వీణవంక గ్రామస్తులు సైతం హెూంగార్డ్ ఉమాదేవిని అభినందించారు.

## క్యాంప్ ఆఫీస్,జెడ్పి ఆఫీసులో జాతీయ పతాకం ఆవిష్కరించిన కలెక్టర్

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 15**



స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పాలనాధికారి బి.సత్య ప్రసాద్ తన క్యాంప్ ఆఫీస్ తో పాటు జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి స్పెషల్ ఆఫీసర్ హెూదాలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పోలీసుల గౌరవ వందనాన్ని కలెక్టర్ స్వీకరించి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర బిఎస్ లత, జెడ్పి సిఈఓ గౌతమ్ రెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజన్



## 79వ స్వతంత్రదినోత్సవ సందర్భంగా



మందమర్రి టౌన్ ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక )

మందమర్రి, మార్కెట్ ఏరియాలోని గంప శంకరయ్య ఎదురుగా ఉన్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ జెండా జాతీయ పతాకావిష్కరణ చేసిన మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జె. రవీందర్, పట్టణ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, టీబీజీకేస్, నాయకులు, యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

-అమర వీరుల త్యాగఫలాన్ని మరువద్దు

- నాకీర్త ఓదెలు

ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక )



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు భారత కమ్యూనిస్టు పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,జాతీయ జెండాను సిపిఐ మండల కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యుడు నాకిర్త ఓదేలు జెండా ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన అందరూ మహానుభావులు వారి త్యాగఫలమే నేడు స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మల రామ్మూర్తి,సిపిఐ మండల సహాయ కార్యదర్శి గోలి మహేందర్,రైతు సంఘం మండల అధ్యక్షుడు ఇసంపల్లి శంకర్, కమలాపూర్ గ్రామ కార్యదర్శి జేరిపోతుల లచ్చయ్య మరియు మండల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్వాతంత్రం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలు మరువలేనివి

-నిజాంపేట్ డబల్ బెడ్ రూమ్ లలో జెండా ఆవిష్కరించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:



79 వ స్వాతంత్ర్యం దినోత్సవాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ డబల్ బెడ్ రూమ్ లలో ఏర్పాటు చేసిన జెండా వందన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని జెండాను ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు 2BHK వాసులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్లెక్సీ కి పాలాభిషేకం



ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 15:

మండల పరిధిలో గార్ల ఒడ్డు సొసైటీ ఆఫీస్ నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకల అనంతరం రైతులకు సేవ చేయాలని ఉద్దేశంతో కొనసాగుతున్న సొసైటీలు గతంలో ఆరు నెలలు పెంచడం జరిగిన విషయం తెలిసిందే. ఆ పదవి కాలం గురువారంతో పూర్తి అయింది. కాగా మరల రెండో దఫా సొసైటీ పాలకవర్గాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. సొసైటీలకు పదవీ కాలాన్ని పెంచుతూ ఉత్తర్వులు రావడంతో శుక్రవారం గార్ల ఒడ్డు సొసైటీ అధ్యక్షుడు, శెట్టిపల్లి వెంకటేశ్వర ఆధ్వర్యంలో సొసైటీ పాలకవర్గం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ఫ్లెక్సీ లకు పాలాభిషేకం చేసి హర్షం ప్రకటించారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో రైతులకు సేవ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలకవర్గం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, భూక్యా లాలు నాయక్., మండల రైతుబంధు మాజీ కన్వీనర్ మేడ ధర్మారావు. మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు, ప్రభావతి రెడ్డి. సొసైటీ డైరెక్టర్లు పులబాల నరసింహారావు, రేగళ్ల తిరుమలరావు, తోపాటు పలువురు డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

-79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా

-భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ప్రచార రథం ప్రారంభం

-భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి

-వ్యవస్థాపక అధ్యక్షులు

-డాక్టర్ ఎం ఎఫ్ గోపీనాథ్

-ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఏకం కావాలి

(తెలంగాణ పత్రిక ఆగస్టు 15 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఆగస్టు 15 ఖమ్మం నగరం 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎం ఎఫ్ గోపీనాథ్ ఆధ్వర్యంలో ఖమ్మం ఆర్ అండ్ గెస్ట్ హౌస్ దగ్గర జ్యోతిబాపూలే విగ్రహాల దగ్గర జ్యోతిబాపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నిలపించారు అనంతరం జాతీయ జెండా ఎగరవేసి తదనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ప్రచార రథం అంబేద్కర్ సెంటర్ కు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం భారతదేశంలో



ప్రమాదంలో పొంచి ఉన్నది ఈ పరిస్థితిలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఏకమై భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మన హక్కులు కాపాడుకోవాలని, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య గ్రంథం భారత రాజ్యాంగం మన దేశానికి ప్రాణం వంటిది ప్రజాస్వామ్యం రక్షించుకోవడం ప్రతి భారతీయుని బాధ్యత ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని పరిరక్షించడం కర్తవ్యంగా భావించాలి రాజ్యాంగాన్ని రక్షించడం అంటే మన హక్కులను మన భవిష్యత్తును మనం కాపాడుకోవడం. రాజ్యాంగం లేకపోతే ప్రజాస్వామ్యం ఉండదు హక్కులు ఉండవు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే ఎవరి ప్రయత్నాన్ని అయినా ప్రజలందరూ కలిసి అడ్డుకుందాం కులం మతం జాతి లింగ బేధాలు లేకుండా రాజ్యాంగం అందరిని సమానంగా చూస్తుంది యువతీ యువకులు రాజ్యాంగాన్ని కాపాడుతూ సామాజిక మార్పులకు న్యాయం వహించండి రాజ్యాంగం అందరికీ మార్గదర్శి అందరూ చదవాలి అర్థం చేసుకోవాలని ఆచరించాలి ఇంటింటికి రాజ్యాంగపు విలువలు చేరాలి మార్పు రాజ్యాంగంతో వస్తుంది దీన్ని ప్రతి పౌరుడు గ్రహించాలని గోపీనాథ్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటోరింగ్ విజిలెన్స్ నాయకులు గుంతేటి వీరభద్రయ్య, T PJAC చైర్మన్ విజయ్ ,LHPS నాయకులు బద్రునాయక్ , పొడకంటి రాంబాబు,దాసరి శ్రీనివాస్, చిలకబత్తిని కనకయ్య, కొరిపల్లి శ్రీనివాస్, నరేంద్ర, పెళ్ళూరి విజయకుమార్, పెరుగు వెంకటరమణా యాదవ్, దామల్ల సత్యం , గుమ్మడి కనకరాజు, దరిపల్లి వీరబాబు, తెలగమల్ల గోవిందు,కొప్పుల రామారావు, అబ్దుల్ రెహమాన్, మట్టి ప్రసాద్, దారా సంజీవరావు, తోటమల్ల వీరబాబు, కుక్కల రాములు, IOB వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేవరుప్పులలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



దేవరుప్పుల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



దేవరుప్పుల బీజేపీ ఆధ్వర్యంలో..



దేవరుప్పుల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో..



దేవరుప్పుల పోలీస్ స్టేషన్లో..



దేవరుప్పుల తహసీల్ కార్యాలయంలో..

దేవరుప్పుల, ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో ప్రజలు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా దేవరుప్పుల పోలీస్ స్టేషన్ లో ఎస్సై సృజన్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సురేష్ కుమార్, తహసిల్ కార్యాలయంలో తహసీల్దార్ ఆడేపు అండాలు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. దేవరుప్పుల పి ఎ సి ఎస్ వద్ద చైర్మన్ లింగాల రమేష్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేవరుప్పుల బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లాసుందర్రామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా విజయ డైరీ జిల్లా అధ్యక్షులు కాసారపు ధర్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బిజెపి ఆధ్వర్యంలో జాతీయ జెండాను పార్టీ మండల అధ్యక్షుడు బస్వ భాస్కర్ ఆవిష్కరించగా ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. మండల పీహెచ్సీలో డాక్టర్ రవితేజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని బాల యేసు హై స్కూల్ లో కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ లో కరస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఫోటో అండ్ వీడియోగ్రఫీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు ఇనుముల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో బి ఆర్ ఎస్ నాయకులు బస్వ మల్లేశం, కొల్లూరు సోమయ్య, చింత రవి, హనుమంతు, కోతి ప్రవీణ్, జలంధర్ రెడ్డి, ఏల సుందర్, రమేష్ రెడ్డి, కాసీం, సుధాకర్, యాదగిరి, నరసింహులు, వెంకన్న, నవీన్ నాయక్, బిక్షపతి, చింత యాదగిరి, యాకూబ్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగరాజు, భూక్య సజ్జన్, రెడ్డి రాజుల రమేష్, బోనగిరి యాకన్న, ఓడపెల్లి రవీందర్, పులిగిల్ల వెంకన్న, పిఎసిఎస్ డైరెక్టర్లు కొత్త జలంధర్ రెడ్డి, నక్క రమేష్, సీఈవో కృష్ణమూర్తి, ఫోటో అండ్ వీడియోగ్రఫీ ప్రతినిధులు నరేందర్, బానోతు వీరు నాయక్, నల్ల సతీష్, నోముల సతీష్, బండారి యాదగిరి, వెంకట్, సంతోష్, ఆలివ్, వెంకన్న, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ కుమార్, కౌన్సిల్ మెంబర్ రాజోజు నరసింహ చారి, నాయకులు ఫణి, రాజు, కొత్త సత్తిరెడ్డి, ఎడమ మాధవరెడ్డి, కాసాని సత్తయ్య, ఇల్లందుల భాస్కర్, రామగిరి గణేష్, రమేష్, రంజిత్ కుమార్, రాజ్ కుమార్, నవీన్, యాకన్న, శ్రీను,నాగరాజు, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ పరేడ్ మైదానంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

-పాల్గొన్న కలెక్టర్ సత్య ప్రసాద్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 15

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యతిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు,ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించారు. అనంతరం వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు,



సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి తిలకించి వివరాలను తెలుసుకున్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. పాఠశాలల విద్యార్థినీ,విద్యార్థులు దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు.ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి మంత్రి,జిల్లా కలెక్టర్,ఎస్పీ, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ వేడుకల్లో జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ బిఎస్ లత, స్థానిక ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా

మందమర్రి టౌన్ ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక )

మందమర్రి మున్సిపాలిటీ లోని మున్సిపాలిటీ ఆఫీస్ మరియు ఎం ఆర్ ఓ, ఆఫీస్ లో జాతీయ జెండా కార్యక్రమంలో పాలొన్ని అనంతరం 14వ వార్డు 17వ వార్డు లో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నోముల ఉపేంద్రర్ గౌడ్.మాజీ పీసీసీ సభ్యులు గుడ్ల రమేష్. పైడి మల్ల నర్సింగ్ .సొతకు సుదర్శన్.బండి శంకర్.మంద తిరుమల్ రెడ్డి .జావీద్ ఖాన్.కూకట్ల తిరుపతి యాదవ్.ఎర్ర రాజు.గడ్డం శ్రీనివాస్.రాయబారపు కిరణ్ .గణేష్.ఇసాక్.విద్యా సాగర్. రెగుల శ్రీనివాస్,.తదితరులు పాల్గొన్నారు,



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# " ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు"

**-దేశభక్తితో ఉప్పొంగిపోయిన సదాశివనగర్ మండలం.**

**ఎల్లారెడ్డి, ఆగస్టు15(తెలంగాణ పత్రిక):**

సదాశివనగర్ మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయలతో పాటు పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం దగ్గర స్పెషల్ ఆఫీసర్ సతీష్ యాదవ్ జాతీయ జెండాను ఎగరవేశారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ సత్యనారాయణ ప్రజాప్రతినిధులతో కలసి జాతీయ జెండాను ఎగురవేసి పోలీసులతో గౌరవ వందనం స్వీకరించారు. సిఐ సంతోష్ కుమార్ జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్ ముందు ఎస్సై పుష్పరాజ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర మెడికల్ ఆఫీసర్ ఆస్మా, వ్యవసాయ కార్యాలయం దగ్గర మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి,ఎంఈఓ కార్యాలయం దగ్గర మండల విద్యాధికారి యోసేఫ్,పశు వైద్యశాల దగ్గర వైద్యఅధికారి రాంరెడ్డి,ఐకేపీ కార్యాలయం ముందు ఏపీఎం శ్రీధర్,విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ఏఈ గంగాధర్,తెలంగాణ సాంఘిక డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శోభారాణి,ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్ రాజారెడ్డి,గ్రామాల్లో పంచాయతీ కార్యాలయల వద్ద పంచాయతీ కార్యదర్శులు,వివిధ రాజకీయ పార్టీల కార్యాలయం ముందు ఆయా పార్టీల అధ్యక్షులు కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాలను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....ఎందరో త్యాగధనుల కృషి ఫలితమే నేడు అనుభవిస్తున్న స్వాతంత్ర్యమన్నారు. మహనీయుల త్యాగాల ఫలితంగా దేశానికి ఆంగ్లేయుల నుండి విముక్తి లభించిందన్నారు. మహనీయుల త్యాగాలు గుర్తుంచుకుని యువత వారి బాటలో నడవాలని పిలుపునిచ్చారు.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలుఘనంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి

**-ఉత్తమ సేవలందించిన వివిధ శాఖల ఉద్యోగులకు మంత్రి ప్రశంస పత్రాలను అందజేశారు.**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు ఆగస్టు 15**

సంగారెడ్డి జిల్లాలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో శుక్ర వారం నిర్వహించిన వేడుకలు, దేశభక్తి ఉత్సాహంతో, వైభవంగా నిర్వహించారు . ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతి నివేదికను ప్రజలకు చదివి వినిపించారు వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, జిల్లా పంచాయతీ రాజ్, విద్యా శాఖ, వ్యవసాయ శాఖ ఆర్డీవో , ఆరోగ్య సంబంధిత పథకాలు, పోలీస్ శాఖ, మున్సిపల్, రెవిన్యూ శాఖల




శకటాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తమ సేవలందించిన వివిధ శాఖల ఉద్యోగులకు మంత్రి ప్రశంస పత్రాలను అందజేశారు. పోలీస్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ, మిషన్ భగీరథ, మెప్మా, పశు సంవర్ధక శాఖ, మత్స్యశాఖ ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలను మంత్రి , టీ జి ఐ ఐ సి చైర్మెన్,జిల్లా కలెక్టర్ , సందర్శించి వివరాలు తెలుసుకున్నారు ఈ



సందర్భంగా విద్యాశాఖ సంచార విజ్ఞాన ప్రయోగశాల వాహనాన్ని మంత్రి ప్రారంభించారు. అలాగే హోమ్ అఫైర్స్ విభాగం మొబైల్ ఫోరెన్సిక్స్ వ్యాన్, క్లూస్ టీమ్ వాహనాన్ని కూడా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**-బీజేపీ పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేసిన బత్తుల శంకర్ బాబు..**

**తెలంగాణ పత్రిక. 15.. హుస్నాబాద్**

ఈ రోజు హుస్నాబాద్ పట్టణంలోని బీజేపీ హుస్నాబాద్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతం అలపించి, భారత మాతకు జై నినాదాలతో ఉత్సాహంగా సాగాయి. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి, ఆనందంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి గౌ.శ్రీ. నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశం 3 వ ఆర్థిక శక్తిగా ఎదుగోతుందని, ప్రపంచ స్థాయిలో భారత్ మన్ననలు పొందుతుందని చెప్పారు. దేశంలో దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న 25 కోట్ల మందిని పేదరికం నుంచి అభివృద్ధి బాటలోకి తీసుకోవచ్చింది మోదీ ప్రభుత్వం అని, సుపరిపాలన అందిస్తూ, ప్రపంచ స్థాయిలో భారత్ ప్రగతిని పెంచుతున్నారని తెలిపారు. కిసాన్



సమ్మాన్ నిధి ద్వారా ఏడాదికి 6 వేల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేస్తుందని చెప్పారు. ప్రతి పేదవాడికి 6 కిలోల బియ్యం అందజేస్తున్న ఘనత నరేంద్ర మోదీ గారదని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 4 కోట్లు పైగా పేదవారికి స్వంత ఇండ్లు నిర్మించారని తెలిపారు. పట్టణీకరణ వేగంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో, పట్టణాలకు కేంద్ర గ్రాంట్స్ ద్వారా నిధులు అందజేస్తూ, పట్టణాల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అనేక సంక్షేమ పథకాలు అందజేస్తూ, పేదవారి అభ్యున్నతికి కృషి చేస్తుంది మోదీ ప్రభుత్వం తెలిపారు. హుస్నాబాద్ పట్టణ ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల నాగార్జున్, కాదాసు దీపికా,



ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డెపల్లి లక్ష్మయ్య, బొప్పిశెట్టి సాయిరామ్, బీజేపీ సీనియర్ నాయకులు బొనగిరి రవి, పూదరి వెంకటేష్, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్,కాదాసు నర్సయ్య, పోలోజు రవీందర్, అశాడపు శ్రీనివాస్,నారోజు నరేష్, పోగుల గణేష్,మహిళా నాయకురాలు లకావత్ శారద, సుదగోని చిన్మాయి, జక్కన్నపల్లి ప్రియాంక, కీర్తన, టౌన్ కార్యవర్గ సభ్యులు దాసారి బాలకృష్ణ, చీకట్ల మహేష్,చిలుపూరి రాజేష్,బీసా శ్రీకాంత్, ఓం ప్రకాష్ చారీ, గోళ్లపల్లి అరుణ్ కుమార్, బూత్ అధ్యక్షులు వరికోలు నాగరాజు, మోర రమేష్, నాయకులు లావుడ్య వీరా నాయక్, వొద్దిరాల అశోక్, భూక్యా నవీన్ నాయక్, సత్యం, పోలోజు బిక్షపతి, నాయకులు, పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలుఘనంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి

**-ఉత్తమ సేవలందించిన వివిధ శాఖల ఉద్యోగులకు మంత్రి ప్రశంస పత్రాలను అందజేశారు.**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి టి .మాణిక్యం.ఆగస్టు 15**

సంగారెడ్డి జిల్లాలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో శుక్ర వారం నిర్వహించిన వేడుకలు, దేశభక్తి ఉత్సాహంతో, వైభవంగా నిర్వహించారు . ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రగతి నివేదికను ప్రజలకు చదివి వినిపించారు వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, జిల్లా పంచాయతీ రాజ్, విద్యా శాఖ, వ్యవసాయ శాఖ ఆర్డీవో , ఆరోగ్య సంబంధిత పథకాలు, పోలీస్ శాఖ, మున్సిపల్, రెవిన్యూ శాఖల శకటాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తమ సేవలందించిన వివిధ శాఖల



ఉద్యోగులకు మంత్రి ప్రశంస పత్రాలను అందజేశారు. పోలీస్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ, మిషన్ భగీరథ, మెప్మా, పశు సంవర్ధక శాఖ, మత్స్యశాఖ ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలను మంత్రి , టీ జి ఐ ఐ సి చైర్మెన్,జిల్లా కలెక్టర్ , సందర్శించి వివరాలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా విద్యాశాఖ సంచార విజ్ఞాన ప్రయోగశాల వాహనాన్ని మంత్రి ప్రారంభించారు. అలాగే హోమ్




అఫైర్స్ విభాగం మొబైల్ ఫోరెన్సిక్స్ వ్యాన్, క్లూస్ టీమ్ వాహనాన్ని కూడా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**సదాశివపేట, ఆగస్టు 15, (తెలంగాణ పత్రిక)**

సదాశివపేటలోని మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. కమిషనర్ ఉమాదేవి జెండా ఆవిష్కరించి సదాశివపేట ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రజలు కూడా తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## మేదరి సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 15**

పట్టణ మేదరి సంఘం ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుల సంఘం పెద్దలు మాట్లాడుతూ ఈరోజు మనం స్వేచ్ఛగా ఉన్నామంటే ఎందరో మహనీయుల త్యాగాల ఫలితం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 15:**

మండల పరిధి లో ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి తహసిల్దార్ కార్యాలయం నందు ఎమ్మార్వో సి హెచ్ శేషగిరిరావు గారు జాతీయ జెండా ను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు మరియు ఎంపీడీవో ఆఫీస్ నందు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఎంపీడీవో జీ వీ ఎస్ నారాయణ గారు జాతీయ జెండాను ఆవిష్కరించి మరియు జాతీయ గీతం ఆలపించారు తర్వాత మిఠాయిలు పంచి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.ద

## ఎమ్మార్వో ఆఫీస్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సదాశివపేట, ఆగస్టు 15,( తెలంగాణ పత్రిక)**

సదాశివపేట లోని ఎమ్మార్వో ఆఫీస్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఎమ్మార్వో సరస్వతి జెండా ఆవిష్కరించి అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సదాశివపేట, ఆగస్టు 15, ( తెలంగాణ పత్రిక)**

సదాశివపేట పట్టణ పోలీస్ స్టేషన్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సిఐ వెంకటేష్ జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉంటామని ప్రజల శ్రేయస్సు, భద్రత తమకు ముఖ్యమని తెలిపారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**తెలంగాణ పత్రిక చొప్పదండి నియోజకవర్గం :**
కరీంనగర్ జిల్లా కేంద్రలోని గంగాధర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్ పి. సదాశివ రామ కృష్ణ జాతీయ జెండా ఎగుర వేశారు. ఈ సందర్బంగా ఇంచార్జి సబ్ రిజిస్ట్రార్ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరుల త్యాగాలను మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పేర్కొన్నారు. యువత దేశాభివృద్ధిలో స్ఫూర్తిదాయక పాత్ర పోషించాలని అని అన్నారు. తదుపరి విద్యార్థులకి నోట్ బుక్స్ పెనులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది మరియు దస్తావేజు లేఖరులు పాల్గొన్నారు.

## అహింహ మార్గం ద్వారానే స్వాతంత్రం సాధ్యమైంది

**-గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ బిజెపి నాయకులు రావుల శేషగిరి**



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ పరిధిలో మహాదేవపురం ఫేస్ 2, దేవేందర్ నగర్ డబల్ బెడ్ రూమ్, సాబేర్ నగర్ జిన్నారం కాలనీ, కైసర్ నగర్ పరిధిలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరించిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం సాధనలో అనేక మంది మహానుభావులు తమ ప్రాణాలను అర్పించి, వ్యక్తిగత స్వార్థాలను త్యజించి, దేశమాత గౌరవం కోసం పోరాడారన్నారు. బ్రిటిష్ దమనకాండకు ఎదురొడ్డి, ఆత్మనిబ్బరంతో స్వాతంత్ర్య దీపం వెలిగించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంస్టామర్ట్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ టౌన్, రాపాక శంకర్, ఆగస్టు15(తెలంగాణ పత్రిక)**
కరీంనగర్ ఇంస్టామర్ట్ లో 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం రోజున జెండా ను ఎగురావేశారు.స్టోర్ మేనేజర్ దిలీప్ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎఫ్ సి కుమార్,మల్లేష్ ముదిరాజ్, ముచ్చే ప్రేమ్ కుమార్, గాదం రాజ్ కుమార్, కాసు కృష్ణ యాదవ్,ఇంస్టామర్ట్ రైడర్స్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**-బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి.**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:**



79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు కాలనీలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి బీరప్ప నగర్, ఆయోధ్యా నగర్, రాఘవేంద్ర కాలనీ, మయూరా అపార్ట్మెంట్ (గాయత్రి నగర్), ఫస్ట్ ఎవెన్యూ కాలనీ, వెంకన్న హిల్స్, శ్రీరామ్ నగర్ కాలనీ (గాయత్రి నగర్), కుత్బుల్లాపూర్ గ్రామం, జీడిమెట్ల గ్రామం, వేణుగోపాల స్వామి హై స్కూల్ ప్రశాంత్ నగర్, శ్రీని ఎంక్లేవ్, శ్రీనివాస్ నగర్,స్కోలా కిడ్స్ ది డిజిటల్ ప్రీ స్కూల్,భగత్ సింగ్ నగర్, ఎం.ఎన్. రెడ్డి నగర్, నియో స్కాలర్స్ ప్రీ స్కూల్ గోదావరి హెూమ్స్, ఎం.ఎన్ రెడ్డి నగర్, హనుమాన్ టెంపుల్ ల లో ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది త్యాగాలు దేశానికి స్వేచ్ఛను మాత్రమే కాక, భవిష్యత్తు తరాలకు స్వాభిమానాన్ని, స్వేచ్ఛా విలువను అందించాయన్నారు. అలాంటి మహానుభావుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుని కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా భవన్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**-పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 15 ఆనాడు దేశ స్వాతంత్రం కొరకు ఎందరో మహానుభావులు వారి ప్రాణాలు త్యాగం చేసి సాధించుకున్న భారతావని ఇంత పటిష్టంగా సమగ్రతగా ప్రపంచ దేశాల్లో కెల్లా అగ్రదేశంగా ముందుకు వెళుతుంది అంటే దానికి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అందించినటువంటి రాజ్యాంగమే అని చెప్పక తప్పదు.ఈనాటికి ప్రపంచ దేశాలలో ప్రజా స్వామ్య పరంగా కానీ రాజ్యాంగ పరంగా కానీ భారత దేశం అగ్రగామిగా నిలుస్తున్నందుకు యావత్ భారత సమాజాన్ని అభినందించక తప్పదు. భారతదేశంపై పొరుగు దేశాలు ఎన్ని కుట్రలు పన్నిన కానీ భారతదేశ సమగ్రంగా నిలబడడంతో పాటు రాజకీయాలకు అతీతంగా పహల్గాం ఉగ్రవాద దాడి సందర్భంగా ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ రాజకీయాలకు అతీతంగా భారత ప్రభుత్వం చేపట్టే ప్రతి సైనిక చర్యను సమర్థించే విధంగా ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్ ఉగ్రవాదులను అణచివేయబడే విధంగా ముందుకు పోవడానికి ఆత్మస్థైర్యాన్ని నింపడం లోపల ముందు నిలిచినందుకు రాహుల్ గాంధీని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.ఆనాడు ఇందిరా గాంధీ ఇటువంటి పరిస్థితులలో పాకిస్తాన్ మళ్లీ తిరిగి తల ఎత్తకుండా రెండు ముక్కలుగా చేయడం బంగ్లాదేశ్ ను ఏర్పాటు చేయడంతో పాటు ఈ రోజుకు భారతదేశం ప్రతిస్టాత్మకంగా ఉంది ఆపరేషన్ సింధూర్ కేవలం పహల్గాం మట్టుపెట్టే వరకే పరిమితం కాకుండా పాకిస్తాన్ మళ్లీ భారతదేశం వైపు కన్నెత్తి చూడకుండా అణచి వేయాల్సిన బాధ్యత భారత ప్రభుత్వంపై ఉన్నది ఆ దిశగా ఆపరేషన్ సింధూర్ కొనసాగింపు చెయ్యాలని ఉగ్రవాదం, ప్రజాస్వామ్యానికి తీరని ముప్పు ఉగ్రవాదాన్ని అణచివేయడం కొరకు మనం అందరం సంసిద్ధంగా ఉండాలి.భారతదేశ సార్వభౌమాధికారాన్ని కొనసాగింపు చేయడం లోపల ఏ ఇతర దేశస్తుల జోక్యాన్ని మనం సహించేది లేదు.ఎంత అగ్ర దేశం అయిన భారత సార్వభౌమాధికారాన్ని మించింది మనకి ఏమీ లేదు ఆ దిశగా భారత ప్రభుత్వం ముందుకు పోవాలి.దేశ సమగ్రతతో పాటుగా సామాజిక న్యాయం కూడా ప్రధానం.సామాజిక న్యాయం కల్పన లో భాగంగా ఫెడరల్ సిస్టంలో భాగంగా రాష్ట్రాలకు ఉండే స్వయం ప్రతిపత్తి. రాష్ట్రాలలో ఉండే సామాజిక వెనుకబాటుతనాన్ని రూపుమాపే విధంగా వారికి ప్రభుత్వ పరంగా ప్రోత్సాహం అందింపచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల అమలుకు భారత ప్రభుత్వం సహకరించాల్సిన ఆవశ్యకత ఉంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగ పరంగా దళితులకు గిరిజనులకు జనాభా ప్రాతిపదికన రాజ్యాంగ ఫలాలు కల్పింప చేయడం జరుగుతుందో సామాజిక వెనుకబాటుతనానికి వెనకబడ్డ వర్గాలకు కూడా రాజ్యాధికారం కల్పనలలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పింపచేయాలనే విధంగా ఉద్యోగాలలో కూడా సామాజిక వెనుకబాటుతనానికి గురవుతున్న బిసి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పనకై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని భారత ప్రభుత్వం గౌరవించి అనుమతుల మంజూరి చేయాలని 9 వ షెడ్యూల్ లో చేర్చి రాజ్యాంగపరంగా రక్షణ కల్పించాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఈరోజు జగిత్యాల జిల్లా కేంద్రం తెలంగాణ రాష్ట్రంలోనే ఆగ్రగామిగా నిలిచేవిధంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ముఖ్యంగా మన ప్రాంత వాస్తవ్యులు మన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శాసన సభ్యులుగా ఎంపిక కావడంతోనే ఈ ప్రాంత సమగ్రత అభివృద్ధి కొరకు పాటుపడడం తెలంగాణ ప్రభుత్వం వారికి మంత్రిగా కూడా బాధ్యతలు అప్పజెప్పడం హర్షించదగ్గ విషయం.వారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా రాష్ట్రంలో వారు నిర్వహిస్తున్న శాఖ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల ఈ నాలుగు శాఖలు ప్రధానం అయినటువంటివి సమాజంలో అత్యధికంగా ప్రభుత్వ సంక్షేమాలకు అర్హత ఎవరు కలిగి ఉంటారు అంటే దళితులు గిరిజనులు వికలాంగులు మైనార్టీ అల్ప సంఖ్య వర్గాలు అని చెప్పక తప్పదు.అభివృద్ధిలో పాటుపడే అవకాశం తెలంగాణ ప్రభుత్వం మన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ కి కల్పింపచేయడం మనందరికీ గౌరవ కారణంగా భావిస్తున్న వారు రాబోయే మూడు సంవత్సరాలు కాలంలో జగిత్యాల జిల్లాను అభివృద్ధి పథంలో సంక్షేమ కార్యక్రమాల అమలులో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలవాలని అన్నారు.

# అన్నపురెడ్డిపల్లి ప్రభుత్వ హాస్టల్లను సందర్శించిన ఎమ్మెల్యే జారె

**(తెలంగాణ పత్రిక ఆగస్టు 15 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**





అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఉమెన్స్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల మరియు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను సందర్శించారు ఈ సందర్శనలో విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి దేశభక్తి స్ఫూర్తితో చదువులో మరింత రాణించాలని ప్రోత్సహించారు అనంతరం విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే ఆహార నాణ్యత శుభ్రత విషయంలో సిబ్బందికి మరియు ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు మన పిల్లలు ఆరోగ్యంగా ఉంటూ మంచి చదువు నేర్చుకోవాలి అంటే పాఠశాల వాతావరణం శుభ్రంగా ఉండాలన్నారు విద్యార్థులకు పోషకాహారం అందించాలని పేర్కొన్నారు ఈ సందర్భంగా సిబ్బంది ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల చదువులు హాస్టల్ సదుపాయాల మరింత మెరుగుదల కోసం అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాల మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**-ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో మువ్వన్నెల జెండా ఆవిష్కరణలు**

**కొడిమ్యాల, ఆగస్టు 15 ( తెలంగాణ పత్రిక).**



కొడిమ్యాల మండల వ్యాప్తంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆగస్టు 15 శుక్రవారం పరిసర గ్రామాలలో కన్నుల పండుగ వలే జరుపుకున్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మేజర్ గ్రామపంచాయతీ కొడిమ్యాల కార్యాలయంలో ఎంపీడీవో స్వరూప. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ కిరణ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో స్వరూప,మండల సమాఖ్య కార్యాలయం అధికారి.వ్యవసాయ విస్తరణ కార్యాలయం అధికారి పర్ల పెల్లి జ్యోతి.ఎంఈఓ కార్యాలయంలో మండల విద్యాధికారి.శ్రీనివాస్,పోలీస్ కార్యాలయంలో ఎస్సై సందీప్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ కొంక వేణు. జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ లావణ్య మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్..... ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగరవేశారు.అంగన్వాడీ కేంద్రాలలో టీచర్లు జాతీయ జెండాను ఎగరవేయగా, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిఎగరవేసి జెండా వందనం చేస్తూ,జనగణమనను ఆలపిస్తూ, స్వీట్లు పంచుతూ దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం జాతీయ గీతం ఆలపించిన విద్యార్థులకు ఎంపీడీవో, ఎమ్మార్వో,ఎస్సై వివిధ కుల సంఘాల పెద్దలు చేతుల మీదుగా బుక్కులు, పెన్నులు అందజేశారు.ఈ కార్యక్రమాలలో రెవెన్యూ సిబ్బంది, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు వివిధ వేషధారణలో దేశభక్తి నినాదాలు చేసుకుంటూ నాట్యం ప్రదర్శిస్తూ దేశ భక్తిని చాటారు.సమస్త మండలంలో స్వాతంత్ర్య దినోత్సవం ప్రశాంతంగా,అత్యంత గౌరవంగా నిర్వహించబడింది.

# లక్ష్మణ చందా మండలంలో ఘనంగా జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నిర్మల్ జిల్లా:- ప్రతినిధి ఆగస్టు 15 తెలంగాణ పత్రిక**

లక్ష్మణ చందా మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలలో, తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పిఎసిఎస్ కార్యాలయం, ప్రెస్క్లబ్ కార్యాలయం, లైబ్రరీ కార్యాలయం, అంబేద్కర్ దగ్గర, తదితర అన్ని కుల సంఘ భవనాల దగ్గర అన్నిచోట్ల అధికారులతో, ప్రజా ప్రతినిధులతో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి ఇందులో పాల్గొన్న అధికారులు, ఉపాధ్యాయులు, తాసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్, ఆర్ఐ ఇతర రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మండల నాయకులు ఈటెల శ్రీనివాస్, ఓసా రాజేశ్వర్, సుంకరి సురేష్, ఓడ్నాల రాజేశ్వర్, గాండ్ల చిన్నయ్య, గోలి గంగాధర్, సమ్మెట రవి, బీర్కుల నర్సయ్య, సిర్ర లింగన్న, బీర్కాల సురేష్ తదితరులు పాల్గొని ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిపారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# రెవెన్యూ సమస్యల పరిష్కరించేందుకు ముందుంటా

**-జర్నలిజం ముసుగులో కొందరు ,రాజకీయం ముసుగులో మరికొందరు తనపై తప్పుడు ఆరోపణలు**

**-తాసిల్దార్ బాల లక్ష్మి ఆవేదన**



వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,15 (తెలంగాణ పత్రిక):

తాను అట్టడుగు స్థాయి నుంచి వచ్చికష్టపడి చదువు కొని రెవెన్యూ శాఖలో ప్రభుత్వ ఉద్యోగం పొంది తాసిల్దారుగా పనిచేస్తుండగా వెల్దుర్తి మండలం లో కొందరు జర్నలిస్టుల ముసుగులో మరికొందరు రాజకీయం ముసుగులో తనను అవినీతికి పాల్పడుతున్నానన తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఎలాంటి తప్పులు చేయలేదని వెల్దుర్తి తాసిల్దార్ బాల లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు రెండు నెలల కాలంలోనే తనపై తాను అంటే గిట్టని వారు రెవెన్యూ శాఖలో చేయరాని పనులను చేయాలని ఒత్తిడి తెస్తే సాసే మీరా అనడంతోనే తనపై పనికట్టుకొని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆమె అన్నారు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల కు అవసరపడే ఇసుక ను అధికార పార్టీ నాయకుల సూచన మేరకే లబ్ధిదారుల అనుమతి పత్రాలతో ఇసుకను ఇస్తున్నామని అన్నారు తాను బాధ్యత రైతంగా పనిచేస్తున్నానని కొందరు జర్నలిస్టులు రాజకీయ నాయకులు తనకు డబ్బులు ఇవ్వాలని తన పేరు రైతుల వద్ద డబ్బులు దండుకొని తన పేరును వాడుకుంటున్నారని తానుఏ లాంటి తప్పులు చేయలేదని తాసిల్దార్ అన్నారు. చిన్న శంకరంపేట్ మండలం ధర్పల్లి వద్ద దొరికిన ఇసుక ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకొని తనకు అప్పగిస్తే జరిమానాలు విధించానే తప్ప పక్క మండలం జరిగిన ఇసుక తరలింపులో తనకు ఎలాంటి సంబంధం లేదని తాసిల్దార్ అన్నారు

# స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలలో జెండా ఆవిష్కరించిన మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, కాసాని సుధాకర్, పెద్ది రెడ్డి సుజాత, బాలాజీ నాయక్, రవి కిరణ్, ముఖ్యఅతిథులుగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 15న జాతీయ జెండా ఎగురవేసి, స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరులకు నివాళులు అర్పించడం గర్వకారణం అన్నారు. భారత స్వాతంత్ర పోరాటం ఒక అలుపెరగని పోరాటం చేసిన ఎందరో అమర వీరుల ప్రాణ త్యాగాలకు ప్రతీక అని అన్నారు. ఎందరో యోధులు వారి ప్రాణాలు పణంగా పెట్టి స్వాతంత్రాన్ని సాధించారని గుర్తుచేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మన దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలని అన్నారు. ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- ప్రభుత్వ కార్యాలయాల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా**







నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక):

లోకేశ్వరం మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో మరియు ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సర్ఫరాజ్ నవాజ్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సోలేమాన్ రాజ్, పోలీస్ స్టేషన్లో ఎస్సై అశోక్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం ఆనాడు పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల పోరాట స్ఫూర్తిని వారు కొనియాడారు. అనంతరం కార్యాలయాల్లో స్వీట్లు పంచి ఒకరినొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది, పోలీసులు, మండల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**-పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణ రావు**





పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు15 ( తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోనిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రోజున 79వ స్వాతంత్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాని స్థానిక ఎమ్మెల్యేచింతకుంట విజయరమణ రావు ఆవిష్కరణ చేసి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీచేశారు అనంతరం. పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అతిథి శ్రీ. మహమ్మద్ ఒబేదుల్లా కొత్వాల్ సాహెబ్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని పలువురు జిల్లా అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. పెద్దపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, వ్యవసాయ మార్కెట్ అలాగే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిచీకురాయి కూడలి వద్ద, కామన్ జెండా చౌరస్తా మసీదు,బస్ స్టాండ్ సమీపంలోని వ్యాన్ అసోసియేషన్, రైల్వే స్టేషన్ హామీల వద్ద పలు ప్రాంతాల్లో జాతీయ జెండాఎమ్మెల్యే ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, ఆర్డీవో, పలువురు తహసీల్దార్లు, జిల్లా అధికారులు, పోలీస్ యంత్రాంగం జిల్లా గ్రంధాలయంచైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర చరిత్రలో తొలిసారి మానసిక వికలాంగుల ప్రదర్శన

**-ఇందూరు స్వాతంత్ర్య వేడుకల్లో అద్భుత ఘట్టం ఆవిష్కృతం**





నిజామాబాద్ బ్యూరో, ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక)

స్వాతంత్ర్య దినోత్సవం వేళ నిజామాబాద్ లో అద్భుత ఘట్టం ఆవిష్కృతం అయ్యింది.. రాష్ట్రంలోనే తొలిసారిగా మానసిక వికలాంగులు ఇండిపెండెన్స్ డే నాడు ప్రభుత్వ కార్యక్రమంలో ప్రదర్శన ఇచ్చారు.. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 75 మంది మానసిక వికలాంగులు ఒకేసారి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా అద్భుతంగా నృత్యం చేసి ప్రతిభ కనబరిచారు.. నిజామాబాద్ పరేడ్ గ్రౌండ్స్ ఇందుకు వేదికగా నిలిచింది.. జై హో.. జై హో అంటూ సాగిన పాటపై మానసిక వికలాంగులు చేసిన డ్యాన్స్ అందరినీ ఆకట్టుకుంది.. తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మానసిక వికలాంగుల ప్రదర్శన తిలకించారు.. జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, పోలీసు కమిషనర్ సాయి చైతన్యలు సైతం ప్రదర్శనను చూసి మానసిక వికలాంగులను అభినందించారు.. రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య, అందుల పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరిలు కార్యక్రమంలో పాల్గొన్నారు.. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ చేతుల మీదుగా ప్రదర్శనకు గానూ సిద్ధయ్య జ్యోతిలు ప్రశంసా పత్రం మెమోంటో అందుకున్నారు.. వాస్తవానికి వారు అందరిలాంటి వారు కాదు... మానసిక వికలాంగులు... సమాజంలో చిన్న చూపునకు వివక్షకు గురవుతున్న వారు.. అయినా స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో అనేక నైపుణ్యాలు పొందుతున్నారు.. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా స్నేహ సొసైటీ ద్వారా వారి నృత్య కళా నైపుణ్యం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించే అవకాశం వచ్చింది.. జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఈ అవకాశం ఇప్పించి అరుదైన గౌరవం సొంతం చేసుకున్నారు.. కలెక్టర్ ప్రత్యేక చొరవతో మానసిక వికలాంగులు ప్రతిభను చూపించినందుకు స్నేహ సొసైటీ తరఫున సిద్ధయ్య జ్యోతిలు ఆనందం వ్యక్తం చేశారు...

# 79 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రముఖ రియల్ ఎస్టేట్ నాయబ్ గ్రూప్స్ జాతీయ జెండాను ఆవిష్కరించారు



సదాశివపేట, ఆగస్టు 15, (తెలంగాణ పత్రిక )

సదాశివపేట పట్టణంలోని నాయక్ డెవలపర్స్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంపెనీ సీఎండీ డాక్టర్ ఎండి వాజిద్, మరియు కంపెనీ డైరెక్టర్ మరియు టీం సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే ధనరాజ్ గౌడ్ , మతిన్, సలీం, యూసుఫ్ , అంజయ్య, రాజు, ఇలియాజ్, ఖదీర్, హరీష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరుప్పుల ఎస్సై సృజన్ కుమార్ కి ఉత్తమ అవార్డు



దేవరుప్పుల, ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పులలోఎస్సైగా పనిచేస్తున్న ఊర సృజన్ కుమార్ (2024-25)ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష, జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు ఎస్సైని అభినందించారు. అదేవిధంగా స్థానిక పోలీసు సిబ్బందితోపాటు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీల నాయకులు, పలు గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ఎస్సై సృజన్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఆగస్టు, 15)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామ శ్రీ రేణుక మాత గౌడ సంఘం నూతన కార్యవర్గం శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసుకొని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగుల ప్రశాంత్ గౌడ్, ఉపాధ్యక్షులు నేరెళ్ల అనిల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఉయ్యాల తిరుపతి గౌడ్, కోశాధికారి ఉయ్యాల బాలాజీ గౌడ్, కార్యదర్శి జాగిరి లక్ష్మీపతి గౌడ్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకున్నందుకు ప్రతి సభ్యునికి కుల బాంధవులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, మాజీ అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆద్య హాస్పిటల్ డాక్టర్ల బృందంతో ఉచిత వైద్య శిబిరం పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



సదాశివపేట,ఆగస్టు 15, (తెలంగాణ పత్రిక )

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం చేనేత సహకార సంఘంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషం,శ్రీ ఆద్య డాక్టర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ ఆద్య హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరీష్ మాట్లాడుతూ మొదటి క్యాంపు పెట్టినందుకు చాలా సంతోషం గా ఉంది అన్నారు. షుగరు,బిపి, టెస్టులు ఉచితంగా చేశారు. ఇతర టెస్టులు శ్రీ ఆధ్య హాస్పిటల్ లో 50% డిస్కౌంట్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, శివరాజ్ పాటిల్, మల్లన్న, డాకుర్ అశోక్ గౌడ్, ఆకుల శివకుమార్, శ్రీ ఆద్య హాస్పిటల్ బృందం డాక్టర్ హరీష్, భరత్, అభినవ రెడ్డి, ప్రవీణ్ కుమార్, రవీంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక



# వాడవాడలా జెండా పండుగ



కొడకండ్ల ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో ప్రజలు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా పోలీస్ స్టేషన్ లో ఎస్సై చింతా రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత మండలప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నాగశేషాద్రి సూరి, తహసిల్ కార్యాలయంలో తహసీల్దార్ కోల చంద్రమోహన్, ఎస్టీవో కార్యాలయంలో ఇంచార్జీ ఎస్టీవో గాజుల రాములు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు సింధె రామోజీ జాతీయపతాకాన్ని ఆవిష్కరించగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా స్థానిక కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. బిజెపి ఆధ్వర్యంలో జాతీయ జెండాను పార్టీ మండల అధ్యక్షుడు ఉపేందర్ ఆవిష్కరించగా ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకుడు సుంకయనేని కోటేశ్వరరావు హాజరయ్యారు. మండల పీహెచ్సీలో డాక్టర్ హరికృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

## ఆర్టీసీ డిపోలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుక

**జెండా ఆవిష్కరణ చేసిన డిపో మేనేజర్**



నర్సంపేట ఆగస్టు 15 తెలంగాణపత్రిక

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో యందు 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ చేసిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ . ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎంతో మంది త్యాగధనుల ఫలితంగా స్వాతంత్రం వచ్చిందని ఆందరూ ఉద్యోగులు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించి రాఖీ సందర్భంగా డిపో ఆధాయానికి కృషి చేసారని కొనియాడారు. అనంతరం ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిపో సూపరెండెంట్ రంజిత్ , సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి టీం, గ్యారేజ్ స్టాఫ్, ఆఫీస్ స్టాఫ్, సూపర్ వైజర్ లు డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూ పంపిణీ చేసిన ఏఎంసీ మాజీ డైరెక్టర్




దేవరుప్పుల, ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక):

మండలంలోని చిన్నమదూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు శుక్రవారం కొడకండ్ల ఏఎంసీ మాజీ డైరెక్టర్ మైదం జోగేశ్వర్ ఉచితంగా షూ పంపిణీ చేశారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని 150 మంది విద్యార్థులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని, మంచి ర్యాంకులు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు తెచ్చి పెట్టాలన్నారు. జోగేశ్వర్ ను ఎంఈఓ కళావతి తోపాటు ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జెండా ఆవిష్కరణ

సంగారెడ్డి ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం.



సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ నాయకుల త్యాగాల ఫలితంగానే స్వాతంత్రం లభించిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జెండా పండుగను ప్రతి గ్రామంలోనూ అందరూ నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు. మండలాల్లో అన్ని పార్టీ ఆఫీసులలో జెండాలు ఎగురుతాయని ఇలాంటప్పుడు మనకు స్వతంత్రం లభించిన త్యాగాల ఫలితంగానే మనము ఇలాంటి జెండా పండుగను జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి నరసింహులు, ఇతర నాయకులు అందరూ టిఆర్ఎస్ నాయకులందరూ పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన







**-1,51,507 మంది రైతుల ఖాతాలో 161 కోట్ల 02 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమ**

**-మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా జిల్లా మహిళలకు 155 కోట్ల 80 లక్షలు ఆదా**

**-అర్హులందరికీ గృహ జ్యోతి, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ పథకాల అమలు**

**-పెద్దపల్లి జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి**

**-ఎస్సారెస్పీ ఆయకట్టు స్థిరీకరణ కోసం పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డిపిఆర్ తయారీకి కృషి**

**-ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి**

**-పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లతో పలు అభివృద్ధి పనులు**

**-అమృత 2.0 క్రింద 293 కోట్లతో, ఎస్.టి.పి, పైప్ లైన్ నిర్మాణానికి చర్యలు**

**-స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గోన్న రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్**

పెద్దపల్లి ,ప్రతినిధి ఆగస్టు 15(తెలంగాణ పత్రిక )

ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. శుక్రవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి ,జాతీయ పతాకావిష్కరణ చేసారు.అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు.మహాలక్ష్మి పథకం కింద మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీని ద్వారా మన జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 155 కోట్ల 80 లక్షల రూపాయలను ఆదా అయ్యాయని పేర్కొన్నారు. మహిళల పై భారం పడకుండా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీ పై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తుందని, మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు లక్షా 18 వేల 397 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను సబ్సీడి పై సరఫరా చేసి సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో 14 కోట్ల 3 లక్షల రూపాయలు సబ్సీడీ సోమ్ము జమ చేశామని మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పేర్కొన్నారు.గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుందని, మన జిల్లాలో విద్యుత్ పంపిణీ సంస్థలకు 85 కోట్ల 24 లక్షల రూపాయలను గృహ జ్యోతి క్రింద చెల్లించి 1,31,966 కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని పేద ప్రజల సోంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని, మన జిల్లాలో మొదటి విడత కింద ఇప్పటి వరకు 6244 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి 19 కోట్ల 52 లక్షల రూపాయలను నిర్మాణాలు జరుపుకుంటున్న లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేశామని. 70 ఏళ్ళుగా పి.డి.ఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తుందని, అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందన్నారు. పేదల ఆత్మగౌరవానికి మరో ప్రతీక రేషన్ కార్డు లను అర్హులైన పేద కుటుంబాల అందరికీ పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి చేశామనిరైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి వానాకాలం పంటకు పెద్దపల్లి జిల్లాలో 1,51,507 మంది రైతుల ఖాతాలో 161 కోట్ల 2 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని ఆయన అన్నారు. యాసంగి సీజన్ లో 62 వేల 621 మంది రైతుల వద్ద నుండి రూ.926 కోట్ల విలువ గల 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటల లోగా చెల్లింపులు చేసామని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంటను 3158 ఎకరాలలో సాగు చేస్తున్న రైతులకు 4 కోట్ల 70 లక్షల సబ్సిడీ అందించామన్నారు. కాకతీయ కాలువ క్రింద ఉన్న 2 లక్షల 30 వేల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల కొత్త ఆయకట్టు సాగు నీరు అందించేందుకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ను 3 నుంచి 5 టిఎంసీల సామర్థ్యంతో నిర్మాణానికి డిపిఆర్ తయారు కోసం కోటి 10 లక్షల రూపాయల మంజూరు చేసామన్నారు. 13 వేల 396 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే రామగుండం ఎత్తిపోతల పథకం పెండింగ్ పండ్లు యుద్ధ ప్రాతిపదికను పూర్తిచేసే నీటి పారుదల శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించామనికూనారం ఆర్.ఓ.బిను 119 కోట్లతో నిర్మిస్తున్నామని, గోదావరిఖని జనరల్ ఆసుపత్రి 160 కోట్లతో నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఉపాధి హామీ పనులకు క్రింద ప్రస్తుత సంవత్సరం 44 వేల 986 కుటుంబాలకు 11 లక్షల పని దినాల ఉపాధి కల్పించి 59 కోట్ల 55 లక్షలు ఖర్చు చేశామని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మన జిల్లాలో మహిళా సంఘాల చే 27 స్టిచ్చింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టిస్తున్నామని , 4 క్యాంటీన్, మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్ లెట్ లు ఏర్పాటు చేశామని, రెండు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన వంటి వివిధ కార్యక్రమాల అమలకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంథని మండలం చిల్లపల్లి గ్రామ పంచాయతీకి ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ కేటగిరిలో దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార అవార్డు లభించిందని అన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లు ఖర్చు చేస్తూ సిసి రోడ్లు, సిసి డ్రైయిన్లు, బీ.టి రోడ్లు, స్మశాన వాటికలు ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పురపాలక భవనం, డంప్ యార్డ్ వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టామని, అమృత పథకం 2.0 క్రింద 293 కోట్ల 84 లక్షలతో ఫీవర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లు నిర్మిస్తున్నామన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి జిల్లాలో 28 వేల 550 మంది రోగులకు 68 కోట్ల 67 లక్షల రూపాయల విలువ గల క్షత్రియ చికిత్సలను ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా నిర్వహించాం. 23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నందు 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్, 26 కోట్లతో, 51 కోట్లతో పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథధి లో 50 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామన్నారు. భావితరాల మెరుగైన భవిష్యత్తుకు మంచి విద్యే పునాది. మన జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 15 కోట్ల 81 లక్షలు ఖర్చు చేసి ప్రభుత్వపాఠశాలలో అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో ఏఐ టూల్స్ , ఐ.ఎఫ్.పి ప్యానల్స్ ద్వారా విద్యార్థులకు బోధించుటకు జిల్లాలోని ఉపాధ్యాయులకు శిక్షణ అందించామని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు.561 మందికి ఉపాధి కల్పిస్తూ జిల్లాలో 39 కోట్ల పెట్టుబడితో 44 వ్యాపార యూనిట్ లకు అనుమతులు మంజూరు చేసామని, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద 12 యూనిట్ లను మంజూరు చేశామని, టీ – ఫ్రైడ్, టీ – ఐడియా క్రింద 27 సేవా రంగ, తయారీ రంగ పరిశ్రమలకు 2 కోట్ల 41 లక్షల సబ్సిడీ రిలీజ్ చేసిందన్నారు. అనంతరం ముఖ్య అతిథి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 203 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. 10వ తరగతి, ఇంటర్ లో టాపర్లు గా నిలిచిన 4 విద్యార్థులకు 10 వేల చోప్పున బహుమానం అందించారు. మెప్మా క్రింద 148 స్వయం సహాయక మహిళా సంఘాలకు 17 కోట్ల 36 లక్షల 98 వేల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ. అన్నయ్య గౌడ్, అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ, డి.వేణు, డి.సి.పి. కరుణాకర్, ఆర్.డి.ఓ. బి.గంగయ్య, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు..

# బాల నృత్య కళాకారిణికి దుబాయి వారధి సంఘం ఆర్థిక సత్కారం

రాయికల్ ఆగష్టు 15(తెలంగాణ ప్రతిక):



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని రామాజీ పేట్ గ్రామానికి చెందిన బాల నృత్య కళాకారిణి బొమ్మకంటి అంజనశ్రీ నీ గ్రామానికి చెందిన దుబాయ్ వారధి సంఘం (యు.ఏ.ఈ) సభ్యులు,గ్రామ నాయకుల సమక్షంలో ఘనంగా ఆర్థిక సత్కారం చేశారు.ఈ సందర్భంగా మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది లేదని,వికలాంగురాలైనప్పటికి అంజన శ్రీ ఆత్మస్థైర్యం కోల్పోకుండా గ్రామ,మండల, జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర,జాతీయ స్థాయిలో గ్రామ ఖ్యాతిని చాటుతున్న అంజన శ్రీ అందరికి ఆదర్శం అన్నారు.విద్యార్థులు,బాలికలు అంజన శ్రీ లాగా తాను ఎంచుకున్న కళలో రాణించి తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు.ఈ సందర్భంగా కళాకారిణి అంజన దుబాయ్ వారధి సంఘం సభ్యులు,నాయకులు కలిసి అంజన శ్రీ నీ ఘనంగా శాలువాతో సత్కరించి రూ. 10 వేలతో పాటు,జ్ఞాపిక, ప్రశంస పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్,హేమలత,గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్,మాజీ సర్పంచ్లు వాసరి రవి,దశ మందం వెంకటేశ్వర్లు,బెజ్జంకి మోహన్,మాజీ ఉప సర్పంచ్ ఆర్మూరు నరేందర్,దుబాయ్ వారధి సంఘం సభ్యులు ఆకుల సత్యం,మై విలేజ్ షో యు ట్యూబ్ ఫేం అంజిమామ,ఉపాధ్యాయులులక్ష్మీకాంతం,రమేష్,కిరణ్ ,ప్రతాప్,రమ,జ్యోతి,రామాలయ కమిటీ చైర్మన్ కోల రాజు,గ్రామ నాయకులు రాములు, తిరుపతి,వెంకటేష్,గ్రామీణ వైద్యులు బొమ్మకంటి అనిల్,యువజన సంఘాల సభ్యులు తదితరురులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ మండల అభివృద్ధి అధికారి రాయికల్ ఎంపీడీఓ

రాయికల్ ఆగష్టు 15(తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా ఉత్తమ మండల అభివృద్ధి అధికారిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా రాయికల్ మండల ఎంపిడిఓ బి.చిరంజీవి ప్రశంస పత్రం అందుకున్నారు.ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్,ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# గణపవరం లో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**-కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, శ్రీ వరవర రంగనాయక గ్రంథాలయం, గ్రామపంచాయతీ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు**

కోదాడ : ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక)

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామం నందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, శ్రీ వరవర రంగనాయక భాషా నిలయ గ్రంథాలయం, గ్రామపంచాయతీ కార్యాలయాలలో స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలవేసి జాతీయ జెండా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జాతీయ జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జె.నాగ ప్రసాద్, మరియు



గ్రంథాలయం నందు జాతీయ జెండాను ఆవిష్కరించిన గ్రంథాలయ చైర్మన్ వట్టికూటి వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్యాలయం నందు జాతీయ జెండా ఆవిష్కరించిన గ్రామ కార్యదర్శి ఎస్. జీవితారెడ్డి జాతీయ జెండా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఇర్ల సీతారామి రెడ్డి, సీనియర్ నాయకులు చిట్టా రామిరెడ్డి,పాపి శెట్టి సత్యం,ఇర్ల లక్ష్మారెడ్డి,ఇర్ల నారపరెడ్డి,సింగారెడ్డి, సుమన్ రెడ్డి,జాబిశెట్టి నాగ ప్రసాద్,బండి చిన్న కోటయ్య,కాసాని సత్యం,కొండా నరసింహారావు, కుంటిగొర్ల నాగభూషణం,బోర్ర మధు,పిడమర్తి బుచ్చాలు, ముడియాల వెంకటరెడ్డి,పోశం ఎర్ర కొండలు, మరియు గ్రామ సిబ్బంది నరేష్, వెంకటమ్మ, రాములు, సత్యం, ఉపేందర్, సైదులు, శైలజ, మరియు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

**-ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు విరివిగా నాటాలి**
**-నిరుపేదలకు గూడు కల్పించేందుకే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**
**-మౌళిక వసతుల కల్పనలో పెద్దపీట**
**-సబ్బితం జలపాతం అభివృద్ధి కోసం 6.కోట్ల రూపాయలు మంజూరు త్వరలో పనులు ప్రారంభం**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు 15 ( తెలంగాణ పత్రిక )





పెద్దపల్లి మండలం సబ్బితంలో గ్రామంలో శుక్రవారం రోజున 55 లక్షల రూపాయల నిధులతో ఫారెస్ట్ అధికారుల నివాస గృహ సముదాయాన్ని స్థానిక ఎమ్మెల్యే విజయరమణా రావుఅధికారులు,నాయకులతో కలిసి ప్రారంభించారు. తదుపరి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ అందించి ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోశారు అలాగే 32 లక్షల రూపాయల నిధులతో గ్రామంలో పలు సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మొక్కలునాటార ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ.ప్రతీ ఇంటిలో మొక్కలు నాటాలని, ఖాళీ ప్రదేశాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరుపేదలకు గూడు కల్పించేందుకే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని పనులు సకాలంలో ప్రారంభించి పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు తెలిపారు. పేదల కళ్ళలో ఆనందం చూసేందుకు రేవంత్ సర్కార్ అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. గ్రామాల్లో మౌళిక వసతులు మెరుగు పరచడానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. సబ్బితం జలపాతం అభివృద్ధికి రూ. 6కోట్లు నిధులు మంజూరు చేయించానని, రోడ్డు కోసం కూడా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే విజయరమణ రావును నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఘనంగా సన్మానించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, డిఫ్ఓ శివయ్య,మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాష్ రావు, ఎంపిడిఓ శ్రీనివాస్, అటవీ క్షేత్రాధికారి సతీష్ కుమార్, కల్వచర్ల సెక్షన్ అధికారి అమీరుద్దీన్, సబ్బితం జోన్ బీట్ అధికారి మాధురి, గ్రామ ప్రత్యేకాధికారి రాజ్యలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి అఫ్జల్, నాయకులు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్,బండారి రాంమూర్తి, సందనవేన రాజేందర్, కలబోయిన మహేందర్,ఆడెపు వెంకటేష్, గంట రమేష్, చందా శంకర్, నూనె రమేష్,గుమ్మడి ప్రసాద్, కందుల అశోక్,గుర్రాల రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు బ్యాగులు మరియు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేసిన క్రిష్ణ అభినందించిన పలువురు

రాయికోడ్ తెలంగాణ పత్రిక ఆగస్టు 15

79 వ స్వాతంత్రం దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని సిరూర్ గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో పాఠశాలలో మరియు అంగన్ వాడీ కేంద్రంలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు అలాగే సిరూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బేగరి కృష్ణ పాఠశాల విద్యార్థులకు 60 మంది విద్యార్థుల కు శుక్రవారం నాడు తన స్వంత డబ్బు ఖర్చుతో ఉచితంగా బ్యాగులు మరియు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల



విద్యార్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణ గారికి అభినందించి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధలు అందించాలని కోరారు అంతేకాకుండా విద్యార్థుల సంఖ్యను మరింత పెంచాలని మీ వంతు సాయ సహకారాలు మా గ్రామానికి అందించాలని పాఠశాల ఉపాధ్యాయులకు కోరారు ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు పెద్దలు పంచాయతీ కార్యదర్శి సిబ్బంది యువకులు చిన్నారులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో 79.వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**-నాచుపల్లిలో జెండా వందనం, విద్యార్థులలో దేశభక్తి స్ఫూర్తి**

కొడిమ్యాల, ఆగస్ట్ 15: తెలంగాణ దినపత్రిక.

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాదు (జేఎన్టీయూహెచ్)కి చెందిన జగిత్యాల జిల్లా నాచుపల్లి గ్రామంలోని ఇంజనీరింగ్ కళాశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నేడు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సీనియర్ ప్రొఫెసర్ ఎస్. విశ్వనాథరాజు జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



తెలిపారు. విద్యార్థులు మరియు సిబ్బంది దేశాభివృద్ధిలో తమ పాత్రను నిజాయితీగా నిర్వర్తించాలని, చదువు ద్వారా మాత్రమే సమాజాన్ని మేలుమారుస్తామని వివరించారు. "ధనం కాదు, విద్యే మన నిజమైన ఆస్తి" అని ఆయన అన్నారు.వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తే, సమాజం మరియు దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని సూచించారు.అంతేకాకుండా జాతీయ ప్రతిజ్ఞ తోడుగా అందరితో ప్రమాణం చేయించగా, అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ వేడుకలు విద్యార్థులలో దేశభక్తి, సమాజ సేవా స్ఫూర్తిని పెంపొందించాయని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి. సంగీత, డాక్టర్ సురేష్ శ్రీపాద, వివిధ విభాగాధిపతులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదిగా అవార్డు అందుకున్న ఎంపీడీవో గుండె బాబు

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( ఆగస్టు15)

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు కలెక్టర్ స్నేహ శబరిష్ చేతుల మీదుగా మెరిట్టోరియాస్ అవార్డు అందుకున్నారు. కమలాపూర్ మండలంలో ఉన్న గ్రామాలలో పరిశీలిస్తూ ఎలాంటి పరిష్కారమైన త్వరగా పరిష్కరించి గ్రామ గ్రామానికి సంచరిస్తూ తమ విధులను సేవా, అంకితభావంతో పనిచేసి మండలానికి మంచి పేరు తీసుకొచ్చిన గుండె బాబును పలువురు అభినందించారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఉన్నతాధికారులు మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మండల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



## చందాయిపేట లో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవం



మెదక్ జిల్లా చేగుంట మండల్ తెలంగాణ పత్రిక 15/08/2025

చేగుంట మండల్, చందాయిపేట గ్రామంలోఈరోజు గ్రామ ప్రజలకు పెద్దలకు 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ హై స్కూల్ లో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ మాట్లాడుతూ 15 ఆగస్టు సందర్భంగా ఉపాధ్యాయులు ఆటల పోటీలు పాల్గొని గెలుపొందిన వారికి సర్పంచ్ తన సొంత డబ్బులతోనే సుమారు 8500.రూపాయలు ప్రైస్లను తీసుకొని తన చేతిలో మీదుగా గిఫ్ట్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషన్ సార్ వార్డ్ మెంబర్స్ కోఆప్షన్ మెంబర్స్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బాల బాలికలు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సంగారెడ్డి పట్టణంలోని వైకుంఠపురం లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు



సంగారెడ్డి ఆగస్టు 15 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం.

సంగారెడ్డి పట్టణంలోని శ్రీ వైకుంటపురంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు వైభవంగా నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు వరదాచార్యుల ఆధ్వర్యంలో మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా వరలక్ష్మీ పూజ విధానాన్ని భక్తులకు ఫరోదాచార్యులు వివరించారు. శ్రావణమాసం మొత్తము భక్తులందరూ కలిసి సామూహికంగా వరలక్ష్మి వ్రతాలు చేస్తే అనుకున్న కోరికలు తీరుతాయని ఆయన తెలిపారు. అమ్మవారు దయవల్ల శ్రావణమాసం మొత్తం అమ్మవారిని స్మరించుకుంటూ తెల్లవారక మొదలై అమ్మవారికి శ్రావణ మాస పూజ జరుపుకొని అమ్మవారిని స్మరించుకుని మరియు, సాయంత్రం కూడా అమ్మవారిని స్మరించుకొని శ్రావణ మాస పూజలు చేసినట్లయితే కోరిన కోరికలు తీరుతాయని ఆ యొక్క భగవంతుని ఆజ్ఞ ప్రకారం మనం నడుచుకుంటున్నాము కాబట్టి, శ్రావణమాసంలో అధిక శాతం మహిళలు పూజలు చేస్తారు కాబట్టి అనుకున్న కోరికలు తీరుతాయని వారు తెలిపారు. ఇలాంటి అప్పుడు గుడికి వచ్చి అందరూ సామూహికంగా వ్రతాలు చేయడం బాగుంటుందని ఆయన తెలిపారు. భక్తులందరూ జై శ్రీమన్నారాయణ అంటూ నామస్మరణతో వైకుంటపురం అంతా మారం రోగిందని ప్రజలందరూ ఆకట్టుకున్నారని తెలిపారు.

## 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్న పెయింటర్స్ యూనియన్

(తెలంగాణ పత్రిక ఆగస్టు 15 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం నగర పెయింటర్స్ వెల్ఫేర్ యూనియన్. ఆధ్వర్యంలో. ఖమ్మం వైరా రోడ్ బాబురావు పెట్రోల్ బంక్ ప్రక్కన. ఈ వై గిరి. పెయింటర్స్ అడ్డ నందు. జెండా వందన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో. గౌరవ సలహాదారులైన. గాదర. బాబు మేస్త్రి . జెండా ఆవిష్కరణ చేసినారు. ఈ జెండా వందన కార్యక్రమంలో. యూనియన్ అధ్యక్షులు. దాదే రామారావు . ప్రధాన కార్యదర్శి. కొర్లపాటి శ్రీనివాసరావు .ఉపాధ్యక్షులు. పాకలపాటి రాము. సహాయ కార్యదర్శి. గడదాసు గోపీనాథ్ .కోశాధికారి. ఎడ్ల లక్ష్మణ్ . మరియు కార్యవర్గ సభ్యులు. పెయింటింగ్ మేస్త్రిర్లు మరియు వర్కర్స్. అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయడం జరిగినది.

## ఖమ్మం నగర పెయింటర్స్ వెల్ఫేర్ యూనియన్

**-పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన డాక్టర్ గణేష్ గౌటే**

తెలంగాణ పత్రిక ఆగస్టు 15



79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ గణేష్ గౌట్ శివసేన కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మహేష్ కుమార్ గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు వంశీధర్ పవన్ మల్లికార్జున్ విష్ణు వర్ధన్ తేజస్విని పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది త్యాగధనుల ఫలితంగా ఈరోజు మన స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని జరుపుకోవడం జరుగుతుందని ఎంతోమంది త్యాగ ఫలితమే ఈరోజు దినోత్సవానికి ముఖ్య కారణమని గుర్తు చేశారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## ఆధునిక గ్రామదర్శిని ఆఫీసులో జెండా ఆవిష్కరణ

-మోడరన్ విలేజ్ మేనేజర్ మంతెన శ్రీధర్..



వీణవంక ప్రతినిధి, ఆగస్టు 15 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో యూప్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి స్థాపించిన ఆధునిక గ్రామదర్శిని కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.జాతీయ జెండాను ఇన్స్టిట్యూట్ ఇంచార్జ్ మంతెన శ్రీధర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆధునిక గ్రామదర్శిని కార్యాలయం మేనేజర్ మంతెన శ్రీధర్, మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఉప సర్పంచ్ మ్యాకల సమ్మిరెడ్డి, యువ నాయకులు అమృత ప్రభాకర్,సమిండ్ల ప్రకాష్,మర్రి రవి,శివ, యూప్ టీవీ,టూరిటో ఉద్యోగులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతీ కురుమ

తెలంగాణ పత్రిక/ఆగస్టు 15 జహీరాబాద్



79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం అంగన్వాడి ఉర్దూ మీడియం తెలుగు మీడియం పాఠశాలలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 15 న జాతీయ జెండా ఎగురవేసి, స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరులకు నివాళులు అర్పిస్తున్నాం అని తెలిపారు.భారత స్వాతంత్ర పోరాటం ఒక అలుపెరగని పోరాటం,ఎందరో అమర వీరుల ప్రాణ త్యాగాలకు ప్రతీక అని.ఎందరో యోధులు వారి ప్రాణాలను పణంగా పెట్టి స్వాతంత్రాన్ని సాధించారని గుర్తుచేశారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మన దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతీ కురుమ,ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి మల్లేష్ మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి మాజీ వార్డ్ సభ్యులు సిద్ధా రెడ్డి విట్టల్ దయానంద్ షన్ను బేగం ముజామిల్ యువ నాయకులు అఖిల్ మియా మహేష్ సునీల్ పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాస ఊర్మిల రంగారెడ్డి ఎడ్యుకేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో.

విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు , బెల్టులు , బూట్లు పంపిణీ.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఆగస్టు 15.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో 79వ స్వతంత్రం వేడుకల సందర్భంగా. స్కూలు విద్యార్థిని విద్యార్థులకు గ్రామ అభివృద్ధి ప్రదాత యాస ఊర్మిళ రంగారెడ్డి ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఎన్నారై యాస సురేందర్ రెడ్డి, డి టి ఓ యాస నరేందర్ రెడ్డి యూఎస్ఏ ఆధ్వర్యంలో. విద్యార్థులకు డ్రస్సులు, టై బెల్టులు, బ్యాగులు, బూట్లు పంపిణీ కార్యక్రమం జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి సమక్షంలో, విద్యార్థులకు అందజేసినారు, మీడియాతో మామిడి సత్తిరెడ్డి స్కూల్లో యజమాన్యం గ్రామ పెద్దలు మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ మద్దసాని లక్ష్మారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బుఎల్లయ్య గౌడు మర్ల మల్లయ్య అంజిరెడ్డి రఘుపతి రెడ్డి స్కూల్ చైర్మన్ పుష్పలత మర్ల మల్లేశం సిద్దయ్య చారి మొగిలిపాక పాపయ్య పాఠశాల సిబ్బంది కృష్ణమూర్తి లక్ష్మారెడ్డి, పి ఉష,ఉష,సతీష్, బజరంగ్ యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించినారు.ద

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

యాచారం ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక):-




యాచారం మండల కేంద్ర పరిధిలోని మొండిగౌరెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాస ముత్యాల్ రెడ్డి మొండిగౌరెల్లి గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉండాలనే సంకల్పంతో తన మానవత్వ దృక్పథంతో శుక్రవారం పాఠశాలలో 70 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ ఇప్పించడం జరిగింది.అలాగే స్కూల్ గేట్ నక్క శ్రీనివాస్ యాదవ్,స్కూల్ లో సిసి కెమెరాలకు బోరిగ యాదయ్య,పాఠశాల అభివృద్ధి కోసం ఎలిమినేటి తిరుమల్ రెడ్డి,కట్టెల రాజు బీరువా,కట్టెల రవి,కొంగరి విజయ్,కట్టెల రాజశేఖర్,కట్టెల శ్రీనివాస్,చెట్టిపల్లి రాజు,గడ్డమిది రాకేష్ పాఠశాల అభివృద్ధి కోసం విరాళాలు ఇవ్వడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యాయులు చాంద్ సుల్తానా,కళమ్మ,శ్రీలత,మంజుల గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

-ప్రజా ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంది

-సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 15:





మిర్యాలగూడ డివిజన్ ప్రజలకు 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ... సబ్ కలెక్టర్ కార్యాలయంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించిన మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్.ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రజా ప్రభుత్వం ముందుందని అన్నారు.ఎందరో మహానీయుల పోరాటాల ఫలితం ఈరోజు స్వేచ్ఛ స్వతంత్రాలను అనుభవిస్తున్నాం.భారత దేశ స్వతంత్ర కోసం పోరాటం సాధించిన మన వీరులకు మహానీయులకు 79 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జోహార్లు అర్పించారు. అనంతరం డివిజన్ పరిధిలోని రెవెన్యూ కార్యాలయాల్లో ప్రతిభ కనబరిచిన అధికారులకు ప్రశంస పత్రాలు అందజేశారు.అదేవిధంగా పాఠశాల విద్యార్థులు నృత్యం ప్రదర్శన కనబరిచినందుకు వారికి బహుమతిగా ప్యాడ్లు పెన్నులు, షీల్డ్ లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రప్రభుత్వం ప్రజాపాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి చొప్పున అమలు చేస్తూ గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించి పథకాలను అమలు చేస్తూ నేడు మన మిర్యాలగూడను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చేలా డివిజన్ పరిధిలోని నాగార్జునసాగర్ లో మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించడం సంతోషకరమన్నారు... అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు నూతన చౌక ధర దుకాణాలు కొత్త రేషన్ కార్డులు పంపిణీ సన్న బియ్యం పథకం కళ్యాణ లక్ష్మి పథకం భూభారతి, పైలెట్ ప్రాజెక్టు, రాష్ట్రంలో రెండవ శాండ్ బజార్ను మిర్యాలగూడలో ఏర్పాటు చేయడం నిరుపేదలకు అత్యంత తక్కువ ధరకు అందించే ఉద్దేశం, నిరుపేదలకు డివిజన్ పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో 24 మందికి అనుముల మండలంలో 85 మందికి తిరుమలగిరి మండలంలో వివిధ గ్రామాలలో నిరుపేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. రైతు రుణమాఫీ, రైతు భరోసా రైతు బీమా పథకాలతో రైతులను అభివృద్ధి చెందే దిశగా ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. ప్రతి గ్రామంలో సురక్షితమైన నీరు అందుబాటులు ఉంచడం జరిగింది. యాదాద్రి థర్మల్ ప్లాంట్ ప్రభావిత కుటుంబాలకు 262 మందికి, పోడు భూములు పట్టాలు కలిగిన 112 కుటుంబాలకు ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. డివిజన్ పరిధిలోని వివిధ మండలాలలో ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ అవసరాలకు వినియోగించుటకు స్వాధీన పరుచుకొని రక్షణగా హెచ్చరికల బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది. డివిజన్ అభివృదే లక్ష్యంగా డివిజన్ పరిధిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కావడం అదేవిధంగా వాటికి స్థలం గుర్తించడం జరిగింది, ఇలా అనేక రకాల పథకాలతో పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అర్హులైన వారందరికీ అందేలా డివిజన్ ప్రజలకు పట్టణ ప్రజలకు సమన్వయంగా న్యాయం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,డిఎస్పి కే రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ జానీ, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మార్వో సురేష్, డిప్యూటీ ఎంఆర్ఓ నిరంజన్,పట్టణ సిఐలు ,ఎస్ఐలు,నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణ సాదనే శ్రీకాంత్ చారి కి నిజమైన నివాళి

- ట్యాంక్ బండ్ పై శ్రీకాంత్ చారి విగ్రహం పెట్టాలనీ సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి...
- తెలంగాణ పోరాట మలి దశ తొలి ఆమర వీరుడు కాసోజు శ్రీకాంత్ చారి 40వ, జయంతి వేడుకలు...
- ఘనంగా నివాళులు అర్పించిన...
- సామాజిక కార్యకర్త, కంటస్టేడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు
- తెలంగాణ పత్రిక. హుస్నాబాద్.15

సిద్దిపేట జిల్లా :ఆగస్టు 15,(హుస్నాబాద్ భార్గవాపురం అసెంబ్లీ నియోజకవర్గం/ కోహెడ మండలం)



దొరల,పటేల్ల పాలనకు చరమగీతం పాడి,మేజార్టి ప్రజలకు రాజ్యాధికారం దక్కే వరకు,సామాజిక తెలంగాణ సాధించే వరకు బిసి,యస్సీ,యస్టి మైనారిటీలందరు ఏకం కావాలని సామజిక కార్యకర్త, ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు పిలుపునిచ్చారు. నేడు కోహెడ జరిగిన కాసోజు శ్రీకాంత్ చారి 40వ, జయంతి వేడుకల్లో తొలుత శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో 1200 మంది బలిదానం చేస్తే,ఇందులో 1100మంది బహుజన వర్గాలేనన్నారు.బలిదానాలు బహుజనులు చేస్తే,అర శాతం,ఐదు శాతం లేని వాళ్ళు పాలన పగ్గాలు చేపట్టారని, దొరల,పటేల్ల పాలనకు చరమగీతం పాడి సామాజిక తెలంగాణ సాదనే శ్రీకాంత్ చారి కి నిజమైన నివాళి అని..దీని కోసం బహుజనలంతా పార్టీలకు అతీతంగా ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై శ్రీకాంత్ విగ్రహం పెట్టాలని సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నారాయపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఆన్నబోయిన కనుకయ్య ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టు పద్మారెడ్డి,పి. భూమయ్య, రాజిరెడ్డి, మల్లయ్య, కాయితరామదాసు, జెరిపోతుల ఆగయ్య,ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి క్యాంపు కార్యాలయంలో మొగిలిచర్ల సైదులు జన్మదిన వేడుకలు

(తెలంగాణ పత్రిక ఆగస్టు 15 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం : పీఎస్ఆర్ యూత్ నాయకుడు, శ్రీ మొల్లమాంబ కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు మొగిలిచర్ల సైదులు జన్మదిన వేడుకలు శుక్రవారం ఖమ్మం నగరం శ్రీనగర్ కాలనీలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సైదులుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు. దీర్ఘాయుష్షు, ఆరోగ్యసుఖాలు కలగాలని ఆకాంక్షించారు. సైదులు సామాజిక సేవలో చూపుతున్న చొరవ, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ప్రశంసనీయమని దయాకర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై సైదులుకు శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మినేని కృష్ణ ఇమాం భాయ్ మందవరపు నాగేశ్వరరావు చింతమల్ల గురుమూర్తి రామకృష్ణారెడ్డి దుర్గ వట్టికొమ్ము శ్రీను వాస్ రెడ్డి ఎయిర్టెల్ నరసింహారావు బోడ శ్రావణ్ దుంపల రవి హరీష్ నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి తాలూరి రాము వై.నాగేశ్వరరావు కాంపాటి రమేష్ హరీష్ శివ రాజశేఖర్ రెడ్డి కరాటే వేణు మరికొందరు తదితరులు పాల్గొన్నారు

# సింగిల్ విండో ఛైర్మన్ ను పరామర్శించి







-నూతన గృహప్రవేశానికి హాజరైన తూడి లచ్చన్న

కొడిమ్యాల(తెలంగాణ పత్రిక, ఆగస్టు, 15)

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, తల్లి ఇటీవల మరణించగా, శుక్రవారం తుడి లచ్చయ్య, వారి నివాసానికి వెళ్లి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పరామర్శించారు.తల్లి కోల్పోవడం అనేది ఎవరికి అయినా తీరని పెద్ద లోటని, ఆ బాధ నుండి బయటపడటానికి సమయం పడుతుందని తుడి లచ్చయ్య, పేర్కొన్నారు. ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబానికి తనవంతు పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.అనంతరం కోడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో ఆర్ఎంపీ వైద్యుడు ఇరికి ప్రసాద్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి తూడి లచ్చన్న హాజరై, ప్రసాద్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు,తూడి లచ్చన్న యువసేన సభ్యులు, పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## మొగిలిచర్ల సైదులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరాటే వేణు

(తెలంగాణ పత్రిక ఆగస్టు 15 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

పీఎస్ఆర్ యూత్ నాయకుడు, శ్రీ మొల్లమాంబ కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు మొగిలిచర్ల సైదులు జన్మదిన వేడుకలు ఈ రోజు ఖమ్మం నగరంలో ఘనంగా జరిగాయి. స్నేహితులు, అభిమానులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వేడుకను మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ఈ సందర్భంలో ప్రత్యేకంగా నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కరాటే వేణు స్వయంగా సైదులు నివాసానికి వెళ్లి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సైదులకు పూలమాలలు వేసి, ఆయన ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను ప్రశంసించారు. నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ – "సైదులు ఎల్లప్పుడూ ప్రజల పక్కనే ఉంటూ, వారి



సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఆయన వినయం, సత్స్వభావం అందరికీ ఆదర్శం. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు. కరాటే వేణు మాట్లాడుతూ – "సైదులు చిన్నతనంనుంచి సేవాభావంతో ముందుకు సాగుతున్నారు. సమాజంలోని అన్ని వర్గాల వారికి సహాయం చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. ఆయన్ను చూసి యువత ప్రేరణ పొందుతుంది" అని అభిప్రాయపడ్డారు. వేడుకలో పాల్గొన్న పలువురు ప్రముఖులు, సైదులుతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయన వ్యక్తిత్వం, ప్రజలతో మమేకమయ్యే తీరు, సమాజానికి అందిస్తున్న సేవలను కితాబిచ్చారు. ఈ సందర్భంగా సైదులు, అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ – "నా జీవితంలో మీ అందరి స్నేహం, ఆశీర్వాదం గొప్ప బలం. భవిష్యత్తులో మరింత సమాజ సేవ చేస్తాను" అని తెలిపారు. కార్యక్రమం ముగిసిన అనంతరం వచ్చిన అతిథులకు అల్పాహారం, పానీయాలు వడ్డించారు. ఈ వేడుక ఖమ్మం రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చనీయాంశమైంది.

# నిజామాబాద్ లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

-త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్

నిజామాబాద్ బ్యూరో, ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక)

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ ఎస్.నిరంజన్ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఛైర్మన్, పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, డెయిరీ, పశు సంవర్ధక, అటవీ, విద్యా, వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ, నీటి పారుదల, మత్స్య శాఖల ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్ ను, వివిధ శాఖల శకటాల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. పతకాలు పొందిన పోలీసులకు మెడల్స్ బహూకరించారు. స్వాతంత్ర్య సమర యోధులను, వారి కుటుంబీకులను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం వివిధ పథకాల కింద




మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. కంజర రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, విశ్వ వికాస్ హైస్కూల్, నవీపేట్ బాలికల జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు సాంస్కృతిక గేయాలపై చక్కటి అభినయం ప్రదర్శించారు. జిల్లా




కేంద్రంలోని స్నేహ సొసైటీ రూరల్ రికన్స్ట్రక్షన్ స్వచ్ఛంద సంస్థకు చెందిన దివ్యాంగులైన చిన్నారులు దేశభక్తి గేయాలపై ప్రదర్శించిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ, పంద్రాగస్టు వేడుక శోభను మరింతగా పెంపొందింపజేసింది. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి అయిన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్.భూపతి రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

-మహనీయుల ఆశయాలను ఐక్యమత్యంతో కలిసి సాధిద్దాం

-శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 15:

79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం నందు సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఉత్తమ సేవలు అందించిన పలు శాఖల ఉద్యోగులకు, అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేటితో మన దేశానికి స్వాతంత్రం వచ్చింది 78 సంవత్సరాలు పూర్తి చేసుకుని 79వ స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా మీ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు.ఈరోజు మనం స్వాతంత్ర దినోత్సవం



జరుపుకుంటున్నామంటే దాని వెనకాల ఎంతోమంది మహనీయుల ప్రాణ త్యాగాలు, పోరాటాలు ఉన్నాయి ... కావున వారు మన దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి చేసిన పోరాటం యొక్క ఉద్దేశాలను వారి ఆశయాలను గుర్తుచేసుకుంటూ వారి ఆశయాల సాధనలకు కృషి చేయాల్సిన బాధ్యత మన అందరికీ ఉంది...అప్పుడే వారి త్యాగానికి ఫలితం ఉంటుంది మహాత్మా గాంధీ చెప్పినట్టుగా ఎప్పుడైతే మహిళలు అర్ధరాత్రి ఒంటరిగా తిరుగుతారో అప్పుడే మన ఈ దేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చినట్టు అని అన్నారు. వారి ఆశ సాధనలో మన ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన నుంచి మహిళల కోసం వారి రక్షణ కోసం వారిని ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసేందుకు అనేక సంక్షేమాలు తీసుకుంటూ వారి ఆశయ సాధనలో భాగస్వాములు అవుతున్నారు.భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వం మన దేశం అనేక కులాలు, అనేక మతాల కలయిక తో ఉంటుంది.అదేవిధంగా మన మిర్యాలగూడ కూడా వాణిజ్య ప్రాంతం అవడంతో ఇక్కడ అనేక కులాలు, అనేక మతాలు, అనేక ప్రాంతాల వారు నివసిస్తూ ఉంటారు. కావున మనం కూడా బిన్నత్వంలో ఏకత్వంగా ఐకమత్యంగా కలిసి స్వపరిపాలన కొనసాగించినప్పుడే మన నియోజకవర్గానికి సుపరిపాలన అందుతుంది .... దేశ భక్తి అంటే సామాజిక బాధ్యత , ప్రతిఒక్కరిలో సామాజిక బాధ్యత ఉండాలని అన్నారు..మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతిఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని అన్నారు..ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు జానీ, సీనియర్ నాయకులు చిరుమర్తి కృష్ణయ్య,ఆమనగల్లు తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ప్రవీణ్,పలువురు నాయకులు, అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదిగా అవార్డు అందుకున్న తాహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీఓ సుధాకర్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు15

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపిఓ సుధాకర్ లకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, ఎస్పీ మహేష్ బి గీతే చేతుల మీదుగా మెరిట్టోరియాస్ అవార్డు అందించారు గంభీరావుపేట మండలంలో ఉన్న గ్రామాలలో పరిశీలిస్తూ ఎలాంటి పరిష్కారమైన త్వరగా పరిష్కరించి గ్రామ గ్రామానికి సంచరిస్తూ తమ విధులను సేవా, అంకితభావంతో పనిచేసి



మండలానికి మంచి పేరు తీసుకొచ్చిన మారుతి రెడ్డి,సుధాకర్ లను పలువురు అభినందించారు వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు



అధిరోహించాలని ఉన్నతాధికారులు, పంచాయతీ కార్యదర్శులు మండల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## వెంకటేశ్వర నగర్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర వేడుకలో జెండా ఆవిష్కరణ

-జెండా ఆవిష్కరించిన అధ్యక్షులు యాదిరెడ్డి



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఆగస్టు 15.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర నగర్ కాలనీలో, అధ్యక్షులు యాదిరెడ్డి, 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కమిటీ సభ్యులతో కలిసి జెండా ఆవిష్కరణ చేసినారు ముఖ్య అతిథులుగా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి హాజరై మీడియాతో మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతుందని. దేశ పౌరుల త్యాగ ఫలితమే స్వతంత్ర సమరయోధుల పోరాట ఫలితమే, దేశానికి స్వాతంత్రం వచ్చిందని మాట్లాడినారు, మండల ప్రజలకు ప్రత్యేక 79వ స్వతంత్ర శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై బెల్ట్ బ్యాడ్జీల పంపిణీ




దేవరుప్పుల, ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక):

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని చిన్నమడూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం 230 మంది విద్యార్థులకు బి ఆర్ ఎస్ జిల్లా యువజన నాయకులు వంగ అర్జున్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత చదువులు చదివిన ఉపాధ్యాయులచే చక్కటి విద్యా బోధన అందిస్తున్నారన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరమని అందుకు విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థులకు సహకరించి టైం బెల్ట్ బెడ్జిలు ఉచితంగా అందించిన అర్జున్ ను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు అభినందించారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓవైపు స్వతంత్ర దినోత్సవం

-మరోవైపు జోరుగా మద్యం అమ్మకాలు

-అసలు బెల్ట్ షాపులకు మద్యం విక్రయిస్తున్నది ఎవరు..?

-స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మద్యంపై అధిక ధరలు

దమ్మపేట ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక)

ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే నేటికీ మనకి స్వేచ్ఛ స్వతంత్రం పరిపూర్ణంగా ఉండటానికి గల కారణం అలాంటి పవిత్రమైన ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం ఆరోజున జోరుగా పట్వారిగూడెంలో ఓ బెల్ట్ షాపులో



జోరుగా మద్యం అమ్ముతూ ఉండటం పలువురిని ఆశ్చర్యంపజేసే విషయంగా మారింది, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రతి పల్లెలోనూ ప్రతి పాఠశాల కళాశాల తాసిల్దార్ కార్యాలయం పోలీస్ స్టేషన్ విద్యుత్ శాఖ కార్యాలయం సంబంధిత శాఖలలో ఎంతో పటిష్టాత్మకంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుతా ఉంటే, జీవహింస మద్యం ఈ ఆగస్టు 15 రోజున బంధు చేయాలి అటువంటిది పట్వారి గూడెం బెల్ట్ షాపులో యదేచ్ఛగా ముందు అమ్ముతున్నారు.

## 79వ ఇండిపెండెన్స్ డే సందర్బంగా స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో బాలింతలకు, రోగులకు దుపట్టా పంపిణీ

-బోథ్ కన్సిట్యూన్సీ పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 15 :-

ఇచ్చోడ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో 79 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజునా బాలింతలకు, రోగులకు పేదలకు ఉచితంగా దుప్పట్లు మరియు పండ్లు పంపినిచేసిన విక్టరీ బోథ్ కన్సిట్యూన్సీ పాస్టర్స్ వెల్ఫేర్



సొసైటీ.. ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ పీటర్ నాయక్ లకావత్, గౌరవ అధ్యక్షులు కే. సదానందం, ప్రెసిడెంట్ జకర్య, జనరల్ సెక్రటరీపాస్టర్ క్రాంతికుమార్, జాయింట్ సెక్రటరీ రెవ. మాణిక్యం,



ఆర్గనైజర్ ఎగ్జిక్యూటివ్ పాస్టర్ రమణ తిమోతి, బోథ్ హార్వెస్ట్ సీనియర్ పాస్టర్ పిడుగు సునీల్, బెతేస్తా చర్చి పాస్టర్ రాజు, షాలోమ్ చర్చి పాస్టర్ నెహెమ్యా, పాస్టర్ ప్రమోద్, ఎబినేజర్ చర్చి పాస్టర్ కరుణాకర్, పాస్టర్ రాజేష్, పాస్టర్ పాల్ రాజు, పాస్టర్ పేతురు, పాస్టర్. అమృత్, పాస్టర్ బోయజ్, పాస్టర్ ఉదయ్ రాజ్, మరియు పాస్టర్ నరేష్ జకర్య పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## వనస్థలిపురం పెయింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

-పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

హయత్ నగర్ ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక):-



హయత్ నగర్ డివిజన్లోని బీడీఎల్ కాలనీలో వనస్థలిపురం పెయింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు.అనంతరం వారు కేంద్ర ప్రభుత్వం కార్మికుల కోసం ప్రవేశపెట్టిన ఇ-శ్రమ్ కార్డ్స్ పెయింటర్స్ కార్మికులకు అందించడం జరిగింది.అదేవిధంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించడానికి భారత ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని,ముఖ్యంగా అసంఘటిత కార్మికుల సామాజిక భద్రతా చట్టం, 2008 అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించే లక్ష్యంతో రూపొందించబడింది.ఈ చట్టం కింద,జీవిత బీమా,వైకల్య బీమా,ఆరోగ్య బీమా,ప్రసూతి ప్రయోజనాలు వృద్ధాప్య పింఛను వంటి ప్రయోజనాలు అందించబడతాయని అన్నారు.కావున కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో పెయింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేముల సూర్య రాజు,కార్యవర్గ సభ్యులు రాములు,తిరుపతయ్య,రవి కుమార్,బాల క్రిష్ణ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో ఎంపిటిసి నిరంజన్ జన్మదిన వేడుకలను

తెలంగాణ పత్రిక ఆగస్టు 15





రాయికొడ్ మండల పరిధిలోని సింగీతం ఎంపిటిసి నిరంజన్ జన్మదిన వేడుకలను ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్న ఆధ్వర్యంలో జహీరాబాద్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాహుల్ కిరణ్,జైపాల్ రెడ్డి, నాజిం పాటిల్, వటి పల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనీకాంత్ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విట్టల్,మండల నాయకులు తుకారాం రవీందర్ కుమార్,రాములు,వివిధ మండల నాయకులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయం

-ఎస్సై టీవీఎస్ సూరి



మంగపేట,ఆగస్టు15(తెలంగాణ పత్రిక)

స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయం అని, వారి త్యాగాలతో ఏర్పడ్డ దేశంలో నేడు ప్రజలు ప్రశాంత జీవనం గడుపుతున్నారని, స్వయం పాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని ఎస్సై సూరి అన్నారు. పోలీసు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై టీవీఆర్ సూరి మాట్లాడుతూ మండల ప్రజలకు , పోలిసు అధికారులు, సిబ్బందికి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ప్రతి ఒక్కరు దేశ అభివృద్ధి కొరకు తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్కొన్నారు..

# జాతీయ జెండాకు అవమానం

చిన్న శంకరం పేట ఆగస్టు 15. (తెలంగాణ పత్రిక )



చిన్నశంకరంపేట జాతీయ జెండాకు అవమానం జరిగిన సంఘటన చిన్న శంకరంపేట మండలం ఖాజాపూర్ కేంద్ర ప్రాథమికోన్న త పాఠశాలలో జరిగింది ఉదయం 10 గంటలకు పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు యాదగిరి.జెండా ఆవిష్కరిస్తున్న సమయంలో జాతీయ జెండా పైకి వెళ్ళిన తరువాత అక్కడ ఏర్పాటు సరైన విధంగా చేయకపోవడం వల్ల జెండా కింద పడిపోయింది. అక్కడే ఉన్న తోటి ఉపాధ్యాయులు ఉటావుటిన జెండా పైపు కిందికి దించి మళ్లీ సరిచేసి పతాకావిష్కరణ చేశారు ఈ పరిమాణం వల్ల గ్రామ ప్రజలుఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదివరకు ఈ ప్రధానోపాధ్యాయుడు తిరిగేసి కట్టి జెండాకు అవమానపరిచిన గ్రామ ప్రజలు మందలించి వదిలేశారు ఆయన ధోరణి నిర్లక్ష్య వైఖరి మారకపోవడంతో గ్రామస్తులు ప్రధానోపాధ్యాయున్ని నిలదీశారు. ప్రధానోపాధ్యాయుడు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ ఇది కామన్. అప్పుడప్పుడు ఇలాంటి సంఘటన జరుగుతుంటాయి అని ప్రజలతో నిర్లక్ష్య సమాధానం చెప్పారు. ఇటువంటి మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ.మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ద మాస్టర్ మైండ్ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

సంగారెడ్డి 15 ఆగస్ట్ (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం.

సంగారెడ్డి పట్టణంలో ద మాస్టర్ మైండ్ పాఠశాలలో 79 వ స్వతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు పాఠశాల చైర్మన్ దార సింగ్ జాతీయ జెండా ఎగురవేసి విద్యార్థులకు స్వతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు అనంతరం పాఠశాలలో విద్యార్థులతో డాన్స్ ప్రోగ్రాం నిర్వహించారు మరియు డ్రాయింగ్ ప్రోగ్రాంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు పాఠశాల చైర్మన్ దారాసింగ్ మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులకు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు ఎందరో మహానీయులు పోరాటాలు మరెన్నో బలిదానాల ఫలితంగా సాధించుకున్న దేశ స్వతంత్ర ఫలాలు చివరి గడపకు చేరిన నాడే సంపూర్ణ సార్థకత చేకూరుతుంది అని అన్నారు మహాత్మా గాంధీ నడిపించిన భారత స్వతంత్ర పోరాట స్ఫూర్తితో అన్ని రంగాల్లో సబండ వర్గాల అభ్యున్నతి దిశగా దేశ పాలకుల కార్యచరణ మరింత చిత్తశుద్ధితో అమలుచేసి ఫలితాలు సాధించడం ద్వారా మాత్రమే స్వతంత్ర పోరాట త్యాగధనులకు మనం అర్పించే ఘన నివాళి అని తెలియజేశారు భారత స్వతంత్రం దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తారీకున జరుపుకుంటా ఈరోజు మన దేశం బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్రం పొందిన రోజు 1947లో ఎన్నో సంవత్సరాల పోరాటం తర్వాత మన దేశం బ్రిటిష్ వారి నుండి విముక్తి పొందినది అని తెలిపారు సర్దార్ వల్లభాయ్ పటేల్ భగత్ సింగ్ వంటి గొప్ప నాయకులు మన స్వతంత్రం కోసం ఎన్నో పోరాటాలు చేశారు వారు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి మనకు స్వచ్ఛ ను ఇచ్చారు మనం ఈరోజు వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ స్వతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాంధవి. ఉపాధ్యాయులు విజయరాణి.సానియా. జ్యోతి. అక్షయ. పూజ. స్వప్న.





ప్రవనిత. సుమతి. శోభారాణి. సరస్వతి. విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

(తెలంగాణ పత్రిక ఆగస్టు 15 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

అందుకు నిరంతర కృషి జరుగుతోంది ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎంపీ రామసహాయం పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొండబాల, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్వర్ణ కుమారి, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ, కాంగ్రెస్ నేతలు మానుకొండ, కొప్పుల చంద్రశేఖర్ తదితరులు ఖమ్మం: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా సుపరిపాలన అందిస్తోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తదితర నేతలతో కలిసి పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్లు పాలించిన గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నా ఎన్నికలకు ముందు ఇచ్చిన



హామీలన్నీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. రూ. 2లక్షల రుణ మాఫీ, రైతు భరోసా, ఖరీఫ్ సీజన్ కు అవసరమైన విత్తనాల సరఫరా, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్తు, విద్యార్థి, యువజనుల వికాసానికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీరు మారాలి రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ, రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని కోరుకుంటూ.. పెండింగ్ ప్రాజెక్టులు, నిధుల కోసం పలుమార్లు ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసినప్పటికీ.. అటు నుంచి సహకారం కరువైందని ఎంపీ రఘురాం రెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తీరు మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో.. మాజీ ఎమ్మెల్యే కొండబాల



కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, కాంగ్రెస్ నేతలు కొత్తా సీతారాములు, బెల్లం శ్రీనివాస్, దీపక్ చౌదరి, కొప్పుల చంద్రశేఖర్, మిక్కిలినేని నరేందర్, ప్రతిభా రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పలుచోట్ల వేడుకలకు హాజరు: పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో, కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో, నూతన బస్టాండ్ వద్ద నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంపీ రఘురాం రెడ్డి పాల్గొన్నారు.

# జలకళ సంతరించుకున్న మోయతుమ్మెద వాగు



-అలుగులు పారుతున్న చెక్ డ్యాములు

-వాగును సందర్శించి గంగమ్మకు పుష్పాభిషేకం చేసిన హరీశ్ రావు

-అక్కెనపల్లిలో దుర్గమ్మ దేవాలయం అభివృద్ధికి రూ.12 లక్షల ఉత్తర్వులు అందజేత

-గట్లమల్యాల, సిద్ధన్నపేట గ్రామాలలో నూతన వధూవరులకు ఆశీర్వాదం

నంగునూరు, ఆగస్టు 15(తెలంగాణ పత్రిక):

మోయ తుమ్మెద వాగు(అక్కెనపల్లి పెద్ద వాగు)జలకళ సంతరించుకుంది. ఈ వాగుపై నంగునూరు మండలంలో నిర్మించిన చెక్ డ్యామ్ ల మత్తడులు పరవళ్లు తొక్కుతున్నాయి. వాగు పరివాక ప్రాంతం



నుంచి వరద చేరడంతో వాగు ఉధృతంగా పారుతోంది. పెద్ద వాగుపై నిర్మించిన తొమ్మిది చెక్ డ్యామ్ ల అలుగులు పారుతున్నాయి. వాగు అలుగులు పారుతుండడంతో మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన వాగును సందర్శించి గంగమ్మకు పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ముందు చూపుతో ఉమ్మడి రాష్ట్రంలో ఈ వాగుపై చెక్ డ్యామ్ ల నిర్మాణం చేపట్టారని చెప్పారు. కేసీఆర్ స్ఫూర్తితో చెక్ డ్యాంల నిర్మాణం కొనసాగించి నంగునూరు మండలంలో ఖాతా, ఘనపురం, అక్కెనపల్లి, నంగునూరు, సిద్ధన్నపేట శివార్లలో తొమ్మిది చెక్



డ్యాంలను నిర్మించి ఉమ్మడి రాష్ట్రంలోనే ఈ ప్రాంత సాగు నీటి కొరతను తీర్చినట్లు తెలిపారు. ఈ చెక్ డ్యాంల వచ్చిన సత్ఫలితాలతో తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేసి తెలంగాణ సాగు నీటి కష్టాలను తీర్చారని చెప్పారు. నేడు కాళేశ్వరం ఫలితంతో తెలంగాణ సస్యశ్యామలం కావడం సంతృప్తి కలిగిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం అక్కెనపల్లి గ్రామంలో దుర్గమ్మ దేవాలయ అభివృద్ధికి రూ.12లక్షల మంజూరు ఉత్తర్వులను గ్రామస్తులకు అందజేశారు. గట్లమల్యాల, సిద్ధన్నపేట గ్రామాల్లో నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఆరోవ వార్డులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్..

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్15తెలంగాణ పత్రిక :

1947 ఆగస్ట్ 15 న భారతదేశం వందల ఏళ్ల బానిసత్వం నుంచి విముక్తి పొందింది పాండు యాదవ్ అన్నారు.79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆరోవ వార్డు లోని వివిధ ప్రాంతాలు లో బిఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్ హాజరై సీతారాంపూర్,భవానీ నగర్,సంతోషపురి కాలనీ,భారత్ అవెన్యూ,తాడ్‌బండ్, తవాయిపుర, కుమ్మరిగుట్ట,మహామాతాజీ నగర్,రెడ్డి



కాంపౌండ్,నందమూరినగర్, సెంటర్ పాయింట్,అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో స్థానికులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు.ఈ సందర్భంగా పాండు యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకొని, నేటి యువత దేశాభివృద్ధికి కృషి చేయాలని పాండు యాదవ్ అన్నారు.. ఈ సందర్భంగా చిన్నారులకు మిఠాయిలు, బిస్కెట్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తులసి ప్రకాష్



రావు, చిన్ని కృష్ణ,జైరామ్,శరత్, రంజిత్,మల్లేష్,శంకరయ్య,దీన గోపాల్ గౌడ్, వెంకటేష్,సాయిబాబా,మధు యాదవ్, శ్రీకాంత్, సాయిరెడ్డి,సంగీత,యూనస్, ఫిరోజ్,జగదీష్, శ్రీశైలం యాదవ్,బాలరాజ్, కిషోర్,నరేష్,ఉమాకాంత్,రాజు,44 టోపీ రెడ్డి,మార్షల్,ప్రకాష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు..

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు







- ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు మూడు కోట్ల 80 లక్షల రుణాల చెక్కు ను అందజేత
-మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- ఉత్సాహంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు
- పాల్గొన్న కలెక్టర్ ,ఎంపీ,ఎమ్మెల్సీ ,ఎమ్మెల్యేలు

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఆగస్టు 15:

79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. నల్గొండ జిల్లా అభివృద్ధికి అమలు చేస్తున్న కార్యక్రమాలను తన సందేశం ద్వారా జిల్లా ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వతంత్ర సమరయోధులను సన్మానించారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. అంతేకాక డిఆర్డిఓ ద్వారా స్త్రీ నిధి కింద 349 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలను మహిళా సంఘాలకు అందజేశారు. అలాగే ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు మూడు కోట్ల 80 లక్షల రుణాల చెక్కును అందజేశారు. దీంతోపాటు పరిశ్రమల శాఖ కింద టీ ప్రైడ్ ద్వారా నలుగురికి కోటి 48 రూపాయల చెక్కును, మెప్మా కింద 12 కోట్ల 98 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలను అందజేశారు.కాగా వివిధ శాఖలు వారి అభివృద్ధిని తెలిపే విధంగా 12 స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాక వివిధ శాఖలు తెలిపేలా శకటాలను ఏర్పాటు చేశారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.స్వతంత్ర దినోత్సవ వేడుకలలో నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం,నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎం ఏ, ఆఫీజ్ ఖాన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ,జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,అదనపు ఎస్పీ రమేష్, ఏసిపి మౌనిక, జిల్లా సీనియర్ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు ,హాజరయ్యారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

-రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

గంభీరావుపేట తెలంగాణ ఆగస్టు 15

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో మారుతి రెడ్డి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజేందర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై రమాకాంత్ గ్రామపంచాయతీలో స్పెషల్ అధికారి రాజేందర్ ప్రధాన కూడలి గాంధీ చౌక్, అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు విగ్రహాల వద్ద వినీల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



హమీద్ , బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్ తోపాటు ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం ఆనాడు పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల పోరాట స్ఫూర్తిని వారు కొనియాడారు. అనంతరం కార్యాలయాల్లో స్వీట్లు పంచి ఒకరినొకరు స్వాతంత్ర్య



దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది, పోలీసులు, మండల నాయకులు, యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో మహనీయుల త్యాగ ఫలం : జంపన ప్రతాప్

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్15తెలంగాణ పత్రిక :

భారత స్వాతంత్ర ఉద్యమం అలుపెరుగని పోరాటమని,త్యాగాలకు ప్రతీక అన్ని జంపన ప్రతాప్ అన్నారు.79 వ స్వాత్యంత్ర దినోత్సవం పురష్కరించుకొని కంటోన్మెంట్ బోర్డు పరిధిలో వాడవాడాలా శుక్రవారం మువన్నెల జెండా రెపరెపలాడింది. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ఒకటవ వార్డు పరిధిలోని న్యూ బోయినపల్లి, బాపూజీనగర్,కడక్ పుర, నేతాజీనగర్, సంజీవయ్య నగర్,కంసారి బజార్,చిన్నతోకట్ట, ఆరోవ వార్డు పరిధిలోని సీతారాపురం,గణేష్ కాలనీ, డైమండ పాయింట్ హాకర్స్ అసోసియేషన్, సెంటర్ పాయింట్,మూడవ వార్డు పరిధిలోని మస్తానా చౌరస్తా,మడఫోర్ట్ ఓల్డ్







బస్తీ, మడఫోర్ట్ అంబేద్కర్ నగర్,బాలంరాయి,ఈద్గా, అంబేద్కర్ నగర్,బస్తిల్లో జాతీయ పతాకం ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలంతో సిద్ధించిన స్వసంత్రం వల్ల మనం స్వేచ్ఛగా ఉంటున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు మహనీయులను స్మరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు మిఠాయిలు, బిస్కెట్ ప్యాకెట్లు,ఫ్యూటి లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేపీ యువసేన,రాణా ప్రతాప్ యువసేన ప్రతినిధులు,వివిధ బస్తి నాయకులు,కాలనీలా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# ఎల్లారెడ్డి నియోజకవర్గ గ్రామ కార్యదర్శులను గౌరవించిన ఎమ్మెల్యే

-తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి కార్యక్రమం తొలిసారి

కామారెడ్డి ,ఆగస్టు 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో బహుశా మొట్ట మొదటి సారిగా ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని విజయవంతంగా అమలు చేసి గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చిన గ్రామ పంచాయితీ కార్యదర్శులను గౌరవించి, అభినందన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో గ్రామ కార్యదర్శుల పాత్ర అమోఘమని ప్రశంసించారు. గత ప్రభుత్వంలో ఎల్లారెడ్డి నియోజకవర్గానికి ఒక్క డబుల్ బెడ్రూమ్ ఇల్లు కూడా మంజూరు కాలేదని, వందలాది నిరుపేద కుటుంబాలు ఇల్లు లేక తీవ్రంగా ఇబ్బంది పడ్డారని విమర్శించారు. తాను పదవిలోకి వచ్చిన 20 నెలల వ్యవధిలోనే 3,500 ఇళ్లను ఇంద్రమ్మ హౌసింగ్ పథకం కింద మంజూరు చేయించామని, లబ్దిదారుల ఖాతాల్లో బిల్లులు కూడా జమ అయ్యాయని తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు హౌసింగ్ కార్పొరేషన్ ఎండిలను కలిసి మరిన్ని ఇళ్లను ఎల్లారెడ్డి నియోజకవర్గానికి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు



# పాలకుర్తి ఎమ్మెల్యేను కలిసిన మండల కాంగ్రెస్ శ్రేణులు

దేవరుప్పుల, ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక):

మండల కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు వారు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నేతలు స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో గ్రామాల్లోని పరిస్థితులను ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ ముఖ్యులు బాగా కష్టపడాలని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మండల ముఖ్య శ్రేణులంతా ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటించి తనకు ఫోన్ ద్వారా పరిస్థితులను వివరించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, నాయకులు ఓ డపల్లి రవీందర్, రెడ్డి రాజుల రమేష్, సురేష్, అశోక్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



భిక్నూర్ టౌన్, ఆగస్ట్ 15 (తెలంగాణ పత్రిక )

భిక్కనూర్ మండల కేంద్రల్లో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా భిక్కనూర్ మండలంలోని చౌరస్తా వద్ద జాతీయ జండా ఎగర వేయడం జరిగింది. స్వాతంత్ర సమరంలో ఎంతోమంది వీరుల త్యాగఫలం అని వారిని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేసారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి తిరుమలేష్ పొన్నాల రంజిత్ జిల్లా కార్యదర్శి బసవ రెడ్డి యాదగిరి గౌడ్ శ్రీనివాస్ రెడ్డి పిట్ల రాజయ్య విలాస్ రెడ్డి నర్సారెడ్డి మహేందర్ రెడ్డి అనిల్ గ్రామ అధ్యక్షులు మరియు జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,15(తెలంగాణ పత్రిక):



ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ సూచించారు. మాసాయిపేట మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ రైతు ఆగ్రో సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. చెరువుల నిలువలు, రికార్డులు పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారమే ఎరువులు విక్రయించాలని సూచించారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్, రామాయంపేట ఇన్చార్జి ఏ డి ఏ రాజ్ నారాయణ, ఏవోటెక్ యాదగిరి, ఏఈఓ రజిత తదితరులు పాల్గొన్నారు

## అఖిల భారత యాదవ మహాసభ, హుస్నాబాద్ నియోజకవర్గం

హుస్నాబాద్..15.. తెలంగాణ పత్రిక.



తేది:15.08.2025 శుక్రవారం రోజున మధ్యాహ్నం 2గంటలకు అమర యాదవ సైనికులకు నివాళి అర్పించే కార్యక్రమం హుస్నాబాద్ పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా లో నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ కూడ ఉంటుంది. యాదవ బంధువులు అందరూ తప్పకుండ హాజరు కాగలరు. 1962లో భారత్, చైనా యుద్ధం లో 114 మంది యాదవ సైనికులు అమరులయినారు. రిజెంగ్లా ప్రాంతం లో అమరులయినారు. ఈ ప్రాంతం లడక్ కాశ్మీర్ లో కలదు. అక్కడి నుండి అమరుల మట్టి ని కలశం రూపంలో తీసుకొని యాత్ర గా వస్తున్నారు. ఈ యాత్ర బీహార్ రాష్ట్రము నుండి ప్రారంభమై అన్ని రాష్ట్రాల గుండాప్రయాణిస్తూ మన రాష్ట్రము నకు వచ్చినది. రేపు అనగా శుక్రవారం రోజున మన హుస్నాబాద్ కు వస్తున్నది. నివాళి అర్పించడానికి ప్రతి యాదవుడు రావాల్సింది గా శనార్తి..

## గొల్లపల్లి మండలం కేంద్రంలో లో ఘనంగా 79,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

-గ్రామాలలో పండుగ వలే సాగిన జెండా ఆవిష్కరణలు

గొల్లపల్లి, ఆగస్టు 15 తెలంగాణ పత్రిక





గొల్లపల్లి మండల వ్యాప్తంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆగస్టు 15 శుక్రవారం 27 గ్రామాలలో కన్నుల పండుగ వలే జరుపుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం లో మాజీ మమ్మద్ అబ్దుల్లా ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి కిషోర్, మండల విద్యాధికారి రాజన్న, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కృష్ణా సాగర్ రెడ్డి,జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య, జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ , మార్కెట్ చైర్మన్ భీమసంతోష్ ,సింగిల్ విండో చైర్మన్ రాజు సుమన్ రావు మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ రవిశంకర్ ,కేజీబీవీలో స్పెషల్ ఆఫీసర్ పద్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీకాంత్, వెటర్ని డాక్టర్ రవీందర్, పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి,ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో జాతీయ జెండానుఎగరవేశారు.అంగన్వాడీ కేంద్రాలలో టీచర్లు జాతీయ జెండాను ఎగరవేయగా, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు జెండాను ఎగరవేసి జెండా వందనం చేస్తూ, జనగణమనను ఆలపిస్తూ, స్వీట్లు పంచుతూ దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం జాతీయ గీతం ఆలపించిన విద్యార్థులకు తాసిల్దార్ బుక్కులు, పెన్నులు అందజేశారు.ఈ కార్యక్రమాలల సూపరింటెండెంట్ రవీందర్, ఆర్ఐలు అనూష జీవన్,రెవెన్యూ సిబ్బంది, వివిధ కార్యాలయాల సిబ్బంది, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు పోలీస్ సిబ్బంది, విద్యార్థులు ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

### తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో
# ఎగిసిన మువ్వన్నెల జెండా

-స్వాతంత్ర పోరాటంలో నెలకొరిగిన మహానుభావులు ఎందరో

-అధ్యక్షులు తొగరి కరుణాకర్



వేములవాడ,ఆగస్టు,15, తెలంగాణ పత్రిక.

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వేములవాడ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. నియోజకవర్గ అధ్యక్షులు తొగరి కరుణాకర్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి పొందడానికి దేశభక్తులేందరో నెలకొరిగారన్నారు. ఎందరో ప్రాణ త్యాగం ఫలితం నేటి స్వాతంత్ర దినోత్సవం అని తెలిపారు. ప్రతి భారతీయుడు స్వాతంత్ర దినోత్సవాన్ని వేడుకను విధిగా జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జెండా ఎగరేసి వందనం చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పెరుక రవి, కార్యదర్శి నందగిరి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు కవ్వాల సురేందర్, అవధూత శ్రీధర్, ఏం ఏ రఫీక్, గొల్లపల్లి వేణు, బిక్షపతి, సయ్యద్ షబ్బీర్, చింతల శ్రీనివాస్, కళ్యాడపు వెంకటమల్లు, నిమ్మశెట్టి రాజు, మోటం సంజీవ్, మరుపాక నాగార్జున, చిర్రం ప్రసాద్, బండ మల్లేశం, మండలోజు శ్రీధర్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## బిసి ఎస్సి ఎస్టీ కార్యవర్గం ఎన్నిక

బోయినపల్లి (తెలంగాణ పత్రిక, ఆగస్టు 15)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలో ఈ రోజు బిసి ఎస్సి ఎస్టీ నూతన కార్యవర్గం శుక్రవారం ఏర్పాటు చేసుకొని అధ్యక్షులు గా మడిశెట్టి గంగయ్య, ఉపాధ్యక్షులు గా కొంకటి దిలీప్, ప్రధాన కార్యదర్శి గా కట్కూరి సుధాకర్, ఉపాధ్యక్షులు గా బుర్గ మోహన్, కొశాధికారి గా బత్తిని అనిల్, కార్యవర్గ సభ్యులు గా కట్కూరి ఆంజనేయులు, కుర్మా రవి, మనోహర్, ముత్తయ్య, తదితరులు లను ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలకు కుర్చీలు బెంచీల వితరణ

వనపర్తి జిల్లా,తెలంగాణ పత్రిక చిన్నంబావి మండలం తేదీ ఆగస్టు 15



చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం గ్రామ ఉన్నత పాఠశాలకు శుక్రవారం 2004- 05 పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో పాఠశాలకు కుర్చీలు,బెంచీలను వితరణగా అందజేశారు.అనంతరం పూర్వవిద్యార్థులు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పాఠశాలకు రావడం చాలా సంతోషంగా ఉందని, పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా చేయుటనందిస్తామని,గతంలో పాఠశాలల్లో పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో పాఠశాలకు కొంత సామగ్రిని వితరణగా ఇవ్వాలని నిర్ణయించుకున్నామని దానిలో భాగంగా ఇచ్చామని అన్నారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం విజయవర్ధినీ,పాఠశాల సిబ్బంది,విద్యార్థులు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజంపేటలో వీధి కుక్కల దాడిలో గాయపడ్డ విద్యార్థి

కామారెడ్డి , ఆగస్టు 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణంలో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. చిన్నారులు, పెద్దలు అనే తేడా లేకుండా దాడులకు పాల్పడుతున్నాయి. శుక్రవారం కామారెడ్డి పట్టణంలో నీ పలు కాలనీలలో పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. పలు కాలనీల్లో పలువురిపై దాడికి పాల్పడింది. పిచ్చికుక్క దాడిలో దాదాపు 20 మందికి గాయలైనట్టుగా తెలుస్తోంది. గాయపడిన వారు జిల్లా ఆస్పత్రికి చికిత్స కోసం పరిగెత్తారు.

## వేములవాడ ప్రెస్ క్లబ్ నుండి ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సహాయం

వేములవాడ,ఆగస్టు,15, తెలంగాణ పత్రిక.



వేములవాడ పట్టణానికి చెందిన, సిరిసిల్లలో టీవీ9 రిపోర్టర్‌గా విధులు నిర్వహించిన గర్దాస్ ప్రసాద్ గుండెపోటుతో ఇటీవల అకాల మరణం చెందారు. ఈ నేపథ్యంలో, శుక్రవారం వేములవాడ ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రసాద్ కుటుంబానికి రూ.44 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సహాయాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ, జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ, ఆపద సమయంలో తోటి జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలబడటం ప్రతి జర్నలిస్టు బాధ్యత అని పేర్కొన్నారు. ఎవరైనా కష్టాల్లో ఉన్నప్పుడు జర్నలిస్టులందరూ సమైక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు భాస్కర్ రెడ్డి పాశం, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు సయ్యద్ అలీ, ప్రధాన కార్యదర్శి జితేందర్, విష్ణు, రియాజ్‌తో పాటు పలు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

యాదాద్రి జిల్లా తుర్కపల్లి,ఆగస్టు15 (తెలంగాణ పత్రిక)



తుర్కపల్లి మండల కేంద్రంతోపాటు, అన్ని గ్రామాల్లో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దేశ్య నాయక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, పశు వైద్యశాలలో డాక్టర్ రామచంద్రారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రుచిరా రెడ్డి ,పోలీస్ స్టేషన్లో ఎస్సై తక్యుద్దీన్, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏఈ బిక్షపతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ రెడ్డి, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం రమణ, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శైలజ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో కరస్పాండెంట్ దశరథ గౌడ్, పడాల హైస్కూల్లో హెచ్ఎం నర్సింహారెడ్డి,అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లు, శ్రీ గురు రాఘవేంద్ర ఆటో యూనియన్ కార్యాలయంలో అధ్యక్షుడు గుండెబోయిన బలరాం ,అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు అన్ని గ్రామాల్లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

-ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 15 :-

79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీలకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వారికి మిఠాయిలు పంచి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల పోరాటం, ప్రాణ త్యాగలతో సాధించబడిన దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ సర్పంచ్ సురేందర్, మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, ఎలుక రాజు, సదానంద్, సుధీర్ రెడ్డి, ప్రవీణ్, ప్రశాంత్ గార్లతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హమాలీ కార్యాలయం ముందు జాతీయ జెండాను ఆవిష్కరించిన పొలాస నరేందర్

వేములవాడ, ఆగస్టు,15,తెలంగాణ పత్రిక.

స్వాతంత్ర్య ఫలాలు,రాజ్యాంగ ఫలాలు జనాభా దామాషా ప్రకారం బడుగు బలహీనవర్గాలకు,అట్టడుగు వర్గాలకు,దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వర్గాలకు అందాలన్నదే స్వాతంత్ర్య సమరయోధుల ఆశయం వారి లక్ష్యం.ఈ రోజు 79' వ ' భారత స్వాతంత్ర్య దినోత్సవం శుభసంధర్భంగా,వేములవాడ పట్టణంలో బై పాస్ రోడ్డులోని హమాలీ కార్మిక కార్యాలయం ముందున సంఘ గౌరవ అధ్యక్షులు పొలాస నరేందర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.బ్రిటీష్ వారు వ్యాపారం కోసం మనదేశానికి వచ్చి 200 సం!!మన దేశంలోనే తిష్ట వేసి,మన దేశాన్ని ఆక్రమించుకొని,మనను అష్టకష్టాలు పెట్టి,మన శ్రమను దోసుకొని,మన దేశ సంపదను బ్రిటీష్ దేశానికి తరలించుకుంటున్న సందర్భంగా,మన దేశ సంపదను బ్రిటీష్ దేశానికి తరలించవద్దని,మన దేశం విడిచి వెళ్లాలని ఎంతో మంది మహాను బావులు పోరాటాలు చేసి



,పోరాటంలో వారి ప్రానాలను,భార్య పిల్లలను,ఆస్తులను కోల్పోవడమే కాకుండా,చిత్రహింసలకు గురైనారని,ఏండ్ల తరబడి జైళ్లలో మగ్గినారని,బ్రిటీష్ వారి లాటీలకు, తూటాలకు ఎదురు నిలిచి 15 ఆగష్టు 1947 న మనకు స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెట్టిన మహానుభావుల కృషిని,త్యాగాలను పొలాస నరేందర్ కొనియాడారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలర్పించిన ఆ మహనీయులకు హమాలీ కార్మిక సంఘం ఘనంగా నివాళులు అర్పించారు.స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను,ఆదర్శాలను,సిద్ధాంతాలను కొనసాగించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరుతూ,స్వాతంత్ర్య ఫలాలు,రాజ్యాంగ ఫలాలు జనాభా దామాషా ప్రకారం బడుగు బలహనవర్గాలకు,అట్టడుగు వర్గాల వారికి దారిద్ర్య రేఖకు దిగువనున్న వారికి అందాలని,అప్పుడే స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలర్పించిన మహనీయుల కళలు,ఆశయాలు నెరవేరుతాయని నరేందర్ అన్నారు.జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పొలాస నరేందర్ సంఘ గౌరవ అధ్యక్షులతోపాటుగా, హమాలీ కార్మిక సంఘం అధ్యక్షులు గజ్జెల శేఖర్,ప్రధాన కార్యదర్శి గుండం బాలయ్య సంఘ నాయకులు ముక్కెర స్వామి,శంకర్,రాజయ్య,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర దినోత్సవం రోజు మాచారెడ్డి లో విచ్చలవిడిగా కల్తీ కల్లు అమ్మకాలు

-పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు

కామారెడ్డి ,ఆగస్టు 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం ఎక్స్ రోడ్డు లో గల కల్లు డిపో ముందు ఒక చిన్న షాప్ ముందు అమ్ముతున్న వ్యక్తి, మీడియను చూడగానే కల్లు అమ్ముతున్న వ్యక్తి పారిపోయాడు. ఇట్టి విషయం పైన మాచారెడ్డి ఎస్సై అనిల్ గారికి ఫోన్ చేయడంతో వారి పోలీస్ సిబ్బందిని పంపించి అక్కడ ఉన్న కల్లు ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇదే డిపోలో గత మూడు, నాలుగు నెల క్రితం డిపోలో మైనర్ బాలురులకు కల్లు అమ్ముతున్నారన్న



సమాచారం తెలుసుకున్న ఏ.ఎస్పీ చైతన్య రెడ్డి మూడు రోజుల పాటు డిపోను సీజ్ చేసి కేసు కూడా నమోదు చేయడం జరిగింది. అంత జరిగిన కూడా స్వాతంత్ర దినోత్సవం రోజు కూడా కల్లు డిపో ముందు ఒక చిన్న కోక ముందు కల్లు ప్యాకెట్లు అమ్మడం అనేది ఒక చర్చనీయంగా మారింది. ఎక్సైజ్ శాఖ అధికారులు స్వతంత్ర దినోత్సవం రోజు ఎట్టి పరిస్థితులలో కూడా కల్లు అమ్మకాల ప్యాకెట్లు అమ్మ కూడదని నిబంధనలు ఉన్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులను లెక్కచేయకుండా కల్తీ కల్లు అమ్ముతున్న వైనం. స్వతంత్ర దినోత్సవం రోజు కూడా కల్లు ప్యాకెట్లు అమ్మిన డిపో పైన కల్లు ప్యాకెట్లు అమ్మిన వ్యక్తి పైన ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

## ప్రణవ్ బాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రశాంత్ పటేల్

వీణవంక ప్రతినిధి, ఆగస్టు15( తెలంగాణ పత్రిక).



కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ కు కాంగ్రెస్ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఉదయం సింగాపురంలోని ప్రణవ్ నివాసానికి వెళ్లి, ప్రణవ్ బాబుకు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా యువ నేత ప్రశాంత్ మాట్లాడుతూ.. ప్రణవ్ నాయకత్వంలో హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో హుజురాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందుతారని, పేదల పక్షాన నిలబడే నికార్సైన రాజకీయ నాయకుడని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మైక్ సెట్ బహూకరించిన పూర్వ విద్యార్థులు

యాదాద్రి జిల్లా తుర్కపల్లి,ఆగస్టు15 (తెలంగాణ పత్రిక)



తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000 - 2001 సంవత్సర పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు 35 వేల రూపాయల విలువగల మైక్ సెట్ ను శుక్రవారం బహూకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నీరజ మాట్లాడుతూ పాఠశాలకు దాతలు మైక్ సెట్ బహూకరించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మైక్ సెట్ దాతలు రేకల పోచయ్య, భూక్య రవీందర్ నాయక్ ,శంకర్ నాయక్ ,వెంకటేశం, చిక్కబాబు, డి బాబు, ఎండి బాబర్, ఇంద్రపాల శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# సౌత్ క్యాంపస్ లో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవం

కామారెడ్డి ,ఆగస్టు 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం బేసిక్ వద్దగల తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ మూడు రంగుల జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 200 సంవత్సరాలు బ్రిటీష్ వలసవాద పాలనలో ఉన్న భారతదేశం ఎందరో అమరవీరుల త్యాగ ఫలితంగా ఎన్నో పోరాటాల ఫలితంగా స్వాతంత్రాన్ని సాధించుకుందని అన్నారు. ఝూన్సీ లక్ష్మీబాయి, మహాత్మా గాంధీ, భగత్ సింగ్ సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎందరో స్వాతంత్ర వీరులు ఈ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించారని గుర్తు చేశారు.స్వరాజ్యం సాధించుకున్నాక నూతన రాజ్యాంగాన్ని ఏర్పరచుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా భారత దేశం సాగుతుందని తెలిపారు. దేశ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.రాజేశ్వరి, హాస్టల్ వార్డెన్ లు డా.సునీత,డా.యాలాద్రి, అధ్యాపకులు డా.మోహన్ బాబు, డా.లలిత,డా.హరిత,డా.ప్రతిజ్ఞ, డా.అంజయ్య,డా.నాగరాజు,డా.నారాయణ, డా.శర్మ, డా.సంతోష్ గౌడ్ పోతన్న ,సునీల్ ,శ్రీకాంత్ హాస్టల్ కేర్ టికెట్ లు వేణు,హారిక,సిబ్బంది బాలరాజు,స్వామి,రాజేశ్వర్,రవి, సత్తయ్య విద్యార్థులు పాల్గొన్నారు.



# సౌత్ క్యాంపస్ లో జాతీయ సామాజిక కార్య వారోత్సవం ప్రారంభం

కామారెడ్డి ,ఆగస్టు 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో 6వ జాతీయ సామాజిక కార్య వారోత్సవం - 2025ను ఎంతో ఉత్సాహంతో ప్రారంభించారు. ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ నేతృత్వంలో జాతీయ జెండా ఎగురవేసిన తర్వాత ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఆయన జాతీయ గర్వం మరియు సామాజిక బాధ్యతపై స్ఫూర్తిదాయకమైన సందేశంతో సభను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రారంభ సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రాజేశ్వరి, సోషల్ వర్క్ విభాగాధిపతి డాక్టర్ అంజయ్య బండెల సోషల్ వర్క్ విభాగాధిపతి ఇతర విభాగాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు. 6 వ జాతీయ సామాజిక కార్య వారోత్సవాన్ని డాక్టర్ అంజయ్య బండెల అధికారికంగా ప్రారంభించారు, ఆయన జాతీయ సామాజిక కార్య వారోత్సవం



ఆచరించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు మరియు ఈ సంవత్సరం ఇతివృత్తాన్ని పరిచయం చేశారు: ఆరోగ్య సంరక్షణలో సామాజిక కార్యంసంరక్షణ మరియు కరుణను పెంపొందించడం" గురించి వివరించారు. వచ్చే ఏడాది నుండి, ఉత్తమ విద్యార్థి సామాజిక కార్యకర్త, ఫీల్డ్ వర్క్‌లో ఉత్తమ విద్యార్థి మరియు పరిశోధనలో ఉత్తమ విద్యార్థికి అవార్డులు ప్రదానం చేయనున్నట్లు కూడా ఆయన ప్రకటించారు. డాక్టర్ రాజేశ్వరి వైస్ ప్రిన్సిపల్,సోషల్ వర్క్ విభాగం పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు మాట్లాడుతూ ఒక వారం పాటు జరిగే కార్యక్రమ షెడ్యూల్ గురించి వివరించారు. అలాగే ఆరోగ్య సంరక్షణ నిపుణులు సామాజిక కార్యకర్తలలో ఆరోగ్య సంరక్షణ మరియు కరుణ యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ ఈ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మరియు సామాజిక కార్య విద్యార్థులు క్షేత్ర స్థాయిలో చురుకుగా పాల్గొనాలని, ఆరోగ్య సమస్యల డేటాబేస్‌ను రూపొందించడంపై దృష్టి సారించి, ఎంపిక చేసిన గ్రామాలలో ఇతర ఏజెన్సీల మద్దతుతో పరిష్కరించడానికి ప్రయత్నించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్, వైస్-ప్రిన్సిపాల్ మరియు విభాగాధిపతి సంయుక్తంగా వివిధ విభాగాల అధ్యాపకులు మరియు బోధనేతర మరియు విద్యార్థుల సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ నాగరాజు, డాక్టర్ హరిత, డాక్టర్ లలిత, డాక్టర్ ప్రతిజ్ఞ, డాక్టర్ యాలాద్రి, ఇతర బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థి సామాజిక కార్యకర్తలు వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇచ్చోడ లో ఘనంగా 79 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగస్టు 15:-

అదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండలం లోని పలు గ్రామాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా... ఎందరో మహనీయుల త్యాగాల ఫలమే మన స్వేచ్ఛ స్వాతంత్ర్య వారి పుణ్యమే..... ఆ మహనీయులే లేకుంటే వారి ఆత్మ బలిదానాలతోనే ... మనకు స్వాతంత్ర్య వచ్చింది. ఎందరో మహనీయులు మన దేశం కోసం వారి ప్రాణ త్యాగాలు చేయడం వలనే మనకు ఈ స్వేచ్ఛ స్వాతంత్ర్య వచ్చి 79 అయినా మన భారతదేశంలో పలుచోట్ల ఇంకా కటిక పేదరికమే మోసాలు.. నేరాలు.. నేటికీ పెరిగిపోతూనే ఉన్నాయి... ఆనాడు 200 సంవత్సరాల బానిసత్వం నుంచి విదేశీ



పరిపాలన నుంచి స్వాతంత్రం సంపాదించుకుందని దీనికి అనేకమంది వీరుల త్యాగధనుల పోరాట ఫలితమేనని తెలియజేశారు. భారతీయులందరూ స్వాతంత్ర ఫలాలను అనుభవిస్తూ ఆ స్వతంత్రాన్ని కాపాడుకుంటూ భారత దేశ అభివృద్ధికి పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. భారతదేశం ఆపరేషన్ సింధూర్ ద్వారా శత్రు దేశాలకు గట్టి జవాబు ఇచ్చిందని తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇచ్చోడ ఏర్పడి సంవత్సరాలయిందని కళాశాల ప్రగతి పథంలో పయనిస్తుందని కళాశాల యొక్క అడ్మిషన్లు 260 దాటాయని తెలియజేశారు. రానున్న కాలంలో అందరి సహకారంతో కళాశాలను మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం సరస్వతి, ఆంటీ డ్రగ్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ వి. మధు ఐ. క్యూ. ఏ. సి మీ .సమన్వయకర్త శ్రీ దయాకర్, దోస్త్ కోఆర్డినేటర్ శ్రీమతి సరిత రాణి ఎగ్జామినేషన్ కూడా కోఆర్డినేటర్ శ్రీ ప్రభాత్ రావు, స్కాలర్షిప్స్ కోఆర్డినేటర్ శ్రీ విజయ్ కుమార్ మరియు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లింగం కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

అనంతగిరి : ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక)

లింగం కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని డాక్టర్ సుబ్బారావు అన్నారు.79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా లింగం కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ ను మండల పరిధిలోని మొగలాయి కోట గ్రామంలో ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాలకు ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ సిస్టమ్ బహుకరించారు.ఈ సందర్భంగా డా.సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులకు తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ సిస్టమ్ అందజేయడమే కాక జీవిత కాలం ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ సిస్టమ్ భాధ్యత తీసుకోవడం హర్షణీయం అన్నారు.సామాజిక సేవా కార్యక్రమాలు నిర్విరామంగా అందించే లక్ష్యంతో ఫౌండేషన్ ప్రారంభించడం శుభపరిణామం అన్నారు.లింగం కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ ప్రారంభంకు ముందే వారి జ్ఞాపకార్థంగా వారసులు గ్రామంలో 5లక్షల



వ్యయంతో కళావేదికను నిర్మించడమే కాకుండా గ్రామంలో ఓ పేద కుటుంబానికి చెందిన వ్యక్తికి ఆరోగ్య ఖర్చులను అందజేసి ఆ కుటుంబానకి ఆసరాగా నిలబడ్డారన్నారు.చేయూత సేవలు మాటల్లో చెప్పలేనిదని,చేతుల్లో చేసి చూపించడం అభినందనీయమన్నారు.ఫౌండేషన్ పేరుతో పేదల కుటుంబాలు వెలుగులు నింపుతూ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజలందరి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.లింగం కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ లింగం రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల స్ఫూర్తితో లింగ యమున జయరెడ్డి సహకారంతో పేదలకు చేయూత అందించాలనే ఫౌండేషన్ స్థాపించినట్లు ఆయన తెలిపారు.నిస్వార్థ సేవే ఏకైక నినాదంతో ఫౌండేషన్ కార్యకలాపాలు కొనసాగుతాయని అన్నారు.మత,కుల,రాజకీయ నేపథ్యంతో సంబంధం లేకుండా కేవలం సమాజ సేవ కోసం ఆవిర్భావించిన ఫౌండేషన్ అందుకు అనుగుణంగానే సేవా తత్పరతను చాటిచెబుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,గ్రామ పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, సింగారెడ్డి నారాయణరెడ్డి,సింగారెడ్డి రోషి రెడ్డి,గాయం అప్పి రెడ్డి, సింగారెడ్డీ శివనారాయణ రెడ్డి,కోంద్రు అనిల్,లింగహనుమారెడ్డి,జయరాజు,శ్రీకాంత్,మధు,వెంకటేశ్వర్లు,లింగా జానికమ్మ, లింగ రామతారక,వెనెపల్లి చంద్రావు, విజయ రావు,లింగా చైతన్య,లింగా రాజశేఖర్ రెడ్డి,లింగా బిక్షం రెడ్డి పాల్గొన్నారు.



యాదాద్రి జిల్లా తుర్కపల్లి, ఆగస్టు 15(తెలంగాణ పత్రిక)

79వ భారత స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తుర్కపల్లి మండల ములకలపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కూరేళ్ల నాగరాజు కు ప్రశంస పత్రాన్నీ తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు అందజేశారు.

# ఎస్సీ ఇందిరా కాలనీలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కోదాడ : ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక).





79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామ ఎస్సీ ఇందిరా కాలనీ నందు ఏర్పాటు చేసినటువంటి జాతీయ పతాకాన్ని పిడమర్తి వెంకట్రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు ఈర్ల సీతారామి రెడ్డి, మాజీ ఎంపీటీసీ సింగారెడ్డి, హిమబిందు సుమన్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి, మాజీ చైర్మన్ ఇర్ల నారపరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు జె. నాగప్రసాద్, గ్రామ ఉపాధ్యక్షుడు బండి చిన్న కోటయ్య, పిడిమర్తి చిన్న, వెంకట్ రాములు, పెరమర్తి బుచ్చయ్యలూ , బండి సత్యం బలుగురు దుర్గయ్య, బలుగూరు సామేలు, గ్రామ పెద్దలు మరియు కాలనీవాసులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బొంకూరులో కూలిన ఇల్లు తప్పిన ప్రమాదం

ఆగస్టు, 15 గద్వాల్/ఉండవెల్లి (తెలంగాణ పత్రిక)



జోగులంబ గద్వాల్ జిల్లాఉండవెల్లి మండలం బొంకూరు గ్రామంలో ఇల్లు కూలిందని గ్రామస్థులు తెలిపారు.మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు గ్రామానికి చెందిన శరవయ్య ఆచారి ఇల్లు లోపలి భాగం మొత్తం కూలింది.ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇల్లు కూలడంతో దిక్కుతోచని స్థితిలో బాధిత కుటుంబం ఉంది. ప్రభుత్వం ఇందిరమ్మ ఇచ్చి ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# కెనరా బ్యాంక్ సహకారంతో నిరుపేదలకు ప్రోత్సాహకాలు



కామారెడ్డి, ఆగస్టు 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ కెనరా బ్యాంకు సహకారం తో దోమకొండ లోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిరుపేదలైన షెడ్యూల్ కులాల విద్యార్థినియుల కు 5,వ తరగతి నుండి 10 వ తరగతి వరకూ ఒక్కో తరగతి నుండి ఒక్కరు చొప్పున 6 మంది విద్యార్థులకు ఆర్థిక సహాయం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ దోమకొండ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శరత్ గ, ఉపాద్యాయులు పిల్లలు హాజరైనారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 15.



కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో తహసిల్దార్ మండల ప్రజా పరిషత్ మండల సమైక్య మార్కెట్ కమిటీ రైతు వేదిక కార్యాలయాల్లో సహకార సంఘంలో పోలీస్ స్టేషన్లో గ్రామపంచాయతీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల మైనార్టీ జూనియర్ కళాశాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధికారులు జాతీయ జెండాలను ఎగరవేశారు. పలు శాఖల అధికారులు మాట్లాడుతూ... స్వాతంత్ర వీరులు దేశ స్వతంత్రం కోసం ప్రాణాలను అర్పించాలని గుర్తు చేశారు. భారతదేశంలో ఎందరో అమరవీరుల త్యాగ ఫలితంగా స్వాతంత్రాన్ని సాధించుకున్నామని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో వివిధ శాఖల అధికారులు, ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హన్మంతు వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి మాజీ ప్రజా ప్రతినిధులు పత్తి లక్ష్మణ్ గంగాధర్ దేశాయి షహీద్ హుస్సేన్ బర్ల మధుకర్ వేముల నవీన్ అఫ్జల్ ఖాన్ ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజన్



## స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా దుప్పట్ల పంపిణీ

ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 15:




టి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాదినేని అశోక్ గారు స్వతంత్ర దినోత్సవ సందర్భంగా నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు మరియు ఇటీవలే అనారోగ్య తో బాధపడుతున్న కుటుంబాలకు దుప్పట్లు మరియు 25 కేజీలు బియ్యం ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిర్రా వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ వేముల రమేష్, మాదినేని సాయి, అమరనేని వెంకటేశ్వర్లు,పూర్ణ కంటి నాగరాజు, దుగ్గిరాల రమేష్, కొంగర శీను, వసంత వెంకటి తదితరులు పాల్గొన్నారు

## 79 వసంతాల స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

సత్తుపల్లి, ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక)



సత్తుపల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో శుక్రవారం 79 వసంతాల స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పార్టీ సీనియర్ నాయకులు చెక్కా మధుసూదన్ రావు, పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్ పాల్గొని శ్రీ త్రివర్ణ పతాకం ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మట్ట ప్రసాద్, పాలకొల్లు శ్రీనివాస్, నాగ స్వామి, మన్నిన నరసింహమూర్తి, రహమతుల్ల, శివ సాయి, శేషగిరిరావు, మంద శివ, సాయి శివ, గణేష్, కార్తీక్,అశోక్, రాజా వర్ధన్, శివకృష్ణ, అంజిబాబు, సాయిచంద్ర, అబుత రావు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నఎమ్మెల్యే మట్టా దంపతులు

వేంసూరు, ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక)



వేంసూరు మండలం, లింగపాలెం గ్రామం లో శుక్రవారం జరిగిన పెద్దలు నున్నా రంగారావు సతీమణి నున్నా ఉదయకుమారి వర్ధంతి కార్యక్రమం లో శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని ఉదయకుమారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో వేంసూరు మండలం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా దంపతులు

కల్లూరు, ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక)



సత్తుపల్లి మండలం, సదాశివుని పాలెం గ్రామం లో శుక్రవారం జరిగిన ఆర్ ఎమ్ పి డాక్టర్ దుబ్బాక చందు కుమారుడు వరుడు చి. చైతన్య వివాహ వేడుక కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ, సత్తుపల్లి మండలం, సదాశివుని పాలెం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

కోదాడ :ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక)



అనంతగిరి మండల కేంద్రంలో డాక్టర్ అంజి యాదవ్ బిజెపి పార్టీ ఆఫీసు ఆవరణలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శు క్రవారం ఆ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మోర్చా అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, మండల నాయకులు మల్లెబోయిన వెంకటేష్ బాబు గోళ్ళ సైదులు, చిర్ర వెంకయ్య, వాడ కొప్పుల నవీన్, సాయి, వినోద్, వీరయ్య ,గోపి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడిపిఎ ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

ఆగస్టు, 15దఅల్లంపూర్/ఉండవల్లి (తెలంగాణ పత్రిక)



జోగులాంబ గద్వాల జిల్లాఉండవెల్లి :అల్లంపూర్ డివిజన్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అలంపూర్ చౌరస్తా లోని ఏడిపిఏ కార్యాలయము నందు 79వ .స్వాతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగిందిఈ కార్యక్రమమునకు ఏడిపిఏ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఏడిపిఏ అధ్యక్షులు రెవ. ఎంజె.శామ్ సన్ ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా రెవ. బిషప్. అబ్రోజ్ పాలుగోన్నారు.రెవ.కావలి ఇమ్మానియేల్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ క్రైస్తవ పాస్టర్లు దైవ భక్తులమే కాదు దేశ భక్తులమని దేశం కొరకు ప్రార్థన చేసేది క్రైస్తవులమేనని తెలియపరిచారు.ఈ కార్యక్రమానికి కమిటీ వారు రెవ. ఎ. సురేష్ కుమార్ రెవ.ఎజ్రా సామ్యూల్ రెవ.యేసేపు రెవ.ఎ.దానియేలు రెవ. యూ.రవి కుమార్ రెవ.ఎం ప్రసాద్ పి.హనోక్ రెవ.సిహెచ్.కృపాకర్ రెవ. ఎలీషా రెవ. ఆర్ పి. జయప్రకాశ్ రెవ. నరేష్ పాల్ రెవ. ఆశీర్వాదం మండల కోఆర్డినేటర్స్ పాస్టర్.దాసన్న షాలేం రాజు నిస్సి గాస్పల్ ఉమెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కావలి. హేమీమా బ్రదర్. ఏ. చక్రీ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని ఏడిపిఏ కార్యనిర్వాహన కమిటీ వారు ఏర్పాటు చెయ్యడమైనది.

# పట్టుదలతో 2019లో జేఈఈ అడ్వాన్స్డ్‌లో 205 ర్యాంక్ సాధించినా

-రాథోడ్ ఆనంద్ కిషోర్ ఘనమైన సన్మానం...
-టాటా ప్రాజెక్ట్స్‌లో మేనేజర్ పదవిలో ఎంపికై, ఏకంగా రూ. 22 లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగానికి ఎంపిక.

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 15 :



ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం తలమడుగు మండలం లోని సుంకిడి గ్రామానికి చెందిన రైతు రాథోడ్ గణపత్ రావ్ కుమారుడు రాథోడ్ ఆనంద్ కిషోర్ పట్టుదలతో 2019లో జేఈఈ అడ్వాన్స్డ్‌లో 205 ర్యాంక్ సాధించి, దేశప్రసిద్ధ విద్యాసంస్థ అయిన ఐఐటీ మద్రాస్లో చేరాడు. అక్కడ తన విద్యా ప్రావీణ్యాన్ని చాటుతూ ఉన్నత ప్రమాణాలతో బీటెక్ పూర్తి చేశాడు.తాజాగా, టాటా ప్రాజెక్ట్స్‌లో మేనేజర్ పదవిలో ఎంపికై, ఏకంగా రూ. 22 లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగానికి చేరారు. శుక్రవారం రోజు నా రాథోడ్ ఆనంద్ పొన్న ఎక్స్ రోడ్..కేంద్రం లో కాంగ్రెస్ మండల నాయకులు ఘనంగా శాలువా తో సన్మానించారు మరియు మిఠాయి తినిపించి మరెన్నో ఉన్నత శిఖరాలు వంటివి అందుకొని యువత కు స్ఫూర్తి గ నిలవాలని కోరున్నన్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజి ఎంపీటీసీ బాగునూరే మాధవ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఇమామ్, కంచం లక్ష్మన్ డిఎక్స్ , కిషన్ పటేల్, సీనియర్ నాయకులు షేక్ ఇమామ్, సాజిత్, రాజేశ్వర్, ఈశ్వర్,పొన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కవితా భారతి ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవదఉత్సవాలు

వేములవాడ,ఆగస్టు,15, తెలంగాణ పత్రిక.



వేములవాడ పట్టణములోని కవితా భారతి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, స్వతంత్ర దినోత్సవం గురించి కవి సమ్మేళనం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు డాక్టర్ నర్సన్,ముఖ్యఅతి అతిలుగా కళ తపస్వి ఎల్లా పోశెట్టి,కళకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్,తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ హైదారబాద్.మరియు బ్రహ్మకుమారి రమాదేవి,బ్రహ్మ కుమారి సరళదేవి నీ ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సమావేశములో కవులు కాటిపెల్లి రాజిరెడ్డి,ఆడెపు నారాయణ,జక్కని భూపతి,అద్దెంకి రాజేందర్,గూడూరి దశరథం,డాక్టర్ వీరన్న,గుండెల్లి వంశీ,కృష్ణ,రాజశేఖర్, అడ్ల గట్ల మోహన్ పాల్గొన్నారనీ కవితా భారతి ప్రధాన కార్యదర్శి మారుపాక కృష్ణ తెలియజేశారు.

# వంద అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ

-స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్,
-రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్,

సత్తుపల్లి, ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక)



స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి పట్టణం, మున్సిపల్ ఆఫీస్ లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ 100 అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే సత్తుపల్లి పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. క్యాంప్ కార్యాలయం లో ప్రజలు అందరిని కలుసుకొని స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ ఉద్యోగులు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఉద్యోగులు, పోలీస్ శాఖ, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, మాజీ కౌన్సిలర్స్, సొసైటీ అధ్యక్షులు,సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, నాయకులు, సత్తుపల్లి ప్రముఖులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## దోమకొండ గడికోట లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం

కామారెడ్డి, ఆగస్టు 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా దోమకొండ గడికోటలో కోట వారసులు కామినేని అనిల్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. తదనంతరం గ్రామస్థాయిలో వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థుల తో నిర్వహించినటువంటి క్రీడల్లో విజేతలకు బహుమతుల ప్రధానం మరియు స్వాతంత్ర సమరయోధుల ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించి వారి యొక్క త్యాగాలను స్ఫూర్తిని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ ,మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ వారు, మాజీ సర్పంచ్ నల్లపు అంజలి శ్రీనివాస్, బత్తిని సిద్ధిరాములు, పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి ట్రస్ట్ మేనేజర్ బాబ్జి ప్రతినిధులు గణేష్, రాజశేఖర్, వివిధ పాఠశాల విద్యార్థుల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

సంగారెడ్డి ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం.




సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. 79 వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 08: గంటలకు సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్, జాతీయ జెండాను ఆవిష్కరించి సిబ్బందితో కలిసి జాతీయగీతం ఆలపించారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలకు పోలీసు సిబ్బందికి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మాతృ భూమి కోసం ఎందరో మహానీయులు తమ ప్రాణాలను ప్రాణంగా పెట్టి మనకు స్వతంత్రం తెచ్చి పెట్టినటువంటి మహానుభావులు స్మరించుకుంటూ మనము ఈ యొక్క పథక ఆవిష్కరణ చేసుకుంటున్నామని ఆయన తెలిపారు. సుభాష్ చంద్రబోస్, జవహర్లాల్ నెహ్రూ, గాంధీమాత్ముని, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఇలాంటి మరెందరో మహానుభావుల స్మరిస్తూ ఈ యొక్క పథకావిష్కరణ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# టి ఏ డి యు ఆధ్వర్యంలో త్రివర్ణ పతక అవిష్కరణ

-ముఖ్య అతిథులుగా హాజరైన టిఏడియు రాష్ట్ర అడ్వైజర్ బోర్డు మెంబర్ సానబోయిన రాజ్ కుమార్

నర్సంపేట ఆగస్టు 15 తెలంగాణపత్రిక

గిర్నిబావి అడ్డా మీద ఆగస్టు 15 స్వాతంత్ర వేడుకలు టి ఏ డి యు నాచినపల్లి -పోనకల్ అడ్డా అధ్యక్షులు అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా టి ఏ డి యు రాష్ట్ర అడ్వాయిజారి బోర్డు మెంబర్ శానబోయిన రాజుకుమార్ పాలుగొని ఈ క్రింది విధంగా మాట్లాడుతూ స్వాతంత్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ.. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరాకితం కావాలని ఆశిస్తూ...యావత్ దేశ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమములో టి ఏ డి యు గౌరవ సలహాదరుడు మోడెం విద్యాసాగర్, నాచినపల్లి మాజీ సర్పంచ్ పెండ్యాల మమత-రాజు, టి ఏ డి యు నాయకులు నరసింహ, టి ఏ డి యు మండల అధ్యక్షులు బూర రామకృష్ణ, భాస్కర్, రహీం, రాంనాధం, అడప సాంబయ్య, ప్రశాంత్, తదితరులు పాలుగోన్నారు.




PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# దేశ ప్రజల స్వేచ్ఛకు ప్రజాస్వామ్యానికి ప్రతీక 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఎమ్మెల్యే మల్లారెడ్డి

**-పాల్గొన్న మహేశ్వర్ రెడ్డి,టి.ఎన్ శ్రీనివాస్, టింకు గౌడ్**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్ 15తెలంగాణ పత్రిక

దేశం కోసం పోరాటం చేసిన మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత యువత పై ఉందని, విద్యార్థులు బాగా చదివి సమాజానికి ఉపయోగపడే ఏఐ ఆవిష్కరణలు చేసి,నేటి యువత కొత్త ఆలోచనలతో దేశ ప్రగతికి తోడ్పడాలి అన్ని మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. 79వ స్వాత్యంత్ర దినోత్సవం సందర్భంగా బోయినపల్లి మల్లారెడ్డి నివాసంలోమహాత్మా గాంధీ చిత్రపటానికి,బోయిన్ పల్లి చౌరస్తా లో బి.ఆర్ అంబేద్కర్,విగ్రహానికి పూలమాలలు వేసి,జాతీయ పతకా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు..ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ,మా అక్కచెల్లెళ్లకు,అన్నదమ్ములకు అందరికీ 79వ స్వాత్యంత్ర దినోత్సవం శుభాకాంక్షలు.మన తెలంగాణలో అంతట సస్యశ్యామలమైంది. దేశమంతా భారీ,అతి భారీ వర్షాలు పడుతున్నాయి,జర వాన దేవుని కూడా కోరుతున్నా



తక్కువ వర్షాలు పడాలని, ఈవర్షాలు సరిపోతాయని, రైతులు,ప్రజలు అందరూ కూడా సుఖ సంతోషాలతో భోగభాగ్యాలతో సిరి సంపదలు,ఆనందాల తో అందరం కూడా ఉండాలని,మా పిల్లలు అందరిని బాగా చదివించుకోవాలని అందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అన్ని మల్లారెడ్డి అన్నారు.ఈ



కార్యక్రమంలో మాజీ బోర్డు ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్,టింకు గౌడ్,సులేమాన్,ధీరజ్, శంకర్,అజయ్,నర్సింగరావు,ఆర్టీసీ మధు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు..

---

## మాజీ జెడ్పిటిసి వాకిటి లక్ష్మారెడ్డి వర్ధంతి వేడుకలు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

**-రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న వెల్దుర్తి మండల బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు శాకారం శ్రీనివాస్ గౌడ్**

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,15 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా నర్సాపూర్లో దివంగత మాజీ జడ్పీటీసీ వాకిటి లక్ష్మారెడ్డి 26వ వర్ధంతిని శుక్రవారం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. లక్ష్మారెడ్డి విగ్రహానికి ఎమ్మె ల్యే సునీతాలక్ష్మారెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేశారు. వెల్దుర్తి మండల బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేశారు.లక్ష్మారెడ్డిపై అభిమానంతో అశేష సంఖ్యలో తరలివచ్చి వర్ధంతి కార్యక్రమంలో



పాల్గొని రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అభిమానులకు, కార్యకర్తలకు, నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్, వెల్దుర్తి మండల బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు శాకారం శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ నాయకులు పడిగే నరసింహులు, అశోక్ గౌడ్, శ్రావణ్ కుమార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

---

# 79 వ స్వాతంత్ర దినోత్సవ జాతీయ జెండాను ఆవిష్కరించిన సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్

కామారెడ్డి, ఆగస్టు 15,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కార్యాలయం ముందు శుక్రవారం జాతీయ జెండాను ఎగర వేశారు

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర పోరాటం కేవలం ఒక ఉద్యమం కాదని అది ఒక అపారమైన త్యాగాలకు ప్రతీక అని ఒకవైపు గాంధీజీ చూపించిన హింస మార్గం, కోట్లాదిమంది ఒక కొత్త స్ఫూర్తిని నింపిందని మరోవైపు సుభాష్ చంద్రబోస్ భగత్ సింగ్ రాజ్ గురు చంద్రశేఖర్ ఆజాద్ లాంటి విప్లవ వీరులు సాయుధ పోరాటంతో కమ్యూనిస్టు బాటలో యువతను ప్రాణ త్యాగానికైనా సిద్ధపడి యువతను స్వతంత్ర పోరాటంలో జాగృతం చేశారని ఆనాటి స్వాతంత్ర పోరాటంలో హిందువులు ముస్లింలు సిక్కులు జైనులు బౌద్ధులు సోషలిస్టులు సెక్యులర్ వాదులు మాత్రమే స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారని ఆరెస్సెస్, దాని అనుబంధ సంస్థలు సావర్కర్, హెగ్డే వార్ లాంటి మితవాదులు స్వాతంత్ర పోరాటానికి దూరంగా ఉన్నారని అరెస్టయినా సావర్కర్ బ్రిటిష్ ప్రభుత్వానికి దాదాపు 12 క్షమాభిక్ష ఉత్తరాలు వ్రాసాడని క్షమాభిక్ష తర్వాత కూడా బ్రిటిష్ వాళ్ళకి అనుకూలంగా పనిచేశాడని అన్నారు రాజ్యాంగాన్ని నమ్మని తాతకు స్వాతంత్రం వచ్చి 72 సంవత్సరాల వరకు కూడా నాగపూర్ లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేయలేదని చెప్పారు స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాల అవుతుందా ఇప్పటికీ రాజ్యాంగాన్ని నమ్మని వ్యక్తులు శక్తులు ఆర్ఎస్ఎస్ కు సంబంధించిన వారని తెలిపారు దేశభక్తి లేని వారు దేశభక్తులుగా చలామణి కావడానికి ప్రయత్నిస్తున్నారని ఈ కుట్రలను దేశభక్తి యొక్క శక్తులు అడ్డుకోవాలని కోరారు సంపూర్ణ



స్వాతంత్ర్యం కావాలి అని మొదటగా డిమాండ్ పెట్టింది కమ్యూనిస్టులేనని అప్పుడు కమ్యూనిస్టులు కూడా కాంగ్రెస్తో కలిసి పనిజేశారు. 1921లో జరిగిన కాంగ్రెస్ మహాసభలో కమ్యూనిస్టులు సంపూర్ణ స్వాతంత్ర్యం డిమాండ్ చేయాలని తీర్మానం పెట్టారు. అది వీగిపోయిందనీ. 1927లో మాస్కోలో జరిగిన కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ 6వ మహాసభలో భారత ప్రతినిధులు (ఎం.ఎన్. రాయ్ తదితరులు) చొరవతో 'భారత స్వాతంత్ర్యం అంటే పూర్తి స్థాయి స్వరాజ్యం తప్ప డొమి నియన్ స్టేటస్ కాదు' అని స్పష్టంగా తీర్మానించారు. దీని ప్రభావం మన ఉద్యమంపై తీవ్రంగా పడింది. ఈ ఆలోచనలను దేశంలోని కమ్యూనిస్టు విప్లవకారులేగాక, కాంగ్రెస్లోని అభ్యుదయ వాదులు జవహర్లాల్ నెహ్రూ, సుభాస్ చంద్రబోస్, ఇతర వామపక్ష వాదులు బలపర్చారు. 1928లో జరిగిన కలకత్తా కాంగ్రెస్ మహాసభలోనూ వీరంతా ఆ తీర్మానాన్ని ముందుకు తెచ్చారు. చివరకు తర్వాత ఏడాది 1929లో జరిగిన లాహోర్ కాంగ్రెస్ మహాసభలో మాత్రమే 'సంపూర్ణ స్వాతంత్ర్యం' డిమాండ్తో తీర్మానాన్ని కాంగ్రెస్ ఆమోదించింది. ఆ తర్వాత స్వాతంత్రోద్యమ దశ, దిశ మారింది. ఉధృత పోరాటాలతో బ్రిటిష్ సామ్రాజ్యవాదులను తరిమికొట్టగలిగాం. ఆ పోరాటం మొత్తానికి లౌకికవాదం, ఆర్థిక దోపిడీనుండి విముక్తి ఆకాంక్షలు పునాది రాళ్లుగా ఉన్నాయి. ఆ ఆకాంక్షలు రాజ్యాంగ సారాంశంలోనే ఉన్నాయి. ఆ సారాంశాన్ని వ్యక్తం చేయటానికి పదాలు కూడా చేర్చారు. వాటిని విస్మరించటమంటే మన స్వాతంత్రోద్యమాన్ని మనం అవమానించుకున్నట్టే అవుతుందిదంక తెల్లవాడు పోయి మన నల్లవాడు పాలిస్తే స్వాతంత్ర్యం వచ్చినట్టా? ఆనాడు ప్రధానంగా కోరుకున్నది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు మన వనరులను, సంపదలనను దోచుకుంటున్నారు. ఆ దోపిడీ నుండి విముక్తి కావాలని మన సంపదలను మనమే అనుభవించాలని కోరుకున్నాం. అంటే అందరికీ తిండి, ఇల్లు, విద్య, వైద్యం, కనీస సౌకర్యాలు అందుబాటులోకి రావాలని, రైతులు, కూలీలు, వృత్తిదారులు, కార్మికులు, మహిళలు, దళితులు, గిరిజన తదితర సమస్త వర్గాలు, తరగతుల ప్రజలు సంతోషంగా జీవించే పరిస్థితులు రావాలని కోరుకున్నాం. ఈ సమాన అవకాశాల సాధనే సోషలిజానికి సాధారణ అర్థం. నేడు దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఈ సాధారణ అర్థంలోనే తాము అధికారంలోకి వస్తే ఈ సౌకర్యాలన్నీ ప్రజలకందిస్తామని చెబుతున్నారు. అందువల్ల ప్రజలందరి త్యాగాలతో మనం సాధించుకున్న స్వాతంత్ర్యం పూర్తి అర్థంలో ప్రజల అనుభవంలోకి రాకపోగా ఉన్న కొద్దిపాటి స్వేచ్ఛలు కూడా బీజేపీ మతోన్మాద, నిరంకుశ పాలనలో హరించుకుపోతున్నాయి. రాజ్యాంగానికి రక్షణ లేకుండా పోతున్నది. అందువల్ల మన స్వాతంత్ర్య వెలుగులను రాహు,కేతువులుగా కబళిస్తున్న మతోన్మాదం, నయా ఉదారవాదం అనే జంట సర్పాలను సంహరించటం, రాజ్యాంగ రక్షణకు ఉద్యమించటం ఈ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా దేశభక్తులందరి కర్తవ్యం కావాలి. ఈ కార్యక్రమంలో పోచయ్య రాజేందర్ నాగరాజు భూపతిరెడ్డి రమేష్ బాలయ్య ఆశయ్య గంగారం రాజు తదితరులు పాల్గొన్నారు

---

# బిఎస్ఎఫ్ జవాన్ గా ఉద్యోగం సాధించిన శ్రీకాంత్ కు సన్మానం

**-మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 15

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం ఇటీవల ఇండియన్ ఆర్మీ బిఎస్ఎఫ్ లో జవాన్ ఉద్యోగం సాధించిన నరాని శ్రీకాంత్ ను మండల మున్నూరు కాపు కుల బాంధవులు శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి సేవ చేసే భాగ్యం మున్నూరు కాపులకు కలిగినందుకు సంతోషిస్తూ స్వాతంత్ర దినోత్సవం రోజున ఒక సైనికుడిని సన్మానించుకోవడం మాకు ఎంతో గర్వకారంగా ఉందని తెలిపారు కుల బాంధవులు ప్రతి ఒక్కరు అత్యున్నత స్థాయిలో ఎదిగి దేశ సేవలో భాగస్వామ్యం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల మున్నూరు కాపు కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



---

## ప్రభుత్వ నగదు బహుమతి అందుకున్న

# యాసర వేణి సాయి హర్షిత్



సిరిసిల్ల టౌన్ ఆగస్టు 15(తెలంగాణ పత్రిక)

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదివేల రూపాయల నగదు బహుమతిని జడ్పిహెచ్ఎస్ నెహ్రూ నగర్ విద్యార్థి సాయి హర్షిత్ అనుకున్నారు.నెహ్రూ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2024 - 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివి జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచిన సాయి హర్షిత్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదివేల రూపాయల నగదు బహుమతికి ఎంపికయ్యాడు. స్వాతంత్ర్య దినోత్సవ వేళ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఈ నగదు బహుమతిని ప్రభుత్వ చీఫ్ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే చేతుల మీదుగా సాయి హర్షిత్ అందుకున్నాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగుల భాగ్యరేఖ, విద్యార్థి తల్లితండ్రులు యాసర వేణి పరుశురాం, వాణి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్ సాయి హర్షిత్ ను అభినందించారు.

---

## శ్రావణ శుక్రవారం సందర్బంగా 400,మంది మహిళా సోదరీమణులతో సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన,అమ్మవారికి

సంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగష్టు 15,(తెలంగాణ పత్రిక)

శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం రోజున శ్రీ శ్రీ శ్రీ మహాశక్తి లలితా పోచమ్మ దేవాలయం, వేముకుం, గౌతమినగర్, చందానగర్ నందు లలితా సహస్రనామ సామూహిక కుంకుమార్చన జరుపబడినది షుమారు 400 మంది మహిళా సోదరీమణులు అమ్మవారి లలితా సహస్రనామ కుంకుమార్చనలో పాల్గొన్నారు తదుపరి షుమారు 1500 మంది భక్తులు అన్నప్రాసాదం స్వీకరించినారు ఈ పూజలో శ్రీమతి మంజుల



రగునాథరెడ్డి, శ్రీమతి పూజిత జగదీశ్వర్ గౌడ్, జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్స్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రఘునందనరెడ్డి, యువ నాయకులు జేరిపాటి రాజు, మాజీకౌన్సిలర్ సునీత ప్రభాకరరెడ్డి, దంపతులు కాంగ్రెస్ నాయకులు భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రలైనారు, 1500 మంది భక్తులకు అన్నదానం గావించినవారు కట్ల షేకరరెడ్డి, కుటుంబ సభ్యులు వారికి మరియు భక్తులందరికి దేవాలయ కమిటీ సభ్యులు ధన్యవాదములు తెలిపారు..

---

# కోటగిరిలో శాంతి కమిటీ సమావేశం



కోటగిరి తెలంగాణ పత్రిక ఆగష్టు 15.

కోటగిరి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో గణేష్ మండపాల నిర్వాహకులతో ఎస్సై సునీల్ శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా ఎస్ ఐ సునీల్ మాట్లాడుతూ.... గణేష్ మండపలు రోడ్డుకి అడ్డంగా ఉండకుండా గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వ కార్యాలయాలకు దూరంగా ఉండేటట్టు మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ మండల వద్ద ఆర్గనైజర్ లను నియమించాలన్నారు. డీజేలు ఏర్పాటు చేసుకోవాలని ఉన్నవారు మీ సేవ కేంద్రాలలో పర్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మీసేవ దరఖాస్తు ఫారాలను పోలీస్ స్టేషన్ కార్యాలయం నందు ఇవ్వాలన్నారు. మండపాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కమిటీ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి ఎస్సై సునీల్ పోలీస్ సిబ్బంది గణేష్ మండపాల సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



# కలిసి కట్టుగా పనిచేస్తేనే సమస్యల పరిష్కారం.

-ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



రాయికల్ ఆగష్టు 15(తెలంగాణ ప్రతిక):

కలిసికట్టుగా పనిచేస్తేనే సమస్యల పరిష్కారం లభిస్తుందని,దానికి అనుగుణంగా పాత్రికేయులందరూ సమిష్టిగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ మండల అధ్యక్షులు వాసరి రవి అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ జేఏసీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులంతా కలిసి సమిష్టిగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ జేఏసీ మండల అధ్యక్షుడు రవి మాట్లాడుతూ పాత్రికేయ రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు సమాజ శ్రేయస్సుతో పాటు,వ్యక్తిగత కుటుంబ శ్రేయస్సు కోసం కృషి చేయాలని అన్నారు.అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ చేసి,స్వీట్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ ప్రధాన కార్యదర్శి కడకుంట జగదీశ్వర్,ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్,సంయుక్త కార్యదర్శి గంగాధరీ సురేష్, సీనియర్ పాత్రికేయులు సింగిడి శంకరయ్య,పటేల్ నరేందర్ రెడ్డి,బొంగొని శ్రీనివాస్,ఏనుగంటి రవి,ఎండి రసూల్,వాసం లింబాద్రి,సింగనీ శ్యాంసుందర్,కళ్లెం శ్రీనివాస్,ఇమ్మడివిజయ్, అనుపురం లింబాద్రిగౌడ్, మాణిక్యం గంగాధర్ , దుంపేట రాజు ,ప్రవీణ్, జితేందర్,కిరణ్,మల్లేష్, రాజు,గంగాధర్,షాకీర్,రషీద్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి



తెలంగాణ పత్రిక ఆగస్టు15 రాయికోడ్.

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో పరిశుభ్రత పనులను మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ సుధాకర్ రెడ్డి జరిపించడం జరిగింది. శుక్రవారం ఆయన ప్రాథమిక పాఠశాల లో జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం జరిగింది. అనంతరం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాఠశాల పరిసరాలలో శుభ్రంగా ఉండే విధంగా చూడాలని కోరారు. వెంటనే స్పందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పాఠశాల ఆవరణంలో పరిశుభ్రత పనులను చేయించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వర్షాకాలం దుష్ట తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాధుల బారిన పడకుండా ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పూలాజీ బాబా మందిరం లో నూతన షెడ్ ను ప్రారంభించిన మాజీ సర్పంచ్ బండే తుకారాం



వాంకిడి ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని పూలాజీ బాబా మందిరంలో నూతనంగా నిర్మించిన షెడ్ ను మాజీ సర్పంచ్ బండే తుకారాం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ శ్రీ శ్రీ పరమహంస సద్గురు పూలాజి బాబా సేవలను గుర్తు చేశారు. వారి భక్తులు ధ్యాన మార్గంలో నడుచుకుంటూ చెడు అలవాట్లకు దూరంగా ఉంటున్నారు అని ఆధ్యాత్మిక తో అన్ని సాధించవచ్చునని అన్నారు.అనంత విశ్వం లో మనం ఉన్నాము మనలో విశ్వం దాగి ఉంది అదే ఈశ్వర స్వరూపము అని బాబా భక్తులకు గొప్ప సందేశాన్ని అందించారు అని వారు తెలిపారు.అనంతరం పూలాజి బాబా సేవ కమిటీ సభ్యులు బండే తుకారాం ను శాలువాతో సన్మానించి సత్కరించారు.పూలాజీ బాబా ధ్యాన మందిర భక్తులు , జిల్లా జాగృతి అధ్యక్షుడు వినోద్ బి.ఆర్.ఎస్ యువజన అధ్యక్షుడు రాకేష్ , శ్రీను తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన

-రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు.

-దొంతి మాధవ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ పార్టీలో నర్సంపేట పట్టణంలోని 24 వార్డులో యువకులు భారీ చేరికలు.





నర్సంపేట ఆగస్టు 15 తెలంగాణపత్రిక

నర్సంపేట పట్టణంలోని 24 వ వార్డు లో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి నాయకత్వంలో రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని ఇందిరా గాంధీ స్ఫూర్తిని ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.అర్హులైన నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు తెల్ల రేషన్ కార్డులు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం 200 యూనిట్ల ఉచిత కరెంటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.నిరుద్యోగ యువకులకు 60 వేల ఉద్యోగ అవకాశాలు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని అన్నారు.

మీ అందరి ఆదరణతో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈరోజు రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమని విద్యా వత్తులు కు ఉద్యోగులకు విద్యార్థులు కు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 24 వార్డులోని సమస్యలపై పూర్తి అవగాహన ఉందని ఎమ్మెల్యే సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఇందిరా గాంధీ అనే నినాదాలు ఇచ్చి పేద ప్రజల పక్షాన నిలిచిందని దొంతి మాధవ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషం గా ఉందని అన్నారు.ఈ కార్యక్రమానికి పిసిసి మెంబర్ పెండెం రామానంద్. పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ అధ్యక్షత వహించారు 24వ వార్డు అధ్యక్షులు కోలా. చరణ్ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య వరంగల్ ఓ బి సి అధ్యక్షులు ఓర్స్ తిరుపతి. వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షురాలు పార్వతమ్మ నర్సంపేట మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవి భనాల శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి నూనె పద్మ పట్టణ అధ్యక్షురాలు కీర్తన పట్టణ ప్రధాన కార్యదర్శి గద్ద జ్యోతి సీనియర్ నాయకులు గత సంజీవ యువ నాయకులు అఖిల్. కొయ్యడి సంపత్ గద్దె బిక్షపతి జానకమ్మ కోమటి సరోజన ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బిజెపి ఆధ్వర్యంలో యాచారంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండాను ఎగురవేసిన మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్



యాచారం ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక):-

యాచారం మండల కేంద్రంలో ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ జాతీయ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా విజయ్ నాయక్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం గురించి పోరాటం చేసిన,ప్రాణాలు ఇచ్చిన వారిని స్వాతంత్ర ఉద్యమం గురించి ప్రజలను ఏకం చేసిన వివిధ రాజకీయ పార్టీలా నాయకులను ఉద్యమంలో పాల్గొన్న యువతను,మహిళలను ప్రతి ఒక్కరిని గుర్తు చేసుకొని స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.అనంతరం స్వాతంత్ర్య రావడానికి అమరులైన పలువురు స్వతంత్ర సమరయోధులను ఈ సందర్భంగా గుర్తు చేసుకుని వారికి నివాళు లర్పించారు.ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి మాజి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్,ఓబీసీ రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్,కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జంగయ్య గౌడ్,మాజి సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్,బిజెపి సీనియర్ నాయకులు పాండు రంగా రెడ్డి,ముదిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాస్ గుప్త,రవీందర్ గుప్త,సంతోష్ గుప్త,రామకృష్ణ,మాజి ఉపసర్పంచ్ పల్లపు నరేష్,ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ,ఉపాధ్యక్షులు విష్ణు రెడ్డి,ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు సపవత్ గణేష్,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కొండా పురం నాగరాజు,కుంచారం సందీప్ రెడ్డి,పల్లపు రవీందర్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండల వ్యాప్తంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు




వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,15 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల వ్యాప్తంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గాంధీ చౌరస్తా వద్ద మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మి ఆంజనేయులు జెండా ఎగరవేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో ఉమాదేవి, శ్రీ శక్తి భవనం వద్ద మహిళల అధ్యక్షురాలు రూప. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కార్యాలయం వద్ద ఎంపీడీవో ఉమాదేవి.జ్యోతి క్లబ్ వద్ద కిష్టా గౌడ్ వ్యవసాయ సహకార సంఘం వద్ద సొసైటీ చైర్మన్ అనంతరెడ్డి, వ్యవసాయ సమాచార సలహా కేంద్రం శాఖ కార్యాలయం వద్ద మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ బాల లక్ష్మి జాతీయ జెండా ఎగరవేసి సంబరాలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు జెండా ఎగరవేసి సంబరాలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, ప్రభుత్వ పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండా ఆవిష్కరించారు. కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ కార్యాలయం వద్ద అధ్యక్షులు జాతీయ జెండా ఎగరవేసి సంబరాలు నిర్వహించారు మండల వ్యాప్తంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఆంజనేయులు మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరేందర్ రెడ్డి మాజీ సింగల్ విండో చైర్మన్ శేఖర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి తలారి మల్లేశం నరసింహారెడ్డి బిజెపి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్ వివిధ పార్టీల నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



వాంకిడి ఆగష్టు 15 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని ఖమాన గ్రామంలో శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు పర్యటించి గ్రామం లో వర్షానికి ధ్వంసమైన గొడిసెల కేశవ్ ఇంటిని సందర్శించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ మాట్లాడుతూ. ఖమాన గ్రామంలో బుధవారం కురిసిన వర్షానికి లోని ఎస్సీ కాలనీకి చెందిన గొడిసెల కేశవ్ పూర్తిగా ఇంటి గోడ పూర్తిగా కూలి పోయింది.ఇది చాలా బాధాకర విషయం అని మమ్మల్ని కలచి వేసిందని అనంతరం కేశవ్ ను ఓదార్చి ఆ ధైర్య పడకుండా ఉండాలని రెండవ జాబితాలో తప్పకుండా ఇందిరమ్మ ఇల్లు వచ్చేటట్లు కృషి చేస్తామని కేశవ్ కు భరోసా కల్పించి, హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని మండలంలో సంక్షేమ పథకాల అమలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయి అని ఆయన వెల్లడించారు. మండల యువజన అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, సెల్వట్కర్ పెంటు, ఖమాన మాజీ సర్పంచ్ పెందూర్ ప్రకాష్ ఉన్నారు.

# వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

-చదువు మనిషికి మూడవ కన్ను



సోన్ మండల రిపోర్టర్ ఆగస్టు 15 (తెలంగాణ పత్రిక )

మండలంలోని అన్ని పాఠశాలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రామాలలోని వాడవాడలా ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాకేర గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ సిహెచ్ దయాసాగరి పతాకావిష్కరణ చేసినారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి రాజలింగం జెండా ఎగరవేసి అందరికి శుభాకాంక్షలు తెలియజేసినారు చదువు మనిషికి మూడవ కన్ను అని చదువుకొని అందరూ ఎదగాలని ఆకాంక్షించారు. ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం అనంతుల లింగన్న ఆధ్వర్యంలో జండా కార్యక్రమం నిర్వహించారు అనంతరం పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమాలలో మాజీ సర్పంచ్ సుప్రజా శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ సిరిగిరి వెంకట నరసయ్య వీడీసీ సభ్యులు, మాజీ వార్డు సభ్యులు,యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com